# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




Ugadi Program : P.7
MARCH 31, 1990

పాఠకులకు ఉగాది శుభాకాంక్షలు

MANDOLIN SRINIVAS P.7
MARCH 24, 1990

HAPPY UGADI NEW YEAR

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]


MARCH 1990 /4


Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి: 7 మార్చి 1990 సంచిక: 3

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 458-6290

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0873



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట:

ఈ సంచికలో కొన్ని మార్పులు చేర్పులు చేయబడ్డాయి. మీ అభిప్రాయములను తెలపండి. ఉత్తరములను వ్రాయండి. మన పిల్లలు యువతీ యువకులవుతున్నారు. వాళ్ళకెన్ని సమస్యలో. ముఖ్యంగా జీవిత భాగస్వాములను ఎంచుకోవడం. రెండు దేశ సంస్కృతుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సమస్యను పత్రికాముఖంగా చర్చిస్తే బాగుంటుందనుకున్నాం. మూర్తి భవరాజు గారు కూడా మన సమస్యలను క్షుణ్ణంగా చర్చించుకుందాం అన్నారు. ఒంటరిగా కలవరించకుండా పదుగురితో చర్చిస్తే బాగుంటుందనుకున్నాం. . . . . .

ఈ సంవత్సరం నుంచి బహుమతి కథల విభాగం ఎక్కువ చేశాం. మీరందరూ తలా ఓ చేయి వేస్తే ఈ కొత్త మార్పు ఉన్నతమైన పద్ధతిలో నిర్వహించవచ్చు.

ఉగాది శుభాకాంక్షలతో

— కిదాంబి రఘునాథ్

అట్టమీది బొమ్మ: COVER DESIGN

బుగ్గారపు లత?

Printed by
ACCU-PRINTS, Inc.
Cherry Hill, New Jersey

## విషయసూచిక


1. మా మాట . . . . . . . . 2
2. లోకువ... కథ... ఎం.సి.హెచ్. పూర్ణచంద్రరావు . . . . 3
3. అధ్యక్షుని తొలి పలుకు . . . . . . 5
4. ప్రమోదూత. పద్యం. వేమూరి వేంకటేశ్వర రావు . . . . . 5
5. శిశిర విక్రాంతి.. గేయం. ఎస్.టి.పి.వి. రామానుజాచార్యులు.. 5
6. మాండొలిన్ శ్రీనివాస్ . . . . . . . 7
7. ఉగాది కార్యక్రమము . . . . . . . 7
8. ప్రేమ.. బహుమతి కథ.. సంగిరెడ్డి త్రివిక్రమరావు . . . . . . 8,9
9. 20 Questions of month . KV Rao . . . . . 11
10. ఎదురీత.. బహుమతి కథ... జె. [illegible] . . . . . . 13,34
11. చీలిన సరళరేఖలు.. కథ.. విజయశ్రీ . . . . . . 14,15
12. MATRIMONIALS . . . . . . . . 17
13. ఉగాది... గేయం.. బూరగల గోపాలకృష్ణమూర్తి . . . . . . 17
14. దూరం.. కథ.. మల్లాది వెంకటకృష్ణమూర్తి . . . . . . 18
15. INDIA LITERACY PROJECT . . . . . . . 19
16. QUESTION OF THE MONTH .. ANUPAMA KATTOJU . . . . 19
17. ఇందుప్రియ.. సీరియల్.. [illegible] . . 22,23,24,25
18. గోచరఫలములు . . . . . . . . 26,27
19. హిమాలయం - ప్రత్యేకం.. కథ.. సత్యవాడ ఇందిరాదేవి . . . 28,29
20. చిన్నకథల పోటీ . . . . . . . . 29
21. [illegible].. బహుమతి కథ... [illegible] . . 30,31
22. కరెక్ట్ డెసిషన్.. బహుమతి కథ... స్నేహ . . . . . . 31,32
23. మరో ఆదమ్.. బహుమతి కథ... [illegible] . . . 33,34
24. [illegible].. గేయం.. [illegible] . . . 34
25. Application Form . . . . . . . . 35
26. Miss Teluguamma . . . . . . . . 37
27. Answers to 20 Questions . . . . . . 38


**EDITORIAL COMMITTEE:**
Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venkaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

==============================


**ADVERTISEMENT DONATIONS:**
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


******************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

## లోకువ

"ఛీ! ఛీ!! ఇదేం డ్రాఫ్టయ్యా! ఇంత ఛండాలంగా వుంది. అసలు ఎన్నేళ్ళ సర్వీసుంది నీకు! ఇన్నేళ్లయినా ఇంకా డ్రాఫ్టు రాయడం తెలీదటయ్యా నీకు? సరిచేసి పుటప్ చెయ్యి" అంటూ విసిరికొట్టాడు ఆఫీసర్ అప్లాచారి. మొహం మాడ్చుకుని పడిపోయిన ఫైలును తీసుకొని రూంలోంచి బయటకు వచ్చి సీట్లో కూలబడ్డాడు క్లర్కు గోపాల్రావ్.

ఎన్నిసార్లు చదివినా తను రాసిన డ్రాఫ్టులో ఏ తప్పూ కనబడడం లేదు. "ఆఫీసర్ కదా, మేమంతా ఏవో పురుగుల్లా కనబడతాం అనుకుంటా. ఇష్టమొచ్చినట్టు వాగుతాడు. తన ఇ.ఎల్.అంత లేదు వాడి సర్వీసు. హు. పోనీ తప్పు ఎక్కడో చెప్పొచ్చుగా. అసలు వాడికి తెలిస్తే కదా. తనకు చెప్పడానికి" కసిగా తిట్టుకున్నాడు. ఎవర్నయినా కొట్టాలనీ, బాగా తిట్టాలనీ వుంది తనకు. మధన పడిపోయాడు గోపాల్రావ్. లంచ్ టైంకు ఇంటికి వెళ్లాడు. బాబిగాడు సీరియస్‌గా వున్న తండ్రి ఫేస్ చూసి సాయంత్రం తను వెళ్లాల్సిన చిరంజీవి సినిమాకు



డబ్బులు ఎలా అడగాలో సంశయంలో పడ్డాడు.

రాధ తండ్రీ, కొడుకులకు భోజనాలు వడ్డించింది. "ఛీ! ఛీ!! ఇదేం కూర? ఇదసలు కూరేనా? ఇన్నేళ్ళు వచ్చినయ్యి. ఇంతవరకు కూర వండడం చేతగాదు ఛీ! ఛీ!!" అంటూ గుత్తి వంకాయ కూరను ప్లేటుతో సహా గిరవాటు వేసేశాడు.

రాధకు మండుకొచ్చింది. అయినా ఏమీ అన్లేదు. మౌనంగా ఆ కూర ప్లేటునూ ఆ ప్లేస్‌నూ క్లీన్ చేసింది. "హమ్మయ్య ఇప్పుడు మనస్సు ఎంతో తేలికగా వుంది తనకు" గట్టిగా ఊపిరి పీల్చి వదిలాడు రిలాక్స్‌గా వుంది. ఆఫీసర్ అప్లాచారి మీద కసి తీర్చుకున్నాననిపించింది గోపాల్రావ్‌కు.

ఆఫీసుకు బయలుదేరుతుండగా, అప్పుడు వినిపించింది "వెధవా, వెధవన్నర వెధవా" ధారాళంగా తిట్లు, దెబ్బలు, బాబిగాడి ఏడుపు. విన్లేక గోపాల్రావ్ గబగబా బయటకు నడిచాడు.

—ఎం.సి.హెచ్. పూర్ణచంద్రరావు

## పట్టుకోవాలి

బస్సు కదిలిపోతుందేమో నన్న భయంతో ఒకతను ఇనపకొట్లోకి వేగంగా వచ్చాడు.

కొట్టువాడడిగాడు "ఏం కావాలిసార్?"

"ఎలకల బోనులున్నాయా?"

"ఉన్నాయిసార్"

"దబ్బున ఓటియ్యి. బస్సు వెళిపోతుంది"

"అంత పెద్దవి లేవుసార్ మా దగ్గర"


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**

**at Sam & Raj**

The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**

CHAINS & KARA BARS & COINS

**22 KT. Jewelry**

CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approves in India by

**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**

*While You Are in India Visit:*

**JEWELS DE PARAGON**




Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636

JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


మీ సభ్యత్వం
ను పునః నమోదు
చేయండి.
తెలుగుజ్యోతిని
నిర్విఘ్నంగా
స్వీకరించండి
ఆనందం
పొందండి.



తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

---

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

- 4 Blocks from Sam & Raj
- 2 Miles from Hindu Temple via Northern Boulevard
- Open 7 days by appointment
- Mail Orders Welcomed

**(718) 779-2947**

అధ్యక్షుని తొలిపలుకు

తెలుగు కళాసమితి సభ్యులకు క్రొత్త కార్యవర్గం తరఫున నా శుభాకాంక్షలు. రాజకీయాల కన్నా తెలుగు కళలు, సాహిత్యం మనకు, మన పిల్లలకు ముఖ్యం, అవే తెలుగు సంఘాలు చెయ్య వలసిన పనులు అనే ఆదర్శాలతో తె.కం.స కు పునాది వేశారు 1984 లో. శ్రీ కొవ్వాడ రామకృష్ణ, శ్రీ చిలకొండ రామకృష్ణ గార్ల అధ్యక్షత లోను, వారి కార్యవర్గం సహకారంతోను మన సమితి ముందుకు వచ్చింది అనేక కార్యక్రమాలతో. పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు. పాటలు పాడారు. నాటకాలు వేశారు. భారతదేశం నుంచి వచ్చిన కళాకారులను, కవులను, సంఘ కర్తలను మనం గౌరవించాం. కార్యక్రమాలతో పాటు కమ్మని (కారమైన?) భోజనం దొరికేది. వీటన్నిటితో పాటు, కిడాంబి రఘునాథ్ సంపాదకత్వంలో ప్రతి నెల వెలువడుతున్న తెలుగు జ్యోతి తో మన సమితి పేరు అమెరికా, కెనడాలలో చాలామంది తెలుగు వాళ్ళకి తెలిసింది. ప్రతి సంవత్సరం ఆంధ్రజ్యోతి ద్వారా మనం ఏర్పాటు చేసిన తెలుగు కథల పోటీల వలన మన పేరు భారతదేశంలో కూడా తెలిసింది. మన సమితి ఆరు సంవత్సరాల తరువాత ఇంత గొప్పస్థితికి వచ్చినందుకు ముఖ్యకారణం మీరు... సభ్యులుగా చేరి, కార్యక్రమాలకు వచ్చి, సహాయం చేసి, మాకు ప్రోత్సాహం ఇవ్వడం. ఇకముందు కూడా మీ సహాయం లభిస్తుందని మేము ఆశిస్తున్నాము.

క్రొత్త కార్యవర్గంలో నలుగురు పాతవాళ్ళు, సమితి విషయాలు బాగా తెలిసినవాళ్ళు. అందరం అతి ఉత్సాహంతో ప్రారంభించాం. మా బాధ్యతలు. సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటకం లాంటి కార్యక్రమాలను జరుపుతూ, మన సభ్యుల అమెరికా జీవితాలలో వచ్చే సమస్యలను పరిష్కరించడానికి చేయవలసిన, చేయగలిగిన పనులు కూడా ప్రారంభించాలని మా అభిలాష. మేము ఈ విషయాలు ఆలోచిస్తున్న సమయంలో మీరు కూడా మీ సలహాలను పంపుతారు కదూ।

—— మూర్తి భావరాజు, అధ్యక్షుడు, తె.కం.స

## శిశిర విక్రాంతి

శీతం వాత పాతములు జీర్ణ పరిమ్యాత వృంత పత్రములు
స్రాతియమ్ము బాష్ప హిమపాత విచిత్ర ఛత్రాలమలు
ధర విశుద్ధ యాంతతి చిప్ప చరించెడి మేమ పంక్తులు
భ్రాంతి వహించి శైశిర వికాసము తెల్పె జగమ్ము వెల్గెడున్

వల్లివి వెన్నెంల్ వరివి, సాంద్ర చిమింత మోహిలాపిన్
మెల్లగపేరి, తారకంమేంము లాడిమ ఘాత్ర సోముడున్
ఉల్లము జల్లనంగ, విరహోత్కళం యామమువాల్చి సాగెడున్
కల్లయొకింత లేదుగద! కాంముకర్మము తప్పు వమ్మునే!

వలి గిలిగింతం, వెచ్చని
వల్లి కౌగిలి మురిపెమిడగ జత్రపాటింల్
కొలుపై వింటిన బంటం
తలపులో శిశిర మిగిరె దాన్యపు పత్రిన్

కరకు సుంటెలోన మిరేగి, వెంరేగి
అదుగా భారజెప్పా! అవనిజత్వ
శిశిర తీవ్ర తేమి చేయు? మంచిపెరుం
వరపి మాదలేవి యధముం యెడ.

బదుగు బతుకు తడవి బాముంవెంయుంచి
వెట్టిపుట్టబట్ట దిమ్మవిదుమ
మేడ మిద్దెయున్న మేరువు బరికింప
వగపు - నీతు - దప్పు వరుగుతీయు

— ఎస్.టి.పి.వి.రామానుజాచార్యులు

**May the PRAMODOOTHA Ugadi bring Health, Happiness & Prosperity to you, your family & to your friends.**

**- TFAS Board of Trustees & Telugu Jyothi Editorial Committee.**



ప్రమోదూత ★ వేమూరి వేంకటరామనాథం

ఎటు చూచిన క్రొంగొత్తవె
అటవులు వనలక్ష్మి నర్చి యరిగిన రోచి
స్ఫుటనది శుక్లకు చెల్లని
ఘటియింపుము ఇంతకన్న ఘనకార్యమ్ముల్.

నీ పేరె, ప్రముదమయ ని
క్షేపమెదో దొరలి వచ్చె క్షితి కి నవ పై
త్ర ప్రథమారుణ సంధ్యా
రూపమ్మున, నన్ను యాశ లూరించు గదా.

ఇరులకు ముళ్ళకు వెలి పడి
విరి పెదవుల మృదు మరంద వీధి రుచి కె
దరి చేరిన మధుపము లటు
లురుకు పంక్తి కొసగుమ సిద్ధిన్.

కాల పరిభ్రమణము లో
మా లోకము తీర్చు దిద్దు మహితవ్రతము నీ
లీలా గమన ఫలమ్మె
నాలు, ప్రమోదూత, సరస చలన సమేతా.

క్షణము క్షణమ్మును నీ న
ర్తన భంగి ముదలి గదా మానవ జీ
వన చిత్ర శిఖరులు, నూ
తన వర్షజ్యోతి శ్రీ ప్రద ప్రభ యుగుగా.

అరతెరచిన కను పాపల
చిరునగవుల సిరులు చిమ్ము చిన్నారుల సుం
దర వదనమ్ముల నింపుము
చిర శోభా దృష్ట కవిత శేకర రుచిరా.

జిహ్వ సంభ్రమ నిర్మత
బహుగు స్తోత్ర గీత బంధుర స్తుతి తో
నాహ్వనమ్ము, ప్రమోదూ
తాహ్వయుమును నిల్పికొనుము తరతరములుగా





and no investment opportunities such as these, for NRIs.

(Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

*Subject to RBI regulations)

For further details please contact:

**Bank of Baroda**

(A Government of India Undertaking)

1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,

- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

• FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

ఉత్తర అమెరికా కర్ణాటక సంగీత సమాఖ్య
మరియు
తెలుగు కళాసమితి
సంయుక్తంగా నిర్వహిస్తున్న మాండొలిన్ కచ్చేరి

# మాండొలిన్ శ్రీనివాస్

శ్రీ సిక్కిల్ భాస్కరన్ వయొలిన్, పాల్ఘాట్ రఘు
మృదంగం పై

మార్చి 24, 1990, సాయంత్రం 6 గంటలకు
హిక్‌మన్ ఆడిటోరియమ్, డగ్లస్ కాలేజ్,
రట్గర్స్ యూనివర్శిటీ, న్యూబ్రన్స్‌విక్, న్యూజెర్సీ

విరాళం: $15, $12 (మార్చి 19, 1990 నాటికి డబ్బు చెల్లించిన
మొదల $2/TKT తగ్గింపు)
$7 పిల్లలకు (15 సం॥ లోపు) (తగ్గింపు లేదు)
అన్ని సీట్లను రిజర్వ్ చేయబడ్డవి.

మీ చెక్కులను TFAS or CMANA కు వ్రాసి, డా. ఎం.డి.ఎన్. రావ్, 5 Monhegon Av, Rockaway, NJ 07866, (201) 627-8245 గాని డా॥ మూర్తి భావరాజు, 1061 Vail Road, Parsippany, NJ 07054, (201) 334-4586 గాని పంపండి.
వివరములకు: డా: ఉమా రాయ్, (201) 262-7151.

CARNATIC MUSIC ASSOC. OF NORTH AMERICA
&
THE TELUGU FINE ARTS SOCIETY, INC.
proudly present a grand mandolin music concert

# MANDOLIN SRINIVAS

with SIKKIL BHASKARAN on violin
& PALGHAT RAGHU on mridangam
**On MARCH 24, 1990 at 6.00 PM**
**At Hickman Auditorium, Douglass College,**
**Rutgers University, New Brunswick, NJ.**

Donation: $15 & $12 ($2 discount for advance tickets if paid for before MARCH 19, 1990.)
$7 For children below 15 yrs.(No discount)

ALL SEATS RESERVED.

Please make checks payable to TFAS or CMANA and mail to Dr. M.D.N. Rao, 5 Monhegon Ave. Rockaway, NJ 07866, (201) 627-8245 or Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054, (201) 334-4586
For More Information: Call Dr. Uma Roy, (201) 262-7151

DIRECTIONS: 1. NJTP to Exit 9 to Rte 18 N.*, 2. GSP S to Exit 130 to Rte 1 S to Route 18 North*, 3. Verrazano Narrows to Rte 278 W to Rte 440 S to Rte 287 N to Rte 1 S to Rte 18 N*, 4. Rte 1 N or S to Rte 18 N*, 6. GSP N to Rte 287 N to Rte 1 S to Rte 18 N*, 7. 287 N or S to Rte 1 S to Rte 18 N*.
* On Rte 18 N after the first traffic light take George Street Exit within 200 yards. At first light make a right and make a left into the parking lot of Hickman Hall.

తెలుగు కళా సమితి
మంగళపూర్వకంగా, సగర్వంగా, సమర్పించు

# ప్రమోదూత ఉగాది

మార్చి 31, 1990, శనివారం, సాయంత్రం 5 గం॥
ఫ్రాంక్లిన్ హై స్కూల్, ఫ్రాంక్లిన్ టౌన్‌షిప్, సమర్‌సెట్,
హామిల్టన్ స్ట్రీట్, న్యూ జెర్సీ
కార్యక్రమము:

5:00 - 6:30 - విందు భోజనము
6:30 - 9:30 - పాటలు, నృత్యములు, పద్యాలు
1. నాటిక: "ఇద్దరు లలితలు" - మోరిస్ కౌంటీ తెలుగు స్కూల్
2. నాటిక: "పుటుక్కు జర జర - డుబుక్కు మే" రచన: దివాకర బాబు: దర్శకత్వం: డా. అప్పాజోస్యుల సత్యనారాయణ

కుమారి శ్రీలత రావు 201-755-7512/శ్రీ మూర్తి భావరాజు 201-334-4586/శ్రీ మహేష్ సలాది 718-458-6290

విరాళం: సభ్యులు: పెద్దలు 4డా., పిల్లలు 12సం. లోపు 2డా.
ఇతరులు: ” 8డా. ” ” 4డా.

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

with pomp and pride celebrates
**PRAMODOOTHA UGADI DAY**
**at Franklin High School, Hamilton St.**
**Franklin Twp. Somerset, New Jersey**
**on MARCH 31, 1990, SATURDAY, at 5.00 PM**

**Program: 5.00 - 6.30 PM Delicious Dinner**
**6.30 - 9.30 PM Songs & Dance**
**Play: "Iddaru lalithalu", Morris County Telugu School Students**
**Play: "Putukku Jara Jara, Dubukku May"**
**Written by: Divakara Babu, Directed by Dr. Appajosyula Sathyanarayana.**
**Ms. Srilata Rao (201) 755-7512, Dr. Murty Bhavaraju (201) 334-4586 or Mr. Mahesh Saladi (718) 458-6290. Your participation is appreciated.**

**Donation:**
**Members: Adults: $4,Children (under 12) $2**
**Non-Members:Adults: $8,Children (under 12) $4**

Directions to Franklin High School: FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*
*RT 287 N. OR S. to Rt. 527 S. (Easton Av.) towards New Brunswick. At 8th light (or 2nd light after Rutgers Plaza) right into Franklin Blvd. 2nd light right into Hamilton St. 2nd St. on right into Franklin High School Entrance.
**RT 18 N. to George St.-Easton Av. Exit - At light left turn on to Franklin Blvd. 3rd light right into Hamilton St. 2nd St. on right is Franklin High School Entrance.**RT. 18 S. to right into Franklin Blvd. At 4th light right into Hamilton St. 2nd right.
RT. 27 N. or S. turn into Franklin Blvd. in Somerset towards business district. 1st light left into Hamilton St. 2nd St. on right.

తెలుగు కళాసమితి (మ్యాదేర్పీ) చిన్న కథల పోటీలో రు. 200 గెలుచుకున్న రచన

# ప్రేమ



- సంగిరెడ్డి శ్రీ విక్రమ రావు

ఎంత ప్రేమ!... ఎంతటి ఆరాధన! కేవలం కథలకూ, సినిమాలకూ పరిమితం అనుకొన్నది జీవితాల్లో ప్రత్యక్షంగా కనిపించడంతో నిజంగానే ఆశ్చర్యపోయాను. ఒకటి కాదు, రెండు కాదు - సుమారు పదిహేనేళ్ళుగా సాగుతున్న ప్రేమారాధన!...

సుందరం, నేనూ బాల్య స్నేహితులం. ఎలిమెంటరీ స్కూలు మొదలు కాలేజీ వరకూ కలిసే చదువుకున్నాం. స్కూల్లో ఎనిమిదో క్లాసు చదువుతున్నప్పుడే లలితనే అమ్మాయిని ప్రేమించాడు ... ఆనాడు ఆ లేత వయసులో ఆరంభమైన అతని ప్రేమ ... ఈనాటి దాకా ఇంకా నిలిచే వుంది. అయితే లలిత ఏనాడో - అంటే డిగ్రీ ఫస్టియర్ చదువుతుండగానే సుందరాన్ని తిరస్కరించింది. పైగా ఆ అమ్మాయి తాను మరొకరిని ప్రేమిస్తున్నట్టు కూడా తెలియపరచింది... దీనితో సుందరం కాలేజీ చదువు మధ్యలోనే ఆగిపోయింది. ఫుట్‌బాల్ ఆటలో ప్రవీణుడైన అతను, లలిత పుణ్యమా అని ఆ నైపుణ్యాన్ని కూడా అటకెక్కించాడు.

వైజాగ్‌లో నా చదువు పూర్తయే నాటికి నాకు తెలిసినంత మటుకు సుందరం ప్రేమ కథ ఇది. తరువాత నేను రాజమండ్రి వెళ్ళిపోయాను. పదేళ్ళు గడచిపోయాయి. ఈ మధ్య కాలంలో అతని గురించి వినడమే తప్ప, చూడడం జరగలేదు.

ఏదో పని మీద రెండ్రోజుల క్రితం విశాఖపట్నం రావడంతో సుందరం తండ్రిగారు కనిపించారు. సుందరం గురించి చాలాసేపు మాట్లాడుకొన్నాం.

లలితకు ఈ మధ్యనే పెళ్ళయిందట. అప్పటినుండి సుందరం మరింత విరాగి అయిపోయాడట. అన్నింటినీ నిర్లక్ష్యం చేశాడట. వచ్చిన ఉద్యోగాలను సైతం వదులుకొన్నాడట. పెళ్ళికాకముందు ఆమె కోసం ఎదురు చూడడంలో కొంత అర్థముందేమో ... ఆ పిల్లకు పెళ్ళయిపోయినా ఇంకా ఆమెనే ఆరాధిస్తూ లోకంతో సంబంధం లేకుండా కాలం గడపడం చిత్రమనిపించింది.

ఆ సాయంత్రమే వాళ్ళింటికి వెళ్ళాను. సుందరం ఇంట్లోనే వున్నాడు. పదేళ్ళ క్రితం ఏ నైరాశ్యంతో వున్నాడో ఇప్పుడూ అలాగే వున్నాడు. జుట్టు తెల్లబడింది. మనిషిలోని తేజస్సు తరిగిపోయి వుంది...

లలిత తాను ప్రేమించిన అబ్బాయినే వివాహమాడిందని చెప్పాడు సుందరం. ఆమె మరొకరి సొత్తు కావడంతో తన మనసు పూర్తిగా ఖాళీ అయిపోయిందని, అందులో మరో స్త్రీకి స్థానమే లేదని అన్నాడు.

సుందరం లాంటి భగ్న ప్రేమికుల కథలు ప్రస్తుత కాలంలో తరచూ వినవస్తున్నవే. తమ బ్రతుకులు తమకో, తమ ప్రేయసికో పరిమితమని భావించడం, మిగతా కుటుంబంతోగానీ, సంఘంతో గానీ తమకెలాంటి సంబంధం లేదనుకోవడం - ఇదంతా ఈ భగ్న ప్రేమికులు చేసుకొన్న పాపమా? లేక సంఘం పాలిటి శాపమా?

లలితను ఇకనైనా మరచిపోతే బావుంటుందని మెల్లగా చెప్పి చూడబోయాను ... అతను సారీ చెబుతూ, లలిత గురించి కాక మరేదైనా మాట్లాడమన్నాడు. దాంతో నా నోరు మూతపడింది. పైగా నాకు ముందర ఎందరో శ్రేయోభిలాషులు - ఇంట్లో వారూ, బయటి వారూ అందరూ అతనికి చెప్పి చెప్పి విసిగిపోయారు. వారిని మించి బోధించే శక్తి నాకు మాత్రం వుందా? దాని మీద అతని అడ్రస్ మాత్రం తీసుకొని ఆ వేళే రాజమండ్రి వచ్చేశాను.

* * *

ఒకప్రక్క పిల్లలకు పాఠాలు చెబుతున్నా ఏదో వైపు నుంచి సుందరం గుర్తు కొస్తూనే వున్నాడు. అదలా వుండగానే - సుందరంతో పాటు ఆ రోజు నేను సుందరం ఇంటి నుండి వస్తున్నప్పుడు కనిపించిన అడుక్కునే ముసలాడు కూడా పదే పదే జ్ఞాపకం వస్తున్నాడు. ఆ రోజు అతనికి చిల్లర డబ్బులు కూడా వేశాను. కానీ సుందరాన్ని గురించిన ఆలోచనల్లో అప్పుడు ముసలాడినసలు పట్టించుకోలేదు.

ఈ ముసలాణ్ణి నేను బాల్యం నుండి ఎరుగుదును. సుందరానికూడా తెలుసు. అప్పుడు మేమంతా పిల్లలం. మా ఇళ్ళన్నీ ప్రక్కప్రక్క వీథుల్లోనే వుండేవి. ముసలాడు మా ఇళ్ళకు వచ్చి మడత మంచం గుడ్డలకు అతుకులేసేవాడు. మైనం ముద్దా, సూదులూ, దారపుండలూ ఇంకా ఇతర సరంజామా వున్న సంచి భుజాన వేసుకుని వీథులన్నీ తిరిగేవాడు. బాగా పనిచేసేవాడు. అప్పటికే అతను బాగా వృద్ధుడు ... కొన్నాళ్ళకు చూపు తగ్గిపోయింది. మేము హైస్కూలు చదువు ముగించేసరికే అతను అడుక్కోవడం ఆరంభించాడు. ఆ రోజు నుంచి ఈ రోజు దాకా ఆ వీథిలోనే, ఆ కాలవ గట్టు ప్రక్కనే వుండి అడుక్కుంటున్నాడు.

ఇంతకూ సుందరంతో పాటు ముసలాడెందుకు గుర్తుకొస్తున్నట్టు? ... భగ్న ప్రేమికుడిగా సుందరం జీవిత గమనం మందగించింది. ఆర్థిక దుస్థితివలనా, నిస్సహాయత వలనా ముసలాడి జీవనం ముక్కుతూ మూల్గుతున్నది. ఈ పదేళ్ళలో అంతటా అన్నింటా ఎన్నో మార్పులు! కానీ వీరిద్దరిలో ఏ మార్పూ లేదు. ఇద్దరి వల్లా ఎవరికీ ఏ ఉపయోగమూ లేదు. దేహం నిలుపుకొనేందుకు దారిగానక ముసలతనలా పడి వున్నాడు. వ్యక్తిగత బలహీనత వల్ల సుందరమిలా బండబారిపోయాడు. అందుకేనేమో, వీరిద్దరూ ఒక్క మాటే జంటగా గుర్తుకొస్తున్నారు.

అయితే అటు మిత్రుడికీ, ఇటు సాటి మనిషికీ నేను మాత్రం ఏం చేయగలిగాను? కనుక, వాళ్ళ గురించి అసలు ఆలోచించనే కూడదనుకొన్నాను. కానీ అది సాధ్యం కాలేదు. ముఖ్యంగా ముసలాడు - ఇంతై, వటుడింతై ... అన్నట్టు మరింతగా గుర్తుకు రాసాగాడు.

మొన్న నేను చూసినప్పుడు అతని పరిస్థితి మరీ హీనంగా వుంది. అతను కనీసం కూర్చోని కూడా లేదు. కాళ్ళు బార చాపుకొని వెనక్కి పడిపోయినట్టున్నాడు. నోటి వెంట చొంగలు కారుతూ చారికలు కట్టి వున్నాయి. ఎటో చూస్తూ అర్థం పర్థం లేని తిట్లు తిడుతున్నాడు ఎవరినో. ఎవరైనా వచ్చి బొచ్చెలో పైసా వేసినా అతనిలో ప్రతిస్పందన లేదు. చెప్పాలంటే అక్కడ వృద్ధుడు - మరికొద్ది సేపట్లో చెత్తకుండీలోని చెత్తలో కలసిపోయే బొక్క బొమ్మల్లే పడి వున్నాడు.

అతనూ ఒకప్పుడు సంఘంలో సముచిత స్థానాన్ని కలిగి వున్నవాడే. స్వధర్మ నిర్వహణలో మచ్చ రాకుండా పాటు పడినవాడే ... ఆర్థిక పరిస్థితో, మనుషుల రాక్షసత్వమో అతన్నలా వీథి పాలు చేశాయి.

ముసలాడికి మరింత అసౌకర్యం కలగక ముందే ఏదైనా గూటికి చేరిస్తే బాగుణ్ణనిపించింది. అతనితో నాకు గల కొద్దిపాటి వ్యక్తిగత పరిచయమే ఈ ఆలోచన కలిగించింది.

వెంటనే సుందరానికి లెటరు వ్రాశాను. వెంకట్రావు మాస్టారిని ఒకసారి కలవాల్సిందని. ఆయన్ని కలిసి ముసలాడి సంగతి చెప్పవలసిందిగా సుందరాన్ని కోరాను. అవసరాన్ని బట్టి ముసలాణ్ణి 'ప్రేమ సమాజం'లో చేర్పించవచ్చునేమో మాస్టార్ని అడగవలసిందిగా కోరాను.

మిగతా 9వ పేజీలో

వెంకట్రావుగారి నాయకత్వంలో మేమంతా అప్పుడు ఏదో ఒక సోషల్ సర్వీస్‌లో పాల్గొంటూ వుండేవారిమి. దిక్కులేని వారెందరికో వెంకట్రావుగారు సహాయపడ్డారు. కొందరు అనాథలనైతే తానే స్వయంగా ప్రేమ సమాజంలో చేర్పించారు. ముసలాడు వెంకట్రావుగారి దృష్టిలో పడితే చాలు - నా వంతు పని పూర్తయినట్టే. మొన్న సుందరాన్ని కలిసినప్పుడు ఎందుకనో ఆయన ప్రసక్తి రావడం వల్ల ఇప్పుడు నా దృష్టి ఆయన మీదికి పోయింది...

... సుందరం నుండి జాబు వచ్చింది. వెంకట్రావుగారి అడ్రసు మారిపోయిందట. వాకబు చేసి మళ్ళీ ఉత్తరం రాస్తానన్నాడు సుందరం.

తరువాత ఈ విషయం మీదే మరి రెండు ఉత్తరాలు వ్రాశాను. సుందరం నుండి ఏ జవాబూ రాలేదు. అయినా ఈ విషయంలో సుందరానికి పని ఒప్పగించడం నా అవివేకమనుకొని చెంపలు వాయించుకొన్నాను. ఇంతలో పిల్లలకు పరీక్షలు దగ్గరవుతుండడంతో మెల్లగా ముసలాడి విషయం మరపుకు రాసాగింది.

ఆ రోజు క్లాసులో వున్నాను - పిల్లలకు పాఠం చెబుతూ స్కూలు బెల్లు అవడానికి ఇంకా కొద్ది సమయం వుండగా ప్యూన్ వచ్చి ఒక కవరు ఇచ్చాడు ... అది సుందరం వ్రాసింది. లెటరు చదవడం మొదలెట్టడమే తరువాయి ... ఆశ్చర్యంతో తలమునకలయ్యాను.

సుందరమే ముసలాణ్ణి ప్రేమ సమాజంలో చేర్పించాడట! నా నుండి వరుసగా ఒకటి రెండు ఉత్తరాలు వెళ్ళడంతో ముసలాడి విషయం తానే చూడాలనుకొన్నాడట. సుమారు నాలుగు అరఠావులకు పైగానే వ్రాశాడు. ప్రేమ సమాజం తననెంతో ఆహ్లాదపరచిందన్నాడు. ఆ అనాథ శరణాలయం ఒక అద్భుత ప్రేమాలయమన్నాడు. అనాథలైన పసిబిడ్డలూ, అభాగ్యులైన ఆడ కూతుళ్ళూ, వృద్ధులూ, రోగులూ, వికలాంగులూ - వీరంతా ప్రేమ సమాజం తల్లి ఒడిలో ఎలా సేద దీరుతున్నారో తప్త హృదయంతో వర్ణించాడు సుందరం.

ఒక చోట ఇలా వ్రాశాడు - "మనిషి తాను సుఖపడలేనప్పుడు ఇతరులనైనా సంతోషపెట్టాలన్న సత్యాన్ని ఇక్కడ తెలుసుకొన్నాను. అందరికీ చెందిన ప్రేమను ఏ కొందరికో పరిమితం చేయాలనుకోవడం అవివేకమని గ్రహించాను. ఇంత వరకూ నేనొక గొప్ప ప్రేమికుడిననుకొన్నాను. కానీ ఈ ప్రేమ సమాజాన్ని నిర్వహిస్తున్న మహాత్ములే నిజమైన ప్రేమికులు ... వారు ఇస్తున్నదే ప్రేమ ... వారు పుచ్చుకొంటున్నదే ప్రేమ ... అదే సత్యమైన ప్రేమ!"

...ఇంకా ప్రేమ సమాజంలోని విశేషాలను వర్ణించాడు - నిస్సహాయులను, దుర్బలులనూ, దీనులనూ ప్రేమసమాజం చేరదీసి ఆదరిస్తుంది. అనాథలైన ఆడపిల్లలను సైతం పెంచి పెద్ద చేసి విద్యా బుద్ధులు చెప్పించి వారి వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుతోంది ... చివరికి వారి పెళ్ళిళ్ళ బాధ్యత కూడా సమాజమే వహిస్తున్నదట! అలాంటి పిల్లలను పెళ్ళాడాలని ఎవరైనా ముందుకొచ్చినప్పుడు వారి మంచి చెడులను కూలంకషంగా విచారించి కానీ, సమాజం ఆ వివాహానికి అంగీకారం తెలుపదట.

నిజంగా ప్రేమసమాజం 'ప్రేమ' సమాజమే! సుందరం అన్నట్టు ఆ సమాజ నిర్వాహకులే నిజమైన ప్రేమికులు ... వారే కాదు - వారికి వస్తు రూపంలో గాని, సేవా రూపంలో గాని సాయ మందించేవారందరూ యదార్థ ప్రేమికులే.

సుందరం ఎన్నాళ్ళకో ప్రేమ సమాజంలో అడుగుపెట్టాడు. ఆ ప్రేమాలయం అతని హృదయంలో చెరగని ముద్ర వేసింది. అతనిలో బండబారిన చైతన్య శక్తిని కదిలించింది ... దేవుడిచ్చిన కాళ్ళకూ చేతులకూ అతను మళ్ళీ పని చెబుతాడు. బుద్ధి మాంద్యాన్ని వదలగొడతాడు. హృదయాన్ని విశాల పరచుకొంటాడు. ప్రేమ సమాజంలోని ప్రేమికులలో తానూ ఒకడవుతాడు.

ఒక అనాథ కోసం ప్రేమ సమాజంలో అడుగిడిన సుందరం - వేలాది దీన వదనాలు సహాయం కోసమని చేతులు చాస్తూ వుంటే, చూచి చలించిపోయాడు. కరగిపోయాడు. కర్తవ్యానికే తల ఒగ్గాడు. నిజమైన ప్రేమను గుర్తించాడు. మనలో మానవత్వ మంటూ వుంటే - మనం ఎంత గాఢ సుషుప్తిలో పడి వున్నప్పటికీ, సమాజంలోని హీన దీన స్వరాలు ఆర్తనాదాలై మనల్ని మేల్కొల్పుతాయన దానికి ఇంతకన్నా తార్కాణమేం కావాలి?

ఉత్తరాన్నీ, ఉత్తరంలోని మానవత్వాన్ని మళ్ళీ మళ్ళీ చదువుకొన్నాను. ఏదో తెలియని సంతృప్తి అలుముకొంది నన్ను. నాలోని ఈ సంతృప్తి బాహ్యంలో కూడా వెల్లి విరిసిందేమోనన్నట్టు - లాంగు బెల్లు గణగణమంటూ మ్రోగుతోంది. పిల్లలంతా ఉత్సాహంగా కేకలు వేస్తూ పరుగులు తీస్తున్నారు ఇళ్ళకు.


# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

* Audits, Reviews & Compilations
* Financial Planning
* Tax Planning
* Minimizing Personal and Business Taxes
* Tax Return Preparations for Individuals, Partnerships and Corporations
* Computerized Accounting Services
* Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355

(718) 358-4361



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender-cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

EOL Plan

| Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.RAO

In this forum, Telugu Jyothi publishes every month, 20 selected questions on one subject and provides answers elsewhere in this issue. Some are interesting some educational and some tricky. This month's subject is : BODIES OF WATER. As you all know, water covers 70.9% of earth's surface, leaving a land surface of a meagre 20.9%. Yet, weight-wise, water takes only 0.022% of total earth's weight. The volumes of sea water is about 308,400,000 cu mi, while that of fresh water is about 8,400,000 cu mi only.

Since this is a big subject, it will be presented in 2 parts; here is PART ONE

1. How do you define Ocean, Sea, Gulf, Bay, Lake and Pond ?
2. What is Oceanography ?
3. What are the different branches of Oceanography ?
4. Are all Oceans connected to each other ?
5. Which is the longest possible circular sea voyage ?
6. Which is the largest ocean and which is the smallest ocean ?
7. Which is the largest sea ?
8. How deep is the deepest ocean ?
9. Which is the most remote point (from land) in oceans ?
10. Which is the biggest gulf/bay ?
11. How are ocean currents caused ?
12. What is the importance of a current ?
13. How are tides caused ?
14. Which place gets the highest tides ?
15. In USA, which place gets the highest tides ?
16. How do ocean currents effect human life ?
17. How are waves caused ?
18. What is tsunamis ?
19. What is ocean bed made up of ?
20. Which is the highest sea mountain and where is it ?

(Answers on page no..38

(NEXT MONTH : PART II OF BODIES OF WATER)

CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special:$18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

*WE ARE PLEASED TO ANNOUNCE THAT.....*

# MRS. AMBA RAO

An accomplished Veena Artist started giving Classes in New Jersey on Saturday and Sunday.

*For Information Please Call:*

**718-463-5472 (NY)**

**201-464-4159 (NJ)**



Mrs. Amba Rao has been teaching Veena for the last 10 years in New York City. She has given numerous performances in the tri-state area. She is an active social worker in our community.

## *The Fastest Way For Your Savings To Grow...*

**Earn highest interest**

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

**Fast, efficient service**

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

**It's easy to bank with SBI**

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

**You can benefit by banking with SBI**

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900

**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(

**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

పెళ్ళివారందరి హడావిడిగా వుంది. మరో గంటలో జరుగబోయే పెళ్ళికి ఫోటోలు ఎక్కణ్ణించి తీస్తే అందంగా వస్తాయా అనుకుంటూ చేతిలోని కెమెరాతో ఆ మూల నుంచీ, ఈ మూల నుంచీ పెళ్ళి వేదికవైపు యాంగిల్స్ వెతుక్కుంటున్నాను నేను.

ఇంతలో ఎవరో భుజం తడితే వెనక్కు తిరిగి చూశాను. "పక్క డేరాలో భోజనాలు చేస్తున్నారు. అక్కడేమన్నా ఫోటోలవసరమేమో అటు వెళ్ళండి" అన్నాడు ఒక ఇరవై రెండేళ్ళ కుర్రాడు. బహుశా పెళ్ళికొడుకు బావమరిదను కుంటాను అతను.

భోజనాల మాట వింటూనే గుర్తుకొచ్చింది నేను కూడా భోజనం చెయ్యాలని. పెళ్ళంతా అయ్యేదాకా ఆగితే అర్ధరాత్రి దాటిపోతుంది. "అలాగే బాబూ" అంటూ ఆ ప్రక్కనే కూర్చున్న మా ఆవిడ దగ్గరకెళ్ళి కెమెరా కిట్టు ఆవిడ చేతిలో పెట్టి ప్రక్క డేరాలోకి వెళ్ళి వరుసలో కూర్చున్నాను భోజనానికి. ఆ కుర్రాడు ఇది గమనించి గబగబా నా దగ్గరకు వచ్చి "అదేమిటి, మీక్కూడా భోజనాలని చెప్పారా వాళ్ళు?" అనడిగాడు.

అతడలా ఎందుకడిగాడో నా కర్థం కాలేదు. మౌనంగా వుండిపోయాను. అతడే వచ్చి విస్తరినేసి వడ్డన ప్రారంభించాడు. ఇటువంటివి చెప్పాలంటే నాకు నిజంగా చాలా కష్టమనిపిస్తుంది. కానీ అతడు చేస్తోంది చూస్తుంటే చాలా బాధనిపించింది. ఇంకొంచెం వడ్డిస్తే తన వంటకాలన్నీ అయిపోతాయేమో అన్నట్టు వుంది ఆ వడ్డన. అనితూని వేస్తున్నాడు అన్నీ. మధ్యలో ఏదైనా కావాలని అడిగితే అతడికి వినపడడం లేదు. వేరే ఎవరినైనా అడిగితే మాత్రం అలవ్యమైతే వాళ్ళకు ఎక్కడ కోపం వస్తుందో అన్నట్టు పరుగుపరుగున వడ్డిస్తున్నాడు!

మొత్తంమీద అసంతృప్తితోనే ముగించాల్సి వచ్చింది భోజనం. చేతులు తుడుచుకుంటూ మా ఆవిడ దగ్గర నుంచి కెమెరా అందుకోబోతుంటే ప్రక్కనే ఎవ బద్దావిడ అడిగింది "ఏ స్టూడియో నాయనా మీది?"

ఆ మాటకు నేను జవాబు చెప్పేంతలోనే పెళ్ళి కూతురి తండ్రిగారు పరుగుపరుగున వచ్చి "అమ్మాయిని బుట్టలో పెట్టి తెస్తున్నారు. వచ్చి ఓ ఫోటో తియ్యండి" అన్నారు జారిపోతున్న పట్టుబట్టలు సరిచేసుకుంటూ.

కెమెరాతో వెంటనే అటు పరుగు పెట్టాను.

ఫోటో తియ్యడమయ్యాక గమనించాను. నా బట్టలు అస్తవ్యస్తంగా వున్నాయి. ఇన్‌షర్ట్ సగం బయటికొచ్చింది. అది సరిచేసుకుందామని మళ్ళీ మా ఆవిడ చేతిలో పెట్టాను కెమెరా. ప్రక్కనే వున్న పెళ్ళికూతురి తండ్రి నా భుజం తట్టి "ఎవర్నాయనా ఆ అమ్మాయి?" అని అడిగారు.

"మా ఆవిడండి" అన్నాన్నేను.

ఆ మాటకు ఆయన నావైపూ, మా ఆవిడవైపూ అదోలా చూశాడొక్షణం. ఆ చూపులోని భావం ఏమిటో అర్థంకాలేదు నాకు.

ఇంతలో పురోహితుడు కేకవేశాడు "పెళ్ళి తల్లిదండ్రులు వచ్చి పీటల మీద కూర్చోండి" అని. పెళ్ళి ప్రారంభమయింది. నేను అటూ ఇటూ పరుగెడుతూ ఫోటోలు తీస్తున్నాను. ఇరవై నిమిషాలలో పెళ్ళి మొత్తం పూర్తిచేసేశాడు పురోహితుడు. తాళి కట్టించాడుగాని "మాంగల్యం తంతునా..." మంత్రం చదవనే లేదు. నేనింతవరకూ ఎక్కడా ఇంత హడావిడి పురోహితుణ్ని చూడలేదు. అసలతడు చదివినవాటిల్లో పెళ్ళి-

మంత్రాలే వినపడలేదు నాకు. మా తాతగారి పుణ్యమా అని నాక్కొద్దిగా వేదం తెలుసు.

"కానుకలు చదివించేవాళ్ళు పట్టుకురావచ్చు" గట్టిగా చెప్పాడు పురోహితుడు.

కానుకలు తెచ్చినవాళ్ళంతా వెళ్ళి ఒక్కొక్కళ్ళే ఇవ్వడం ప్రారంభించారు. అయితే అన్నీ కాగితాలలో

పెగ్గా, శరం లేకుండా నవ్వుతున్నారు" అంది అందర్నీ ఉద్దేశించి. ఇక రచ్చ అవుతుందేమో, బాగుండదని ఎదురుచెప్పకుండా ఎవరికి వారు నిశ్శబ్దంగా వుండి పోయారు. నాకు మాత్రం బాగా కోపం వచ్చింది. అతి చిన్న విషయానికి ఆవిడ 'పెగ్గాశరం' అంటూ తిట్టడం- అదీ కోపం తెచ్చుకోదగినంత పెద్ద కారణమా అన్నది అర్థం కాలేదు.

పురోహితుడు కూడా అందుకు తక్కువేం తిన లేదు. ఆవిడకన్నా చీప్‌గా వుండడంలో రెండాకులు ఎక్కువే చదివాడు. "ఈ నవ్వుతున్న వాళ్ళంతా మూర్ఖులు. కనీసం వేమన పద్యం చదవడం రాని వెధవలు, నా మంత్రోచ్చారణలో తప్పులు వెదుకు తారు..." అతడు మరొక్కమాట మాట్లాడకుండా నోరుమూసుకున్నాను నేను.

(న్యాజెర్సీ కథల పోటీలో 150 రూపాయిలు బహుమతిగా అందుకున్న కథ)




అందంగా చుట్టే వుండడంతో పురోహితుడు 'ఫలానా' వారు చదివించిన 'ప్యాకెట్టు' ఒకటి అని అన్ని గిఫ్ట్‌లనూ 'ప్యాకెట్లు' అనే చెప్పడంతో చుట్టూ కూర్చున్నవారికి నవ్వొచ్చింది.

"ప్యాకెట్లు తప్ప మరేం చదివింపులు లేవా వధూ వరులకు" అని గుంపులోంచి ఎవరో గట్టిగా అరిచారు. ఆ మాట కందరికీ నవ్వొచ్చింది. అక్కణ్ణుంచి ఆయన 'ప్యాకెట్టు' అని చెప్పిన ప్రతిసారీ ప్రేక్షకులు నవ్వడం ప్రారంభించారు.

ఇంతలో ఆడవాళ్ళు కూర్చున్న వైపు ఓ చిన్నపాటి వాగ్యుద్ధం లాంటిది రేగుతోంది —

రెండు నిమిషాల్లో అది పెద్దదయింది. ఆరాతీస్తే పురోహితుంగారి ధర్మపత్నిగారికి ప్రేక్షకుల నవ్వులు కోపం తెప్పించాయని తెలిసింది. "ఆయన ప్యాకెట్టు అనక మరేం అంటారు? ఎందుకంతగా విరగబడి

"వేదం చదవడం వచ్చినవాడివేనా నువ్వు. మంచి ...ర్యారా పాటించడం, నలుగురిలో సభ్యతగా మసలు ...వడం తెలుసా నీకు. అసలు పెళ్ళి చేసే పద్ధతి ...యుసా? జీలకర్ర బెల్లం పెట్టించి మాంగల్యం ...ట్టించేసి, నోటికొచ్చిన నాలుగు మంత్రాలు చదివేస్తే ...యిపోతుందనుకున్నావా? సప్తపది, దంపతీ ...ంబూలం లాంటివి చేయించడం తెలీదా? కనీసం ...ాంగల్యం తంతునా.... మంత్రం కూడా రాదా నీకు ..." నా ధాటికి అంతా నిశ్శబ్దమయిపోయింది. ...ందుగా తేరుకున్నది పెళ్ళికుమార్తె తండ్రి. నేను పురోహితుణ్ణి ఎదిరించడం ఆయనకు నచ్చలేదు. నా మాటలు పూర్తయ్యేలోపే అన్నాడాయన "ఆపవయ్యా ఆపు, ఏమిటి నీ దబాయింపు! ఫోటోలు తీసుకునేవాడివి నీ పనేదో నువ్వు చేసుకుపోక ఏమిటీ గోలంతా?" అన్నాడు.

మిగతా 34వ పేజీలో

# చీలిన సరళరేఖలు

- విజయశ్రీ

ఫోను రింగవటంలోటే పరుగెత్తుకు వెళ్లి ఎత్తింది రిసీవరు. థర్డ్ ట్రైమెస్టర్లో ఉంది సురేఖ. అప్పుడే రోజుకి పదిసార్లు ఫోన్‌కాల్సు వస్తాయి. ఉత్సాహంగా ఫోనులో అవతలవైపు ఎవరున్నారో తెలిసినట్లు "హల్లో" అంది. కాని వెంటనే కంఠం నీరసపడి పోయింది. "డాడ్, ఇట్స్ ఫర్యూ" అని పెద్దగా అరచి ఆఫోనక్కడ పెట్టేసి వెళ్లి పోయింది టివి చూడటానికి.

కుమార్ తనగదిలో కూచుని బ్రీఫ్‌కేసులో కాగితాలు సర్దుకుంటున్నాడు. వెంటనే పక్కనున్న ఫోను ఎత్తాడు. పరిచయమయిన కంఠం వినిపించింది.

"ఏమండీ, కుమార్ గారూ, ఎలా ఉన్నారు? ఈమధ్య మీతో మాట్లాడి చాలారోజులయింది. వచ్చేనెల మా ఊళ్లో జరిగే కాన్ఫరెన్సుకి వస్తున్నాను. మీరు ఊళ్లో ఉంటారా?"

మొదట్లో గొంతుక గుర్తుపట్టలేక పోయాడు. శాస్త్రి గారు. తను ఈదేశం రాగానే వాళ్లింట్లోనే దిగి రెండు రోజులు గడిపాడు ముందు. "ఊళ్లోనే ఉంటానండీ. మీ కాన్ఫరెన్సు డేట్స్ ఏమిటి?" అన్నాడు.

"15, 16, 17 ల్లో వస్తాను"

"తప్పకుండా!"

"ఆc, మిమ్మల్ని ఒక విషయం అడగాలని ఉంది, మీరు ఏమీ అనుకోకపోతే"

"ఏమిటి, చెప్పండి."

"మన సుదర్శనరావుగారూ, సావిత్రిగారూ సెపరేట్ అవుతున్నారుటగా?" కుమార్‌కి ఒక్క నిమిషం ఏమనాలో తెలియలేదు. చిన్నషాక్ తగిలినట్లుయింది. గొంతుకసవరించు కుంటూంటే, మళ్లీ శాస్త్రిగారి మాటలు వినిపించాయి.

"ఆశ్చర్యం ఏమిటంటే, ఈవార్త నాకు ఇండియానుంచి వచ్చింది. మావాళ్లు ఉత్తరం రాస్తూ ఇది నిజమేనా అని అడిగారు. అదేప్రశ్న మిమ్మల్ని నేనూ అడుగుతున్నా."

"నాకు నిజంగా ఏమీ తెలియదండీ శాస్త్రి గారూ, నిజమయితే ఇది షాకింగ్ న్యూస్."

"ఏదో రూమరు అయి ఉంటుంది. నేనక్కడికి వచ్చి నప్పుడు మాట్లాడుకుందాంలెండి" అంటూ శాస్త్రిగారు ఫోనుపెట్టేశారు. కుమార్ కాసేపు ఫోనుకేసి చూస్తూ అలాగే కూర్చుని ఉండిపోయాడు. డైవర్సు అనే మాటకి సుదర్శనరావు, సావిత్రి గార్ల దాంపత్యానికి సంబంధం ఉంటుందని కలలోనైనా ఎన్నడూ అనుకోలేదు.

x x x x x x

సుదర్శనరావుగారు సావిత్రిగారు అమెరికా వచ్చి దాదాపు పాతిక సంవత్సరాలయింది. ఇద్దరి పిల్లల సంసారం. ఒక మగపిల్లవాడు ఇండియాలోనే పుట్టాడు. ఇక్కడికి వచ్చాక ఒక ఆడపిల్ల. ఇద్దరికీ పెళ్లిళ్లయిపోయాయి. ఎవరి సంసారాలు వాళ్లు చేసుకుంటున్నారు. క్రిందటి క్రిస్మసుకి వాళ్లందరూ వచ్చినప్పుడు రాధ, కుమార్ తమ ఇంట్లో పెద్దపార్టీ ఇచ్చి ఘనంగా గౌరవించారు వాళ్లకుటుంబాన్ని అంతటినీ.

x x x x x x

మధ్యాహ్నం వచ్చిన మెయిల్ చేతిలో పట్టుకుని తనగదిలోంచి ఇవతలకి వచ్చాడు డెన్‌లోకి కుమార్. టివి చూస్తున్న సురేఖ, కిశోర్‌లకేసి కాసేపు చూసి బ్రీఫ్‌కేసు ఫైర్‌ప్లేసు దగ్గరపెట్టి కిచెన్‌లోకి వచ్చాడు. రాధ రిఫ్రిజిరేటరు తలుపు తెరిచి ఏమేమిటి ఉన్నాయో వంటకేని చూస్తోంది. కుమార్‌ని చూడగానే, "ఎవరండీ, ఫోనుకాల్" అని అడిగింది.

"శాస్త్రిగారు వచ్చేనెల కాన్ఫరెన్సుకి వస్తున్నానని చెప్పటానికి పిలిచారు."

"ఆయన మనఊరు వచ్చి అప్పుడే మూడేళ్లయింది."

మరొకసారి ఫోను రింగయింది. ఫోనుదగ్గరే నిలబడ్డ రాధ, పిల్లలు వచ్చి పోట్లాడుకునే లోగా, ఫోను ఎత్తింది.

సావిత్రిగారి కంఠం, "హై రాధా, మనప్రోగ్రాము గురించి ఏర్పాటులు చేసుకోవాలి. నీకు ఇప్పుడు ఖాళీగా ఉంటేవచ్చి వాటిగురించి మాట్లాడదామనుకుంటున్నాను."

"తప్పకుండానండీ. ఇంట్లోనే ఉంటాను. కుమార్‌కూడా పెందరాళే వచ్చాడు ఈవేళ" - అంది రాధ.

"గుడ్, నేను దారిలో ఇండియను స్టోరులో ఆగి రెండు వీడియోలు రిటర్ను చేసి వస్తాను. ఇంకో అరగంట పడుతుంది వచ్చేసరికి."

రాధ ఫోనుపెట్టేసి సావిత్రిగారొస్తున్నారని చెప్పింది.

"సుదర్శనరావుగారు రావటంలేదా?" అన్నాడు కుమార్.

"ఆయన కాన్ఫరెన్సుకి యూరపు వెళ్లారుగా"

"ఎప్పుడూ?"

"మొన్నసాయంత్రం"

x x x x

చిన్నప్పుడు పేరెన్నికగన్న గురువులదగ్గర భరతనాట్యం నేర్చుకుని చాలసార్లు ప్రదర్శనలు కూడా ఇచ్చినా, వైద్య వృత్తిలో తనజీవితాన్ని మలుచుకుని సావిత్రి నాట్యాన్ని సరదాగా అనుభవించే కళగా మాత్రమే సర్దిపెట్టుకుంది. అమెరికా వచ్చాక ఆడపిల్ల పుట్టి కొంచెం పెద్దయ్యాక ఆమెకి సరదాగా డాన్స్ నేర్పటంలో తనకి మళ్లీ భరతనాట్యంపై శ్రద్ధ, ఆసక్తులు పెరిగాయి. ఇప్పుడు స్నేహితులపిల్లలు ఇతరులు కూడా ఈవిడ దగ్గరకొచ్చి నేర్చుకుంటూ ఉంటారు.

ఏకమ్యూనిటీ ప్రోగ్రాం వచ్చినా సాధారణంగా సావిత్రిగారి దగ్గర నేర్చుకుంటున్న పిల్లల భరతనాట్యప్రదర్శనం ఒకటి ఉంటుంది. వచ్చేనెల ప్రోగ్రాంలో రాధ, సావిత్రులు కలిసి ఒక చిన్న నృత్యనాటిక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు.

శాస్త్రిగారు ఫోనులో అడిగిన విషయం వెంటనే రాధతో చెప్పటానికి కుమార్ సందేహించాడు. పోనీ, ఆవిడ వచ్చి వెళ్ళాక చెబుదామనుకున్నాడు.

సావిత్రిగారు నిన్నరాత్రి తనతో పంచుకున్న జీవితరహస్యాలన్నీ రాధ ఇంకా తనమనస్సులో రకరకాలుగా పరిశీలించి అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తూనే ఉంది. రాత్రి ఆవిషయాలన్నీ కుమార్‌తో చెబుదామనుకుంది కాని కుదరలేదు. పగలంతా తీరికలేకుండా పనిచేసినట్లున్నాడు, భోజనం చేసి సోఫాలో కూర్చుని టివి చూస్తూ నిద్రపోయాడు త్వరగా కుమార్ నిన్న.

x x x x x

నిశ్శబ్దంగా ఇద్దరూ సావిత్రి సుదర్శనరావులగురించి ఆలోచిస్తూ కిచెను సర్దుకోవటం మొదలుపెట్టారు. అలవాటుప్రకారం టేబిలుమీద ఏ నల్గురికి రెడీగా ప్లేటులు స్పూనులు వగైరా సర్దాడు కుమార్. రాధ వంట ప్రారంభించింది. "సావిత్రిగారు నిన్నరాత్రి... " అని రాధ ఏదో చెప్పటానికి ప్రారంభిస్తుంటే డోర్ బెల్ రింగయింది. కుమార్ వెంటనే తలుపుతీసి ఎదురుగా నిలబడ్డ సావిత్రిగారితో,

"నమస్కారమండీ, ఎలా ఉన్నారు!" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ తన గిరజాలజుట్టు సర్దుకుంటూ.

సన్నగా, పొడుగ్గా అందమయిన విగ్రహం. చక్కని రంగు. నల్లటి కనుబొమ్మలు సరిహద్దులు కట్టిన పెద్దకళ్ళు చిరునవ్వు లొలికిస్తూ పెదిమలు కదలకపూర్వమే తిరిగి నమస్కారం చేశాయి. తళతళ మెరిసే వయొలెట్ కలరు సిల్కుబ్లౌజు మీద మెడలో నాజూకుగా రెండుపేటల బంగారపుగొలుసు నాట్యం చేస్తోంది. బ్లౌజుకి మ్యాచింగుగా డార్కు మరూన్ కలరు కాన్వెక్స్‌లైనే కార్డ్రాయి పేంట్లు. పింక్‌స్ట్రిక్ బెల్టు. కిచెన్‌లైట్ల కాంతిలో తళతళ మెరుస్తున్న హైహీలు షూస్ ముందుకి అడుగేశాయి. పొడుగుపాటి గిరజాలజుట్టు గ్రీకు విగ్రహంలాగ తలవెనుక భుజాలు తాకేటట్లు పైకి దువ్వి ముడికట్టి వేళాడేసుకుంది. ఆప్రతిమాసౌందర్యాన్ని చూసినకళ్ళు మరొకవైపు తిప్పుకోవటం ఎవరికయినా కష్టమే.

చేతిలో ఉన్న చిన్న హేండ్‌బేగ్‌ని టేబులుమీద పెడుతూ 'ఏమండీ, బాగున్నారా?' అంది కుమార్‌తో సావిత్రి. కుమార్ వెనకాలే నిలబడి ఉన్న రాధకేసి చూసి, ఆమె స్నేహపూర్వకమయిన హృదయాన్ని తనకళ్ళతో కౌగలించుకుంటూ 'హై రాధా' అంది.

నిన్నటికీ ఈనాటికీ మధ్య సావిత్రి, రాధల మనస్సుల్లో పెరిగిన సన్నిహితసంబంధం కుమార్‌కి ఇంకా తెలియదు. తనురహస్యంగా దాచుకొన్న ఎన్నోభావాలకి నిన్నరాత్రి మొదటిసారిగా మాటలు తొడిగి సావిత్రి రాధకి చెప్పుకుంది. తన బాధ్యతలు, తన అసంతృప్తులు, తన అనుబంధాలు, తన మనస్సులో ప్రవేశించి కలవరపరచిన అపరిచితులు, తన సర్వస్వానికి హక్కుదారుననుకునే తన భర్త సుదర్శనరావు స్వభావం - ఎన్నడూ లేనంత వివరంగా తెలుసుకోలేదు. అలాంటి ఆలోచనలకి భయమేస్తుంది. అనేక వ్యాపకాలు - డైనమిక్‌లైఫ్, చైతన్యానికి మారుపేరు. కాని మొన్నరాత్రి యూరప్ వెడుతూ సుదర్శనరావు తనతో అన్న మాటలు ఆ ఊహను తొలగించాయి. ఏ భయంకర స్వరూపం దాల్చుతుందో ఆ ఊహను.

"సుదర్శనరావుగారితో పాటు మీరూ వెళ్ళవలసింది కాన్ఫరెన్సుకి. రెండువారాలు షికారుగా యూరప్ చూసి వచ్చేవారు" - గట్టిగా నవ్వుతూ సంభాషణ ప్రారంభించాడు కుమార్.

"లేదండీ, ఆయన కాన్ఫరెన్సు అయ్యాక ఇండియా వెడదామనుకుంటున్నారు."

ముగ్గురూ కిచెన్‌లోంచి డెన్‌లోకి వచ్చారు. రాధ, సావిత్రి సోఫాలో కూర్చున్నారు. కుమార్ ఫైర్ ప్లేసు దగ్గర నిలబడ్డాడు.

"సురేఖా, మీరిద్దరు పైకి వెళ్ళి టివి చూసుకోండి" అన్నాడు కుమార్. అంతవరకు టివిలో మునిగిపోయిన ఇద్దరూ చటుక్కున లేచి వెళ్ళబోతుంటే రాధ మందలించింది. "ఆంటీకి హై అని చెప్పి వెళ్ళండి" వాళ్ళు వెనక్కి తిరిగి "హై ఆంటీ, హౌ ఆర్యూ?" అన్నారు. సావిత్రి చేతులు చాచింది ఆప్యాయంగా. ఇద్దరూ ఒకరి తర్వాత ఒకళ్ళు హగ్గిచ్చి వెళ్ళారు.

"శాస్త్రిగారు వచ్చేనెల మన ఊరు వస్తున్నానని ఫోన్ చేశారు, అరగంట క్రితం" - అన్నాడు కుమార్.

"వాళ్ళంతా బాగున్నారా?" అంది సావిత్రి

"యా, ఆయనకేమి నిత్యవసంతుడు"

సావిత్రి సంభాషణ పొడిగించింది. "సుభాషిణిగారితో పది రోజుల క్రితం మాట్లాడాను. శాస్త్రిగారు మా ఊరు వస్తున్నారు మంచి పార్టీలు ఏర్పాటు చెయ్యండి" అన్నారు. "ఈమధ్యన మళ్ళా డైటీషియన్‌గా తయారవుతున్నారు కొంచెం ఏమయినా మందు వెయ్యండి ఆయనకి బాగు పడటానికి" అని జోక్ వేశారు ఆవిడ వాళ్ళాయన మీద.

ఒక్కసారి అనుకోకుండా నిశ్శబ్దం ఆవరించింది. చివరికి సావిత్రి కుమార్‌కేసి తిరిగి ప్రారంభించింది. చనువుగా ఆత్మీయునితో మాట్లాడినట్లు మొదలెట్టింది. "రాధ నీకు చెప్పిందో లేదో. సుదర్శన్ ఒక ఏడాదిపాటు మనం ఇద్దరం విడి విడిగా ఉంటే మంచిదని చెప్పి వెళ్ళిపోయాడు మొన్న. ఏవో తీరని కోరికలతో మనస్సు బాధపడుతోందని, ఆత్మవిశ్వాసం కోల్పోయేటట్లుగా, జీవితంలో తను సాధించవలసిన పనులు ఇంకా ఉన్నాయని, చాలా వేగంగా మాట్లాడాడు" ... "పిల్లలకి ఇంకా ఈ విషయం చెప్పలేదు." అని తలవంచుకుని నేలవైపు చూస్తూ కూర్చుంది సావిత్రి. కుమార్, రాధ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. టివిలో కమర్షియలు లౌడ్‌గా గదినిండా ప్రతిధ్వనిస్తూ వినిపించసాగింది.

—0—

ITS

# Independent Travel Services

**We Handle:**

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

## MATRIMONIALS

**M9002012:** For an Arya Vysya Gentleman, 28 years, 5'7", PR/US, Working in an accounting firm, Looking for an Arya Vysya Telugu Girl. Please Call Mr. Murthy (216) 779-4963.

**M9002022:** For a Parasara Gothra, 31 yrs, 5'6", 6000 Niyogi, Software Engineer, PR/US, from 23-25 yrs, 5'3"-5'5", Brahmin Engg/PG Sci. slim girls. Pl.Wt.to Fwg. Adr.

**M9002033:** For a Niyogi, 32 yrs, 6'0",Bharadwaj Gothram,PR/US, employed in US from 25-28 yrs. tall, home-loving girls. Early marriage expected. Pl. Call Parents at (412) 279-3136.

**M9003051:** For a 32 yrs. Telugu Brahmin Gentlemena, 5'8" tall, well employed in US and US Citizen. Pl.Wt.to Fwg. Adr.

**F9002033:** For a bright, attractive MD, 27 yrs., 5'2", living in India, from US PR/CT Engr./Dr. Pl. Call: Mrs. Rao (601) 992-0484.

**F9003041:** Physician father invites alliance from Telugu Brahmin doctors, 24-27 yrs. for his fair and pretty daughter doing master's program. Pl. Call: (606) 886-9216.

**F9003051:** For a Telugu Brahmin Girl, Ph.D., 34 yrs. 5'4" doing post doctoral fellowship in US from Brahmin professionals. Pl. Call Ms. Shanata Bai, (718) 948-2301.

************************************

Matrimonial Enquiries & Info.
TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.

************************************

PR=Permanent Resident
CT=Citizen of US

---

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

************************************

**WEDDING BELLS - WEDDING BELLS**

**Our member MR. SURESH VEDULA is married to MS. ARUNA ASHTAKALA of Montreal, Canada on 14th February, 1990 at Pittsburgh, PA. TFAS congratulates the couple and wishes them many years of love, prosperity and wealth.**

---

“బంగా ఇది బంగారం వెక్కేసేనాండీ” అడిగింది పత్ని.
“నీకు అనుమానంగా వుంటే చెప్పు- ఇచ్చేసి ఆ పాతిక రూపాయలు తెచ్చేస్తా” చెప్పాడు భర్త.
—ఎస్. జయలక్ష్మి. ఆదోని




మంచు మేలిముసుంగులో మఱుగుపడుచు
పొంచియున్నట్టి శిశిరము పొడను గాంచి
పౌష్య భార్గవి చల్లగా పరమ పురుషు
గలియబోయెను అభిసారికా విధాన

తెక్కల రాల్చి రూపు విపరీతము చేసి, లతాగ్రహంబులన్
త్రొక్కుచు రెమ్మమన్ విలువు దోపిడి చేసిన ఈ శిశిరమున్
ప్రక్కకు నెట్టి ఆమని శుభావహమై విభవాఖ్యమై, ఇదే
నిక్కలవోలె వచ్చె, ధరణీ రమణీ కమనీయభూషయై

పెద్ద కుంకుమ బొట్టు పెట్టె నెమ్మొగమున
　　దీవించు పూర్వ దిగ్దేవి యుండ,
కలకంఠముల నెత్తి కమ్మని గీతముల్
　　పుంస్కోకిలల్ పాడి ముదము నీయ
హాయిని గొల్పు మందానిల పోతముల్
　　స్వాగతంబిచ్చి మర్యాద చేయ
వాసంతలక్ష్మి శుభారంభ వీక్షలు
　　ప్రకృతి మేనికి వింత రంగు పులమ
రజము వాయగమంచు కళ్ళాపి వలన,
నీరజ స్నిగ్ధకాంతులు నెరయు పూల
బాటపై వచ్చె నిదిగో విభవ యుగాది
తెలుగునాడును మల్లెల వెలుగు నింప

శిశిరమునందు కోల్పడిన సృష్టివిలాసము నందు, వేషముల్
విశదము చేయు శక్తులను వీడిన యూసరవెల్లి, వెండియున్
దశవిధ రూపముల్ గల జనార్దను డయ్యె యుగాది పండుగం
దు, శతసహస్ర వ్రతపుట దుర్లభ వర్ణ వినీల రూపమై

పరుల మోసము సూహించి వెరచి తొండ,
మాత్రె మాసరవెల్లిగా, మనుజు లిపుడు
మోసగింపగ పరులను ఆస చేసి
వేయి యూసరవెల్లులై వెలసినారు

రూపాయి పెట్టినా ఏ పాపమో కాని
　　అరకప్పు కాఫీయు దొరకపోదు
మూడు రూపాయిలప్పంగ తెచ్చి ఇచ్చినా
　　క్షురకు డాయుష్కర్మ జరుపరాదు
నాల్గు రూపాయల నగదు చెల్లించినా
　　ఒక కిలో బియ్యము నొసగడెవడు
ఐదు రూపాయిలకైన హోటలునందు
　　కడుపు నిండుగ కూడు కుడువలేదు
కట్టుగుడ్డయు ముప్పది కంటె పైకి
ఎదిగియున్నది, చేతికి ఎట్లు చిక్కు?
విభవ వత్సర! బ్రతుకు నీ వేళ నెట్లు
సగటు మానవు డార్జుడై సగము చచ్చి

కవిశేఖర, సాహిత్య విద్యాప్రవీణ, భాషాప్రవీణ
బూరగల గోపాలకృష్ణమూర్తి

“జీవితంబున తీపులు చేదులన్నా
దాను కావన్న గియగిన మానవెపుడు
అనెడు సత్యము తెల్పు యుగాది వేప
పూవు పచ్చడి, బాలికే పూర్ణ బోధ

ఇదె యుగాదియు, ఈ యేటి కెల్ల ఆది
సంతసంబుల ప్రోది, విశ్రాంతివేది
ప్రకృతి కంత పునాది సర్వాంగ్ర మోది
తెలుగువాణికే, కనాది ఈ దీప్తి మాది-

స్మృత్యాంజలి:

ప్రఖ్యాత గాత్ర సంగీత విద్వాంసులు శ్రీ వోలేటి వేంకటేశ్వర్లు గారు డిసెంబరు, 1989 లో పరమపదించిరని తెలుపుటకు చింతిస్తున్నాము. ఆయన వయస్సు 61 సంవత్సరములు. శ్రీ మునుగంటి వెంకటరావు పంతులు గారి వద్ద, హిందూస్తాని విద్వాంసుడు బడేగులాం అలీఖాన్ వద్ద రెండు సంప్రదాయములలోనూ శిక్షణపొందిన శ్రీ వేంకటేశ్వర్లు గారు గత 45 సంవత్సరములుగా పెక్కు గాత్ర కచ్చేరులను చేయుటయేగాక విజయవాడ, హైదరాబాదు సంగీత కళాశాలల ప్రిన్సిపాల్ గానూ, విజయవాడ, హైదరాబాదు ప్రసన్న నుండి ప్రసారమైన "భక్తిరంజని", "యక్షగానం", "ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు", "సంగీతశిక్షణ" మొదలగు కార్యక్రమములను నిర్వహించారు. ఆయన శిష్య సంతతి ఎంతో పెద్దది. కేవల ఆంధ్రదేశము లోనే గాక, తమిళ, కర్ణాటక దేశములలో కూడా ప్రసిద్ధి పొందిరి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అభిమానులకు సానుభూతిని తె.క.స. తెలియజేస్తున్నది. కె.ర.

మాకు తెలిసిన వార్తలను, విశేషాలను, పంపించండి.
సేకరించి పంపించండి.

— కె.ర —

# దూరం

## మల్లాది వెంకట కృష్ణమూర్తి



అది శ్రీహరికోట లోని పరిశోధనాలయం. ప్రొఫెసర్ భార్గవ వెస్ట్ జర్మనీలో శిక్షణ పొంది తిరిగి వచ్చి వారం రోజులే అయింది. వచ్చినప్పటి నుంచి స్పేస్‌కి సంబంధించిన ఓ పరిశోధనలో మునిగి పోయాడు.

ప్రొఫెసర్ అంటే పెద్దవాడేం కాదు. వయస్సు ముప్పై ఆరేళ్లు. అతనికి చాలా కాలంగా కొరుకుడు పడని ఓ సమస్యని ఎలా జర్మనీలోవుండగాస్ఫురించింది. అందుకే రాగానే ఆ సమస్యని సాల్వ్ చేసే ప్రయత్నంలో వున్నాడు.

* * *

భార్గవ భార్యకి చిరాగ్గా వుంది. రాత్రి ఎనిమిది దాటుతోంది. అతను రెండు నెలలు దూరదేశం వెళ్ళాడు. వచ్చాక భార్యతో కులాసాగా గడపాలన్న ఇదే లేదు. వచ్చినప్పటి నుంచి లేబ్... లేబ్... లేబ్... ఒకటే పరిశోధన. అర్ధ రాత్రి దాటాక వస్తాడు ఇంటికి. జీప్ కూడా వుండదు. ఏ పామో కరిస్తే?...

* * *

'సమస్యకి పరిష్కారం తేలికగా వచ్చేటట్లు లేదు' అనుకున్నాడు భార్గవ, తన లెక్క తప్పడంతో. కంప్యూటర్‌కి మళ్ళీ కొత్త డేటా ఫీడ్ చేయసాగాడు. తనొక్కసారి అంత దూరం వెళ్ళిరాగలిగితే ఈ సమస్యకి పరిష్కారం లభించినట్లే. కాని వెళ్ళడం కుదరదు అనుకున్నాడు. మళ్ళీ కంప్యూటర్‌లోని కీబోర్డ్‌ని నొక్కసాగాడు.

* * *

మిసెస్ భార్గవ గోడ గడియారం వంక చూసింది. పదిన్నరదేమిటి ఇంకా ఇంటికి రాకపోవడంఏమిటి? ఉదయం జీప్ ఎక్కుతున్నప్పుడు అతనితో తను గొంతుతగ్గించి డ్రయివర్‌కి విన పడకుండా చెప్పింది కూడా—

"రాత్రి మల్లెపూలు కొంటున్నాను. త్వరగా రండి"

"సరే" అన్నాడు. తను పక్కింటాయన కొడుకుని బతిమాలి, స్కూటరిచ్చి సూళ్ళూరుపేటదాకా పంపించి తెప్పించిందా తాజా మల్లెపూలు— ఏదీ? ఈయన వస్తేగా? ఆ కంప్యూటరే తన సవతి అయికూర్చుంది. అసలు...

* * *

భార్గవకి అపజయం ఎదురవుతున్నకొద్దీ పట్టుదల పెరుగుతోంది. మనిషికిచేరువలో లేకుండా ఎంతో ఎత్తులో, దూరంగా వున్న స్పేస్‌లోని ఆసమస్యఅర్థం అయింది కాని పరిష్కారమే దొరకడంలేదు. మరో సారి తను కంప్యూటర్‌లోకి ఫీడ్ చేసిన సమాచారాన్ని చెక్ చేశాడు. దాంట్లో కొన్ని మార్పులు చేసి మళ్ళీ ఫ్రెష్‌గానే కాల్క్యులేట్ చేయసాగారు.

టైమెంతయిందో కూడా చూసుకోలేదు భార్గవ. అప్పుడు టైం పదుకొండుం పావు.

పదకొండుంపావు అవగానే 'ఇంకొక్క పావుగంట చూస్తాను' అని తనకి తానే సమాధానం చెప్పకుంది మిసెస్ భార్గవ. పావుగంటకి అయిదు నిమిషాల ముందు 'పదకొండు దాకాచూసి పడుకుంటాను' అనుకుంది. పదకొండుకి 'ఇంకో పావుగంట చూస్తాను' అనుకుంది. మళ్ళా ఇప్పుడు ఇంకో పావుగంట చూడాలనుకుంది.

'కట్టుకున్న భార్య కోరిక తెలుసుకోలేకపోతే ఎంత చదివి ఏం లాభం' అనుకుంది పదకొండున్నరకి. మల్లెపూల దండని కిటికీ తెలుపులు తెరచి బయటకు గిరాటేసి, లైటార్పి పడుకుంది.

* * *

రాత్రి పన్నెండు ఇరవై అయిదుకి కంప్యూటర్ డిస్‌ప్లేలోని ఈక్వేషన్‌ని చూసాడు భార్గవ. అతని మొహం ఆనందంతో వెలిగిపోయింది. ఎంతో కాలం చాలామంది సైంటిస్ట్‌లకి పెద్ద సమస్యగా మిగిలిపోయిన ఆ కఠినమయిన విషయాన్ని తను తొలిసారిగా సాల్వ్ చేయగలిగాడు. సమస్య అర్థం చేసుకునే తీరులో అంతా పప్పులో కాలేశారు. తను మరో కోణం నుంచి దాన్ని అర్థం చేసుకోబట్టిపరిష్కారంకనుక్కోగలిగాడు.

తృప్తిగా నిట్టూర్చి, తన రైటింగ్ పాడ్‌లో వాటి వివరాలు మర్చిపోకుండా రాసుకుని ఇంటికి బయలుదేరాడు. చల్ల గాలిలో నడుస్తూంటే అతనికి ఎంతో స్వాంతనగా వుంది. ముప్పావు గంటలో ఇంటికి చేరుకున్నాడు. డోర్ బెల్ నొక్కాడు. నిద్రలో వున్న మిసెస్ భార్గవ లేచి తలుపు తెరిచింది.

"టైమెంత?" అడిగింది ఆవలిస్తూ.

"రెండున్నరనుకుంటాను" తనే చెప్పింది కటువుగా.

బట్టలు మార్చుకున్నాక అడిగాడు భార్గవ ఆమె తరహా కనిపెట్టి.

"ఏమిటి రెండు రోజుల నుంచి అదోలా వుంటున్నావు?"

"ఏం లేదు"

"భూమికి నూట ఏభై ఎత్తున వుండే ఓ ప్రధాన సమస్యని సాల్వ్ చేశాను తెలుసా?" చెప్పాడు గర్వంగా.

"అంతదూరంలో వున్న అంతరిక్షంలోని సమస్యలని సాల్వ్ చేసే మీకు పక్కనున్న మనిషి అంతరాంతరాల్లోని సమస్యే అర్థం కాదు" చెప్పింది మిసెస్ భార్గవ.

ఇందాకటి ఈక్వేషన్‌ని మనసులో వేసుకుంటూన్న భార్గవకి ఆ మాటలు చెవికెక్కలేదు.

యావజ్జీవ
సభ్యులుగా
చేరండి
స్వాతిని ఆదుకోండి






(The following report is condensed by Telugu Jyothi from the full report submitted by the India Literacy Project)

INDIA LITERACY PROJECT
Coordinating Committee

V.R. Veluri, Home: (708) 655-5953; Office: (708) 972-4252
Rani Chintam, Home: (708) 654-3904; Office: (708) 216-2460
6240 Squire Lane, Willowbrook, IL 60514.

The following is a report on the December 27 & 28, 1989 Workshop on India Literacy Project 1990, held at the Haripuram Farm of Bhagavathula Charitable Trust (BCT), Yellamanchili, A.P. Ramesh Bellamkonda, Murty Bhavaraju, Kurt Johnson, Vipul Kasyap, B.V. Rao, Lavy Thomas, Kumar Vadaparthi and Janaki Venkayya, all from US have actively participated in the workshop and represented the India Literacy Project Coordinating Committee.

I. SPONSORS: 1. Literacy House, Andhra Mahila Sabha, Hyderabad, 2. Andhra Univeristy, Waltair, 3. Friends from USA, 4. National Literacy Mission, New Delhi, 5. Bhagavatula Charitable Trust, Yellamanchili.

II. 1. First Day, 27-12-1989.

A. Inaugural Session presided over by Sri V.N. Murthi, Chairman, Literacy House.

i) Prof. B. Sarveswara Rao, President, BCT, Yellamanchili
ii) Overview: Ms. C. Mohana, deputizing for Dr. B.V. Parameswara Rao, whose voice was affected that day.
iii) Sri M. Ramakrishnayya, Trustee, BCT.
iv) Sri. B. Venkateswara Rao, Former President, TANA, USA
v) Mrs. Janaki Venkayya, Publicity Coordinator, ILP, USA,
vi) Inaugurated by Mrs. Anita Kaul, IAS, Director, Adult Education, Govt. of India.
vii) Lighting of the Candle.

The inaugural session was mainly to inform the audience about Literacy as a movement of the people in general and India Literacy Project, 1990 in particular.

B. The afternoon session presided over by Sri A.V. Swami, Director, VISWAS, Khariar Road, Orissa. A draft plan of action as developed in consultation with voluntary organizations was presented by Ms. C. Mohana, BCT at the plenary for their consideration for adoption. Further, Sri A.V. Swami, had given an account of the efforts in Orissa and their state-level Convention held during 22-24 December, 1989 which was attended by Dr. B.V. Parameswara Rao. In that over 700 delegates had participated meeting their own travel while Rs. 20,000 were raised from their own organizations to meet the cost of hospitality.

Dr. Ramesh Bellamkonda from USA gave an overview of the various compaigns held in Russia, China, Vietnam, Burma, Somalia, Brazil and Cuba. The programme ended with a demonstration-cum-lecture on puppetry as a medium of motivation for literacy by Mrs. Ratnamba Nori of Hyderabad.

2. Second Day, 28-12-1989.

A. Morning Session was presided by Sri B. Venkateswara Rao.
42 participants including students, NFE instructors, teachers and headmasters among others, gave their action plan on individual basis. Group discussions were held by various groups from districts. Group reports were presented.

B. Afternoon Session was presided over by Prof. B. Sarveswara Rao.
24 people composed songs on the spot and sang before the audience in songs competition. Poster and slogan competitions announced the previous evening were presented. Dr. Ramesh Bellamkonda gave a summary of the proceedings held during the two days. All participants lighted candles and took a pledge to help at least one illiterate to become literate and to facilitate spreading of literacy as a movement of people in the country.

The meeting ended with a vote of thanks by Sri K.J. Naidu, District Convenor.

HIGHLIGHTS OF THE WORKSHOP: 600 rural youth, both men and women, trained by BCT over last 2 years as animators adn NFE instructors. Representatives of voluntary organizations from the districts of Visakhapatnam, Srikakulam, Chittoor and East Godavari. Teachers' representatives from districts of Srikakulam, Visakhapatnam, Nalgonda, Karimnagar, Nizamabad, Rangareddy and Anantapur. NSS coordinators from Sri Krishnadevaraya University, Andhra University and a few of their staff members. Representatives of Govt. of India, Director and Additional Director of Adult Education and a few of their staff members. Representatives of AP Govt., Dy. Directors of Adult Education of Srikakulam and Visakhapatnam Asst. Director, NFE. Freedom Fighters, Kasturba Trust, Businessmen from Visakhapatnam, Naval Officers' Wives Association, Visakhapatnam.

---

LITERACY AS A MOVEMENT OF PEOPLE (LAMP), started by Dr. B. V. Parameswara Rao of BCT Trust has gained momentum. The important thing now is to gear upto fulfill ILP's initial commitment of $100,000 toward the pilot project. We must also look ahead, and start planning to raise $7 million for second phase, i.e. to make one million people literated during 1990.
In 1989, after 42 years of independence, the overall literacy rate in India is about 36%, and among women it is less than 20%.
In 1990, designated as International Literacy Year, the target is make one million individuals able to read 40 words per minute, to write 20 words a minute and to do simple two-digit arithmetic. YOUR HELP IS VALUABLE. Please call the numbers given above or Murty Bhavaraju (201) 334-4586 for further information. Your contributions are well appreciated.

==========================================================

ANSWER TO THE QUESTIONS OF THE MONTH (February, 1990) Anupama Kattoju, Mahwah, NJ

Q: When was the first printed check issued? What about the first Travellers Checks?
A: In 1762 by the House of Child, a firm in London. Travellers Check was developed by J.C. Fargo, then President of the American Express Company.

**QUESTION OF THE MONTH - MARCH, 1990. Submitted by Anupama Kattoju, Mahwah, New Jersey.**

Q: In What Country peaches orginated in? (Answer in April, 1990 issue)

==========================================================

Authentic
South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic
North Indian Cuisine

72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

UDUPI

EXPRESS



"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."

—Subhashita

MADRAS
WOODLANDS

Management
Welcomes

**ALL OF YOU.**

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES

OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED
For Reservations call: (212) 759-2440/1

**208 E 49th St. (Between 1st & 2nd Ave.)**
**New York, NY (Near U.N.)**

# ఇందుమతి (సీరియల్)

## — పాటిబండ్ల విజయలక్ష్మి

ఇల్లు చేరిన ప్రియాదేవి వెళ్ళి వెళ్ళడంతోనే బట్టలైనా మార్చుకోకుండా బెడ్‌మీద పడిపోయింది. ఎందుకో చాలా సంవత్సరాల తర్వాత ఎరడు గట్టిందనుకున్న గుండె కరిగి నీరై కన్నీటి రూపంలో ప్రవహించడం మొదలుపెట్టింది. ఎప్పుడెప్పటివో ఆలోచనలు మనసులో ముసురుకొని ప్రియాదేవిని బాధించడం మొదలుపెట్టాయి.

ఆ నాడు ఏమీ తెలీని అమాయకపు ఆడపిల్లగా ఈ చిత్రపరిశ్రమలో అడుగుపెట్టిన రోజు తనకు యిప్పుడు ఇందుకున్నట్లు వసుధలాంటి ఓ మంచి స్నేహితురాలుగానీ కృష్ణలా ప్రాణంగా ప్రేమించే యువకుడుగానీ తన జీవితంలో తారసపడలేదు. అందుకే నవ్వుతూ పలకరించిన ప్రతివారినీ తనవాళ్ళని నమ్మి అన్ని విధాలా భ్రష్టురాలైంది. చివరికి తనను అందలమెక్కించిన ఆ పరిశ్రమ చేసిన వీడవు పనికి కడుపు మండి తన సర్వస్వాన్నీ వదులుకొని కేవలం పరిశ్రమమీద తనని బాధించి, తనను హీనస్థితికి తెచ్చిన మనుష్యులమీద కక్ష సాధించడమే ధ్యేయంగా జీవితాన్ని గడుపుతోంది.

అదృష్టవశాత్తూ ఇందు వసుధ ప్రోద్బలంతో నైతేనేమీ, కృష్ణ అకుంఠిత దీక్షతో ఆరాధిస్తుండటంవల్ల నైతేనేమి, తమ మాటలకు విలువనిచ్చి తన జీవితానికి తన భవిష్యత్తుకు కృష్ణ వేసే బంగారు బాట మీద నడవటానికి మనస్ఫూర్తిగా అంగీకరించింది.

అది తమకెంతో ఆనందాన్ని కలిగించింది. ముఖ్యంగా ఆమె శ్రేయస్సును మనస్ఫూర్తిగా అభిలషించే తనకు ఆమె తీసుకున్న నిర్ణయం మనసుకు తృప్తి నిచ్చింది. అలాగే ఆలోచనలతో బెడ్‌మీద పడి, కొట్టుకుంటున్న ప్రియాదేవి తనకు మరో జన్మ ప్రసాదించిన తన రాజా గుర్తుకొచ్చాడు. దిగ్గున లేచి ప్రక్కనేవున్న డ్రాయరు సొరుగులాగి "రాజా" వారి ఫోటోవైపే నిర్నిమేషంగా చూస్తున్న ఆమె కళ్ళనుంచి రెండు కన్నీటి బిందువులురాలి ఫోటోపై పడ్డాయి. చిద్విలాసంగా నవ్వుతున్న ఆ రాజా తన బ్రతుకులో ప్రవేశించడంవల్లే తనీనాడు ఈ స్థితికిచేరుకొని తనను ఆటబొమ్మగా చూసి ఆడించినవారందరినీ, కీలుబొమ్మలుగా తయారుచేసి తన కనుసన్నలలో నడిచేలా చేయగల స్థితికి ఎదగగలిగింది. ఈ క్రెడిట్ అంతా తన రాజాదే! జీవితంలో అన్నీ కోల్పోయిన తర్వాత ఆశ్రయమివ్వడమే కాకుండా తన అర్ధాంగిగా స్వీకరించగలిగిన మహోన్నత వ్యక్తిత్వమాయనిది. తన గతం గురించిన ఆలోచనలు తనుకూడా మరచిపోయేలా చేయగలిగారు రాజా. సమాజం తనని ఆయన భార్యగా అనుకొనక పోవచ్చు. కానీ ఆయనెప్పుడూ తనని భార్యగానే చూశారు దేవినన్నిధిలో తాళి కట్టారు. తనకు అకస్మాత్తుగా ఏదైనా సంభవిస్తే తను అన్యాయమై పోతుందేమోనని, ముందుగానే 25లక్షల రూపాయల ఆస్తి ఆమెకు చెందేలా ఏర్పాట్లుచేసి ఫైనాన్సింగ్ బిజినెస్ కూడా ప్రారంభింపజేశారు.

ఆయన ప్రసాదించిన స్ఫూర్తి, గుండె ధైర్యంతోనే ప్లెయిన్ యాక్సిడెంట్‌లో అకస్మాత్తుగా రాజా తనకు దూరమైనా ఆయన జ్ఞాపకాంతో ఆయన చూపిన బాటలోనే నడుస్తూ ఈనాటికి 150లక్షల రూపాయల ఫైనాన్సింగ్ వ్యాపారంమీదా మరో 50లక్షలు ఇతర సేవాసంస్థల నిర్వహణకు, పరిశ్రమంకు కొంత కేటాయించి నిశ్చింతగా వుందీనాడు. ప్రియాదేవి ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ టెలిఫోన్ బెల్ మ్రోగింది. ఇంతరాత్రి ఎవరైవుంటారా అనుకుంటూనే రిసీవర్ చేతిలోకి తీసుకుంది. అవతలనుంచి వినిపించిన కంఠం వినగానే ఒక్కక్షణం ఆమెచేతిలో రిసీవర్ వణికింది. అయినా తనసుతాను నిగ్రహించుకొని అతనిమాట శ్రద్ధగావిని పెద్దగా నవ్వింది.

"నువ్వు అనుకున్నదేదీ చేయలేవు. అలాంటిదేదైనా తలపెట్టిన నాడు నువ్వు ప్రాణాలతో ఈ భూమిమీద వుండవు జాగ్రత్త!" అంటూ రిసీవర్ క్రెడిల్‌మీద పెట్టేసి మౌనంగా బెడ్‌మీదపడి వేసవి రాత్రి ఎప్పటికో నిద్రలోకి జారుకుంది ప్రియాదేవి.

విశాలమైన ఆ ఎయిర్‌పోర్ట్ చూడడంతోనే ఇందు కళ్ళు ఆశ్చర్యంతో మరింత పెద్దవయ్యాయి. ముందు నడుస్తున్న ప్రొడక్షన్ వాళ్ళు కూడా సింగపూర్ ఎయిర్‌పోర్ట్ అందచందాల గురించి వినివున్నారు కానీ చూడడం అదే ప్రథమం కావడంతో ఆశ్చర్యంగా ప్రతిదీ పరిశీలిస్తూ నడుస్తున్నారు.

సరిగ్గా అప్పుడే ఎదురుగా చేతిలో ఫ్లవర్‌బుకే పట్టుకొనివస్తున్న వ్యక్తిని చూసిందిఇందు. ఒక్కసారిగాఆమెలో ఏదోకలవరపాటు మొదలైంది. పుల్ గ్రీన్ సూట్‌లో అందంగా ట్రిమ్ చేసిన చిన్న గడ్డంతో, సముద్రపు నీలిమను సంతరించుకున్న విశాలంగు కళ్ళతో ముమ్మూర్తులా కృష్ణలా వున్న ఒక వ్యక్తి తమకు దగ్గరవడంతో ఒక్కసారిగా ఇందు హృదయం ఝల్లుమంది. ఆమె ఇంకా ఆ షాకునుంచి తేరుకోకముందే నిర్మాత పాపారావుకు దగ్గరగా వస్తూ "హలో, సర్ వెల్‌కమ్ టు సింగపూర్!" అంటున్న ఆ యువకుడిని చూడగానే పాపారావు ముఖం చాటంత అయింది.

"హల్లో! హల్లో హీరో సార్! షి ఈజ్ మిస్ ఇందుప్రియ ది హీరోయిన్ ఆఫ్ అవర్ ఫిలిమ్" అని పళ్ళికిలిస్తూ ఇందును అతనికి పరిచయం చేశాడు.

"హల్లో మిస్ ఇందుప్రియా! నమస్తే" అంటూ చేతులు జోడించిన అతన్ని చూసి బింగారుగా షేక్‌హేండ్ యివ్వడానికి ముందుకు చాపిన చేతిని చప్పున వెనక్కు తీసుకొని చేతులు జోడించిన ఇందుప్రియ వైపు చూసి నవ్వుతూ ఫ్లవర్ బొకే ఆమె చేతులకందించాడు ఆ యువకుడు.

అతనితోపాటు తీసుకొచ్చిన వ్యాన్‌లో యూనిట్ సభ్యులంతా సర్దుకున్నారు. పెద్ద ఓడలా వున్న అతని చాక్‌లెట్ కలర్ షవర్లెట్ కారులో ఇందు, నారాయణరావు, డైరెక్టర్ కెమెరామేన్, నిర్మాత పాపారావు సర్దుకున్నారు. యూనిట్ సభ్యులందరికీ తమ హీరోని పరిచయం చేశాడు పాపారావు అతని ఫోటో చూశారు కానీ అంత అందంగా వుంటాడని ఎక్స్‌పెక్ట్ చేయని పాపారావు హీరోని చూసినప్పటినుంచీ పరమానందంగా ఫీలౌతున్నాడు. వారు ప్రయాణిస్తున్న కారు హోటల్ ప్రెసిడెంట్ చేరింది. ముందే తమకు బుక్ చేసిన రూమ్స్‌లోకి చేరుకున్నారు అంతా. ముందుగా అందరినీ తన సూట్‌లోకి తీసుకెళ్ళి కాఫీలు తెప్పించాడు హీరో.

నారాయణరావు హీరోవైపు పరీక్షగా చూస్తూ

"సార్! పాపారావుగారూ అన్నట్లు మన హీరో ఒరిజినల్‌గా సింగపూర్‌వారా? లేక ఇండియానుంచి వచ్చి యిక్కడ సెటిల్ అయ్యారా? ఒకటి రెండు మాటలు తెలుగులో చాలా స్పష్టంగా మాట్లాడారు. అందుకని నాకు డౌట్ వచ్చింది" అన్నాడు.

"మేం ఒరిజినల్‌గా తెలుగువాళ్ళమే వ్యాపారరీత్యా సింగపూర్‌లో సెటిలయ్యాం. తెలుగు టచ్ అంతగా వుండే అవకాశం లేదు. ఇంట్లో అంతా ఇంగ్లీష్ మాట్లాడతాం. అయినా మాతృభాషని మరిచిపోతామని మా నాన్నగారు మమ్మల్ని తెలుగులో మాట్లాడమని హెచ్చరిస్తుంటారు" అని పాపారావుకు బదులు తనే స్పష్టమైన తెలుగులో జవాబు చెప్పిన హీరోవైపు కళ్ళు యింతింతలు చేసుకొని విచిత్రంగా చూసింది ఇందు.

"మిస్ ఇందూ! మీరు స్నానాలు చేసి రెడీ అయితే మనం వెళ్ళి లొకేషన్స్‌తోపాటు కొంత సిటీ చూసి రావచ్చు" అంటున్న హీరోవైపు ఆశ్చర్యంగా చూస్తున్న నారాయణరావువైపు చూసి చిన్నగా నవ్వుతూ "మీరు కావాలంటే రూమ్‌లో కొంచెంసేపు రెస్ట్ తీసుకోండి సైట్‌సీయింగ్‌కు రేపైనా వెళ్ళవచ్చు మీరు. మిస్ ఇందూ రేపటినుంచి షూటింగ్‌తో బిజీగా వుంటారు. కనుక రేపు షూట్ చేయబోయే ప్రదేశాలన్నీ చూపిస్తాను, బి రెడీ ఐ విల్ కం విథిన్ ట్వంటీ మినిట్స్" అంటూ ఆమె సమాధానానికికూడా ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు.

"అమ్మాయ్! ప్రక్క రూమ్ నీది వెళ్ళి ఫ్రెష్‌అప్ అవ్వాలిగా పద...." అంటున్న నారాయణరావుని అనుసరించింది ఇందు.

"అంకుల్! ఈ హీరో పేరేమిటి?"

"అన్నట్లు నేనూ అడగటం మర్చిపోయానమ్మా! మంచి హుషారుగానే వున్నాడు కుర్రాడు. నేను రూమ్‌లో రెస్ట్ తీసుకుంటుంటాను. అతనూ నువ్వూ కలిసి లొకేషన్స్ చూసి రండి"

"అదేమిటి అంకుల్ నేనొక్కదాన్నా?"

"ఏం ఫర్వాలేదమ్మా! ఇంకెప్పుడు నేర్చుకుంటావు యిలాంటివన్నీ? అవకాశాలు వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోడం తెలివైనవాళ్ళ లక్షణం" అంటున్న నారాయణరావు మాటలు విచిత్రంగా ధ్వనించాయి.

"నేను నా రూమ్‌కు వెళుతున్నానమ్మా! మీరు లొకేషన్‌నుంచి రాగానే నాకోసారి ఫోన్ చేయి" అంటూ తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయాడు నారాయణరావు.

o o o

పరాయి మగవాడితో దేశం కాని దేశంలో ఒంటరిగా వెళ్ళాలనే సరికి ఇందు మనసులో భయం భయంగా, బిడియంగా వుంది. పైగా యితన్ని చూసిన మరుక్షణంనుంచీ మనసంతా కలవరంగా వుంది. ఏదో తెలీని ఆకర్షణ అతని కళ్ళల్లోనుంచి తనవైపు అనుసరిస్తున్న అనుభూతి. అందుకే అతనివైపు సూటిగా చూడలేకపోతోంది.

ఆలోచనలతోనే ఇందు స్నానం చేసి రెడీ అయ్యేటప్పటికి బెల్ మ్రోగింది

నెమ్మదిగా తలుపు తీసిన ఇందుకు ఎదురుగా

కెమెరామేన్, పాపారావు, ఆ యువకుడూ కనిపించారు.

"ఏమ్మా! రెడీనా బయలుదేరుదామా?" అంటున్న పాపారావును చూడగానే ధైర్యం వచ్చింది ఇందుకు. తమతోపాటు డైరెక్టర్ దిలీప్ కూడా బయలుదేరడం చూసిన ఇందు తృప్తిగా నిట్టూర్చింది.

"హీరోసాబ్! మీరు ముందుగా మమ్మల్ని లొకేషన్‌కు తీసుకెళ్ళి అక్కడనుంచి సైట్‌సీయింగ్‌కు ఎటైనా వెళ్ళాలంటే మీరు వెళ్ళండి ఇందుప్రియగారిని తీసుకొని" అంటున్న పాపారావు మాటలు మధ్యలోనే కట్ చేస్తూ

"నేనుకూడా లొకేషన్ చూసి వచ్చేస్తాను. సైట్‌సీయింగ్‌కు మరో రోజు వెళ్ళవచ్చు" అంది ఇందు.

"అలాగే.... కానీ పిక్చర్‌కు కావలసిన బట్టలు కొన్ని యిక్కడే కొందామనుకున్నామమ్మా. మీరిద్దరూ వెళ్ళి సెలెక్ట్ చేసి తీసుకు రండి" అంటున్న పాపారావు మాటలకు మౌనంగా తల వూపింది ఇందు.

డ్రైవింగ్ సీట్‌లో కూర్చున్న హీరో ఫ్రంట్ డోర్ ఓపెన్ చేసి "కమాన్ మిస్ ఇందుప్రియా" అనడంతో వెళ్ళి అతని ప్రక్కన కూర్చోక తప్పలేదు. వెనక సీట్‌లో పాపారావు, దిలీప్, రాబర్ట్ కూర్చున్నారు. ముందుగా టైగర్ గార్డెన్స్‌కు తీసుకెళ్ళాడు హీరో.

ఆ ప్రశాంతమైన ప్రకృతి ఒడిలో ఆ గార్డెన్ చూస్తున్న ఇందుకు ఆ చల్లని వాతావరణంలో, సుందర ప్రదేశంలో కృష్ణ తోడుంటే ఎంత బావుండేది? యింక ఆ ప్రదేశం భూతలస్వర్గంగా తోచేదేమో? ఏం చేస్తున్నాడో కృష్ణ? కృష్ణ ఆలోచనలలో పడి లొకేషన్ చూస్తూ ముందుకు వెళుతున్న పాపారావు, దిలీప్, రాబర్ట్‌లకంటే చాలా వెనకబడిపోయింది ఇందు.

"ఇందూ! ఏమిటా పరధ్యానం"

కృష్ణ ఆలోచనల్లో వున్న ఇందు ఒక్కసారిగా ఉలిక్కి పడింది ప్రక్కనే నవ్వుతూ అతను కనిపించాడు. రూపం నరే కృష్ణలా వుందని సరిపెట్టుకుంది. మనుష్యులను పోలిన మనుష్యులు వుండకూడదా అను కుంది. కానీ అతని మాటకూడా ఎంతో ఆత్మీయంగా కృష్ణ మాటలాగే ధ్వనించడానికి కారణం?" తను అనుక్షణం అతని ఆలోచనలలో వుండటమా? లేక ఇతను కొంపదీసి కృష్ణకు దగ్గర బంధువు ఎవరైనా అయివుంటాడా? ఆ నీలికళ్ళు.... ట్రిమ్‌చేసిన ఆ గడ్డం హెయిర్ స్టయిల్ మార్పు తప్పి అతనికీ కృష్ణకీ ఏమాత్రం బేధంలేదు.

"టైగర్ గార్డెన్స్ చూడటం అయిందికదా! మనమింక ఎ. బి. సి. డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌కు వెళదామా! మీకుకావల్సినవి కొనుక్కోవచ్చు" అంటున్న అతనివైపు తిరిగి "అలాగే వెళదాం కానీ ఒక్క విషయం చెప్పండి. మీ కజిన్స్ ఎవరైనా ఇండియాలో వున్నారా! ఇంతవరకూ మీ పేరు చెప్పలేదు."

"ఓ ఆయామ్ సారీ! నా పేరు మనోహర్.... నా కజిన్స్ ఎవరూ లేరండీ అయామ్ ఎలోన్. బ్రదర్స్ సిస్టర్స్ కూడా లేరు" ఏం ఎందుకలా అడిగారు?

"ఏంలేదు వూరికే అడిగాను, పదండి వెళదాం!" అంటూ ముందుకు దారితీసిన ఇందు వెనకే నడుస్తూ హొయలు ఒలికే ఆ జడ సోయగాన్ని చూస్తూ ముసి ముసిగా నవ్వుకుంటూ ముందుకు నడిచాడతను.

ఎదురొచ్చిన పాపారావు ప్రభృతులు "మిస్టర్ మనోహర్ మీరు షాపింగ్‌కు వెళ్ళండి మేం కొంతసేపు ఇక్కడే లొకేషన్స్ స్టడీచేసి హోటల్‌కు వెళ్ళిపోతాం." అనడంతో మనోహర్‌తోపాటు కారువైపు నడవక తప్పలేదు ఇందుప్రియకు.

కావలసిన మేకప్ మెటీరియల్ ఓపదిహేను చీరలు సెలెక్టు చేసింది ఇందు. వాటిలో కొన్ని మనోహర్ సెలెక్షన్. అతను కూడా తన బట్టల సెలక్షన్‌లో నహాయం తీసుకున్నాడు. మర్నాడు చిత్రీకరించవలసిన పాటకు కావలసిన వెరైటీ డ్రెస్సెస్ తీసుకొని హోటల్‌కు బయలుదేరారు.

"మిస్, ఇందూ! మనం డిన్నర్ తీసుకొని వెళ్ళిపోదాం! ఓ. కే"

పడవలా రోడ్డుమీద స్మూత్‌గా సాగిపోతున్న ఆ ఎయిర్ కండిషన్ట్ కారు ఓ చైనీస్ రెస్టారెంట్ ముందాగింది.

"ఏం కావాలో ఆర్డర్ చేయండి మిస్ ఇందూ."

"మీరే ఆర్డర్ చేయండి"

"ఓ. కే. నేను ఆర్డర్ చేసినవి వదలకుండా తినాలి" అంటూ వరుసగా అతను ఆర్డర్‌చేసిన ఐటమ్స్ చివరగా ఐస్‌క్రీమ్ పేరు విని ఆశ్చర్యంగా మనోహర్‌వైపే చూస్తుండిపోయింది ఇందు.

"ఇంకేమైనా కావాలా?"

"ఊహూ! ఇప్పటికే చాలా ఎక్కువ ఆర్డర్ చేశారు" అంటూ వేలినున్న వుంగరం తిప్పుతూ ఆలోచిస్తున్న ఇందువైపు తదేకంగా చూసి.

"ఆర్ యు ఫీలింగ్ అన్ ఈజీ యిన్ మై కంపెనీ" అంటున్న మనోహర్‌వైపు చూసి సర్దుకొని నవ్వడానికి ప్రయత్నిస్తూ

"నో.... నాట్‌ఎటాల్" అంది.

ఇద్దరూ భోంచేశారు. పెద్దగా మాటలు సాగలేదు. అతను ఇందు వైపు చూస్తూ అన్యమనస్కంగా ఆమె ఎక్కడో శూన్యంలోకి చూస్తూ కృష్ణ గురించి ఆలోచిస్తోంది.... డిన్నర్ పూర్తిచేసుకొని కారు పార్కింగ్ దగ్గరకు వస్తుండగా ఇందు కాలు స్లిప్ కావడంతో ముందుకు పడబోయింది ఆమెను అతి జాగ్రత్తగా పొదివిపట్టుకొని పడకుండా ఆపాడు మనోహర్.

అతని స్పర్శ ఇందులో ఏదో కలవరపాటును కలిగించింది. ఒక్క క్షణం మైమరచి అతని కౌగిలిలో వుండిపోయింది. అంతలో తనను తాను కంట్రోల్ చేసుకొని,

"అయామ్ సారీ!" అంటూ కారెక్కింది.

ఇట్సాల్‌రైట్ జాగ్రత్తగా నడవాలి. ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా కాలుజారిపడే ప్రమాదముంది" అంటున్న మనోహర్ మాటలకు పైకి చిన్నగా నవ్వినా.... మనసుపై ఆ మాటలు తన ప్రభావాన్ని చూపాయి.

కృష్ణ కూడా సరిగ్గా అలాగే అనేవాడు ఈ పీట్లుగుతంచి.

ఇతను ఫ్లోర్ గురించి అన్నా ఆ మాటలు ఒకేలా ధ్వనించటం విచిత్రంగా వుంది ఇందుకు

ఇందును ఆమె రూమ్ దగ్గర డ్రాప్‌చేసి వెళ్ళిపోయాడు మనోహర్.

పర్చేజ్ చేసిన వస్తువులన్నీ సోఫాలో కుప్పగా పడేసి వున్నాయి డ్రస్‌కూడా మార్చుకునే ఓపికలేక అలాగే బెడ్‌పై పడిపోయింది ఇందు.

ఆ నిద్రలో విచిత్రమైన కల.... ఆ కలలో తనూ, మనోహర్ కలిసి వండర్‌వర్ల్డ్‌లో జంటగా తిరుగుతున్నట్లూ అతను తన చెవిదగ్గర వంగి ఏవో గుస గుసలు చెబుతున్నట్లూ.... తమ ఇద్దర్నీ దూరంగావుండి కృష్ణ చూస్తూ

అలాగే.... దూరంగా.... ఇంకా దూరంగా వెళ్ళిపోతున్నట్లు కల ...

"నో.... నో...." అంటూ పెద్దగా అరుస్తూ లేచింది ఇందు.

ఒళ్ళంతా చెమటలు పట్టాయి. అంకటి చల్లటి వాతావరణంలో ఇందుకు ముచ్చెమటలు పోస్తున్నాయి.

నెమ్మదిగా లేచింది.

బాత్‌రూంలోకి వెళ్ళి చల్లటి నీళ్ళతో ముఖం కడుక్కొని టవల్‌తో తుడుచుకుంటూ మంచంపై వచ్చి కూర్చుంది.

"అబ్బ! ఎంత భయంకరమైన కల. పూర్తిగా పదిగంటలు కాలేదు తను సింగపూర్ ప్రవేశించి ఈ కాస్త వ్యవధిలో ఈ మనోహర్ గురించి తనకిలాంటి ఆలోచనలు రావడం ఏమిటి! అతనిలోని ఆకర్షణ కృష్ణపై గల అనురాగాన్ని జయిస్తోందా? నో.... అలా ఎన్నటికీ జరగదు. తన కృష్ణను మరచి తను క్షణమైనా జీవించలేదు. అతను చెప్పినట్లువిని ఈ పిక్చర్ క్యాన్సిల్ చేసుకొని వుండాల్సింది. ఇప్పుడు సమయం మించిపోయింది. ఎలాగోలా పిక్చర్ పూర్తిచేసుకొని సురక్షితంగా తన కృష్ణ

సన్నిధి చేరగలిగితే.... ఇంక తననింక ఏ ఆకర్షణలూ, కృష్ణ ప్రేమనుంచి దూరం చేయలేవు."

టైమ్ చూసింది. పన్నెండు గంటలైంది. నారాయణరావు అంకుల్‌కు ఫోన్ చేయాలనిపించినా అప్పుడు ఫోన్‌చేసి ఆయన్ని డిస్టర్బ్ చేయడ మెందుకని మౌనంగా మళ్ళీ బెడ్‌మీదకు చేరింది.

ం ం ం

"హల్లో"

"హల్లో.... వసుధా.... నేను"

"హల్లో.... ఆంటీ.... ఏవిటి విశేషం ఇంత ప్రొద్దుటే ఫోన్‌చేశారు"

"ఏం లేదమ్మా! కృష్ణ ఫోన్ చేశాడు. ఇందు క్షేమంగా చేరినట్లు నీకేమైనా ఫోన్ చేసిందా?"

"చేసింది ఆంటీ! ఇప్పుడే వచ్చింది ఫోన్. క్షేమంగా చేరిందట మీకుకూడా యిప్పుడే ఫోన్‌చేసి చెపుతానంది. కృష్ణ తను బొంబాయిలో వుండే నెంబర్ యిచ్చి వుండడు. లేకపోతే అతనికి చేసి వుండేది. మళ్ళీచేస్తే కృష్ణకు మీరు చెప్పండి"

"సింగపూర్ ఎయిర్‌పోర్టు అక్కడి డ్యూటీఫ్రీ షాప్స్ చూస్తేనే కళ్ళు తిరిగిపోతున్నాయి. అంత పెద్ద ఎయిర్‌పోర్టు నేనెక్కడా చూడలేదు. ఇక్కడ చూడవలసిన ప్రదేశాలన్నీ ఒక ఎత్తు.... మా పిక్చర్ హీరో ఒక ఎత్తు.... పేరు మనోహర్. పేరుకుతగ్గ రూపం. కృష్ణ అతనూ కవలపిల్లలని చెబితే అవలీలగా నమ్మేయవచ్చు.... ఒక్క బ్లూజీన్స్, చిన్నగడ్డం తప్పించి అంతా కృష్ణేననుకో" అంటూ ఆ హీరో గురించి తెగ పొగిడేసింది ఆంటీ ఇందు.... ఒక మగవాడిని గురించి యింత ఎక్కువగా మాట్లాడటం నాకు తెలిసి ఇదే ప్రథమం.... బహుశా అతనికి కృష్ణ పోలికలు ఎక్కువగా వుండటంవల్ల యింప్రెస్ అయి వుంటుంది", "మేబీ. అంతే కావచ్చు మరి ఇందు నాక్కూడా ఫోన్ చేస్తానందన్నావుగా. మళ్ళీతర్వాత మాట్లాడతాను వసూ బై...."

"బై.... బై.... ఆంటీ" అంటూ ఫోన్ క్రెడిల్ చేసింది వసుధ.

ం ం ం

యూనిట్ అంతా షూటింగ్ స్పాట్‌కు చేరుకొన్నారు ఆ రోజే ఫ్లయిట్ దిగిన డాన్స్‌మాస్టర్ అలీ డైరెక్టుగా షూటింగ్ స్పాట్‌కు వచ్చేశాడు.

మనోహర్, ఇందు పాల్గొనే ఓ డ్యూయెట్ చిత్రీకరణ జరుగు తోంది.

మ్యూజిక్‌పై ముందుగా డాన్స్ కంపోజ్‌చేసిన అలీ ఆ మూమెంట్ ఎలా చేయాలో మనోహర్‌కు చేసి చూపించాడు. విగ్రహం అయితే బావుంది. డాన్స్ మూమెంట్స్, స్టెప్స్ ఎలా వేస్తాడో అని కుతూహ లంగా చూస్తున్నారు యూనిట్ సభ్యులంతా మనోహర్‌పైపు.

ఇందుకూడా దూరంగా కూర్చుని మనోహర్‌నే గమనిస్తోంది.

"మాస్టర్‌జీ! ఆ మూమెంట్ మరోసారి చేయండి"

మనోహర్ అడగగానే మరోమారు చేసి చూపించాడు అలీ....

ఓ.కే. వన్ రిహార్సల్ అనగానే....

మాస్టర్ వేసిన స్టెప్స్ అద్భుతంగా వేసి చూపరులను ఆశ్చర్యంతో ముంచెత్తాడు మనోహర్.

అలీ ఎంతగానో సంతృప్తిపడ్డాడు.

డైరెక్టర్‌సార్! దాకులాంటి హీరోఅండీ. అందిస్తే అల్లుకుపోతారు నో ప్రోబ్లమ్.... బడాబడా హీరోస్ అందరికంటే వందరెట్లు బెటర్!" అన్నాడు మనస్ఫూర్తిగా.

"వన్ మోనీటర్ అండ్ టేక్" అని అరిచాడు డిరెక్. మోనిటర్ కాగానే.... టేక్ చేశారు. ఫస్టుటేక్ ఓ.కే. చేసాడు మనోహర్ అంతా కంగ్రాచ్యులేట్ చేశారు హీరోని. ఇందుకూడా లేచి వెళ్ళి "కంగ్రాచ్యు లేషన్స్ అండ్ ఐ విష్ యు ఆల్ ద బెస్ట్" అంది.

మృదువుగా ఆమె చేయందుకొని పెదాల కానించుకున్నాడు మనోహర్ "థాంక్యూ మేడమ్" అంటూ.

ఒక్కసారిగా ఇందు మనసు ఝల్లుమంది. అతని అధరాలు తన చేతి వ్రేళ్ళను స్పృశించగానే తనలో ఏదో విద్యుత్ ప్రవహించిన భావం. ఇలాంటి అనుభూతి ఏ హీరోతో నటిస్తున్నప్పుడూ తనకు కలగలేదు. కేవలం కృష్ణ మునివ్రేళ్ళ స్పర్శకే అణువణువునా విద్యుత్ తరంగాలు ప్రవహించేవి. కానీ ఇతను మనోహర్.... ఇతనిలో ఏ శక్తి వుంది? తను అతనివైపు పరీక్షగా చూస్తే తనను తానేకాదు కృష్ణనుకూడా మరచి పోతానేమో అనే భయం వేస్తోంది ఇందుకు.

ఆ రోజు అనుకొన్న దానికంటే వర్క్ ఎక్కువే జరిగింది. అయితే ఎప్పుడూ నృత్యమంటే అమృతప్రాయంగా అవలీలగా చేసే ఇందు ఒకటి రెండుసార్లు మనోహర్ దగ్గరగా తీసుకోగానే మూమెంట్ మరచిపోవడం డైరెక్టర్ కట్.... చెప్పగానే సిగ్గుపడిపోయి మళ్ళీ టేక్ ఓ.కే. చేయడం జరిగింది.

మిగతావాళ్ళంతగా గమనించకపోయినా ఇందు మనోహర్ దగ్గరగా వచ్చినప్పుడు పొందే పరవశాన్నీ కలవరాన్నీ అనుభవజ్ఞుడైన నారాయణ రావు యిట్టే గమనించాడు.

అది శుభ సూచకంగా అతనికి తోచింది. అతను ఆరోజు చాలా ఆనందంగా వున్నాడు. షూటింగ్ పాకప్ కాగానే రూమ్‌కు చేరుకున్నాడు. పాపారావు నడిగి ఫుల్‌బాటిల్ విస్కీ.... వాట్ 69 తెప్పించుకొని తాగటం మొదలుపెట్టాడు నారాయణరావు.

ం ం ం

స్నానంచేసి ఫ్రెష్‌అప్ అయి.... నైటీ వేసుకొని ఏదో మ్యాగజైన్ వుంటే చూస్తూ కూర్చుంది ఇందు. కొంచెంసేపటికి అదీ బోర్ అనిపించి టేప్ రికార్డర్ ఆన్ చేసింది.... ఘంటసాల పాటలు.... సుశీల పాటలు....

జానకి పాటలు తన కిష్టమైనవన్నీ టేప్ చేయించుకొని పెట్టుకొంది.... ఆ టేప్ వింటుంటే ఇందుకు అలౌకికానందం కలుగుతుంది. "మనసున మనసై బ్రతుకున బ్రతుకై తోడొకరుండిన అదే భాగ్యమూ.... అదే స్వర్గమూ" ఆ పాట వింటుంటే ప్రియాదేవి ఆంటీ జ్ఞాపకం వచ్చింది. వసుకు ఫోన్ చేసింది కానీ ప్రియాదేవి లైన్ కలవకపోవడంవల్ల ఆమెతో మాట్లాడటమే కుదరలేదు. ఆంటీ ఏమనుకున్నారో అనుకొంటూ టేప్‌ను ఆఫ్‌చేసి కాల్ బుక్ చేసింది ప్రియాదేవికి. మరో రెండు నిముషాల్లో ఫోన్ మ్రోగింది.

"హల్లో!"

"హల్లో! అమ్మడూ నేను అంకుల్‌ను. ఏం చేస్తున్నావు?"

"యిప్పుడే ఇండియాకి కాల్ బుక్ చేసానంకుల్"

"సరే! ఆ కాల్ మాట్లాడగానే నాకు ఫోన్ చేయి.... యిద్దరం కలిసి డిన్నర్ తీసుకొందాం" అంటూనే ఫోన్ పెట్టేశాడు నారాయణరావు.

మరో పది నిముషాలలో ఇండియా కాల్ వచ్చింది.

"హల్లో"

మృదువుగా వినిపించింది ప్రియాదేవి వాయిస్.

"హాయ్ ఆంటీ! నేను ఇందును"

"హౌ ఆర్ యు ఇందూ? ఈ రోజంతా నీ ఫోన్‌కోసం ఎదురు చూస్తూనే వున్నాను. ఎందుకింత ఆలశ్యం చేసావు?"

"సారీ ఆంటీ! మార్నింగ్ చాలాసేపు ట్రై చేశాను లైన్ కలవలేదు. షూటింగ్ టైమ్ కావడంతో వెళ్ళిపోయాను. ఈ రోజు షూటింగ్ బాగా జరిగింది. ఇదే స్పీడు మెయింటైన్ చేస్తే 20 రోజుల్లో చిత్రం పూర్తి చేసుకొని వచ్చేయ్యొచ్చు. యిక్కడ నాకు చాలా బావుంది ఆంటీ మీ ఆరోగ్యం ఎలా వుంది?"

"అయామ్ ఆల్‌రైట్! మీ కొత్త హీరో ఎలా వున్నాడు?

"మీకు వసు ఏమీ చెప్పలేదా ఆంటీ. అతను అచ్చుమన కృష్ణలాగే వున్నాడు. నాకు ఈ షూటింగ్ ఎప్పుడు అవుతుందా ఎప్పుడు ఇండియా వచ్చి మీముందు వాలాలా అని వుంది"

"తప్పుతప్పు కృష్ణముందు వాలాలని వుంది మా ముందుకాదు"

"పొండి ఆంటీ! మీరెప్పుడూ యింతే" అని సిగ్గు పడుతున్న ఇందు మాటలకు పెద్దగా నవ్వుతూ

"అవును యింక నీకు మాతో పని ఏముంది? కృష్ణ వుంటేచాలు"

"ఇదిగో ఆంటీ యిలా మాట్లాడారంటే ఫోన్ పెట్టేస్తాను"

"నిన్న కృష్ణ ఫోన్ చేశాడమ్మా! నీ విషయాలు తెలుసుకోవాలని. అతనికేం చెప్పమంటావు?"

"కృష్ణ ఫోన్ నెంబర్ మీ దగ్గర వుందా ఆంటీ?"

"లేదమ్మా! తను ఎక్కడ ఉంటాడో తనకే సరిగ్గా తెలియదట. అందుకే తనే ఫోన్ చేస్తానన్నాడు"

"బాగానే ఉన్నానని చెప్పండి. త్వరలో షూటింగ్ పూర్తి చేసుకొని ఇండియా రావడానికి ప్రయత్నిస్తానని చెప్పండి"

"ఓ.కే. ఇందూ! నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో వాతావరణం మారిందికదా. కేర్‌ఫుల్‌గా ఉండాలి. యూనిట్ వాళ్ళంతా బాగా చూస్తున్నారుగా ఏ ప్రోబ్లమ్స్ లేవుకదా?"

"లేవు ఆంటీ.... చాలా బాగా చూస్తున్నారు ఇక ఉంటాను ఆంటీ నేను హోటల్ ప్రెసిడెంట్‌లో రూమ్ నెంబర్ 123లో ఉన్నాను"

"ఓ.కే. ఇందూ నేను రేపు ఫోన్ చేస్తాను: బై...."

"బై....బై. ఆంటీ వసుని అడిగానని చెప్పండి" అంటూ ఫోన్ పెట్టేసింది ఇందు.

ఆంటీతో మాట్లాడినతర్వాత మనసుకు ఎంతో ప్రశాంతంగా వుంది కొంచంసేపు బెడ్‌పై పడుకొని కృష్ణ గురించిన తీయటి ఆలోచనల్లో తేలిపోయింది.

ఇంతలో ఫోన్ మ్రోగింది....

"హల్లో"

"హల్లో....ఇందూ డిన్నర్‌కు బయటికి ఎక్కడైనా వెళదాం వస్తారా?" గంభీరంగా మధురంగా వినిపించింది మనోహర్ వాయిస్.

వెంటనే అతనికి ఏం సమాధానం చెప్పాలో తోచలేదు. ఎలాగో మాట పెగల్చుకొని "సారీ మిస్టర్ మనోహర్! మా అంకుల్‌తో కలిసి డిన్నర్ తీసుకుందామనుకున్నాను"

"ఫర్వాలేదు మీ అంకుల్‌నుకూడా డిన్నర్‌కు ఆహ్వానిస్తాను అందరం కలిసే నా రూమ్‌లో తీసుకుందాం డిన్నర్, ఓకె" అంటూ ఫోన్ పెట్టేశాడు మనోహర్.

ఇందుకు చిరాకనిపించింది. ఏమిటితని ఉద్దేశ్యం? తన సమాధానానికి కూడా ఎదురు చూడకుండా అలా ఫోన్ పెట్టేయడమేమిటి? అంతా తనిష్టమేనా?

నారాయణరావు రూమ్‌కు ఫోన్ చేసింది ఎంగేజ్ వచ్చింది. అయిష్టంగానే లేచి డ్రస్ చేసుకోబోతుండగా ఫోన్ మ్రోగింది.

"హల్లో ఇందూ! యిప్పుడే హీరోగారు ఫోన్ చేశారమ్మా! ఆయన రూమ్‌కు డిన్నర్‌కు ఆహ్వానించారు. నువ్వూ రెడీ అయితే నేనక్కడకు వస్తాను. యిద్దరం కలిసి వెళదాం ఏం?"

"అలాగే అంకుల్ మరో పది నిముషాల్లో రెడీ అవుతాను. మీరు వచ్చేయండి" అంది.

మరో పదిహేను నిముషాల్లో నారాయణరావూ ఇందూ మనోహర్ రూమ్‌లో వున్నారు.

అద్భుతమైన ఆంధ్రా మీల్స్ అన్ని వెరైటీస్ తెప్పించాడు మనోహర్.

నారాయణరావు అప్పటికే డ్రింక్ బాగా తీసుకొని వున్నాడు హీరోగారు ఏమైనా ఆఫర్ చేస్తారేమో అని చూశాడు. అతను సాఫ్ట్ డ్రింక్స్ తెప్పించడం చూసి వూరుకుండలేక అడగనే అడిగాడు. ఈ చలి ప్రదేశంలో హాట్ డ్రింక్స్ లేకుండా డిన్నరేమిటి బాబూ" అని.

"అయామ్ సారీ సర్: నాకలవాటు లేదు. నేనెవరికీ ఆఫర్ చేయను" అన్నాడు మనోహర్ నిర్మొహమాటంగా.

అది ఇందుకు నచ్చింది.

ఇంక లాభం లేదని "యిప్పుడే వస్తాను మీరు మాట్లాడుతూండండి" అని తన రూమ్‌కు వెళ్ళాడు నారాయణరావు. అతను డ్రింక్ కోసమే వెళుతున్నాడని తెలిసినా ఏమీ అనలేకుండా మౌనంగా వూరుకుంది ఇందు. సాఫ్ట్ డ్రింక్ సిప్ చేయడం పూర్తి చేసిన ఇందుతో మీ భోజనం కానివ్వండి ఆయన వచ్చేసరికి లేటవవచ్చు. మళ్ళీ ఉదయమే షూటింగ్‌కు వెళ్ళాలి కదా అంటున్న మనోహర్ మాటలను వెంటనే అంగీకరించింది ఇందు త్వరగా పని తీర్చుకొని వెళ్ళవచ్చని.

అయిష్టంగా డిన్నరుకు వెళ్ళిన ఇందు మనోహర్ ఆప్యాయంగా కొసరి కొసరి వడ్డిస్తుంటే తృప్తిగా భోంచేసింది....

ఇందు భోజనం ఫినిష్ చేయగానే ఫ్రిజ్‌లోనుంచి ఐస్‌క్రీం తీసి అందించాడు మనోహర్.

నవ్వుతూ "మీరెన్ని పెట్టినా యిదిమాత్రం వద్దనను" అంటూ ఐస్‌క్రీం కప్పు అందుకుంటున్న ఇందువైపు అపేక్షగా చూస్తూ "ఊహూ.... అంతిష్టమా మీకు ఐస్‌క్రీం అంటే...."

"ఎంతిష్టమో అడక్కండి నాకు శత్రువులైనా సరే ఐస్‌క్రీం పెడతాం రమ్మని పిలిస్తే ఎగిరి గంతేసి వాళ్ళింటికి వెళ్ళిపోతాను" అంది ఇందు స్పూన్‌తో ఐస్‌క్రీం తీసి నోట్లో పెట్టుకుంటూ. క్రీగంట మనోహర్‌ను చూస్తూ.

"అయితే ...మీచేత ఏదైనా పని చేయించాలంటే ఓ లార్జ్ కప్ ఐస్‌క్రీం తినిపిస్తే చాలన్న మాట"

"తమ్ముడి మాటకూడా అదే...." అంటూ పెద్దగా నవ్వుతున్న ఇందుతోపాటు నవ్వుతూ

"మీరిలా ముత్యాల పలువరుస తళుకులీనేలా హాయిగా నవ్వుతుంటే చూడటంకోసమైనా రోజూ ఐస్‌క్రీం తినిపిస్తాను మీకు" అంటున్న మనోహర్ మాటలు పూర్తి కాకుండానే నారాయణరావు వచ్చాడు ఫుల్‌గా తాగి వచ్చాడతను. సరిగ్గా నిలబడలేకుండా వున్నాడు మనోహర్ అతన్ని మెల్లిగా తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెట్టాడు.

నారాయణరావుని ఆస్థితిలో చూసిన ఇందుకు అసహ్యం వేసింది. తనకు అండగా రక్షగా వుంటాడనుకున్న అతను అలా తాగి సోయలేకుండా సోలిపోతుంటే కంపరమనిపించింది.

"మనోహర్ బాబూ! మా ఇందూ చాలా మంచిపిల్ల ...అనాఘ్రాత పుష్పం....మీరదృష్టవంతులు....అందుకే మీకు దక్కింది....మీకు ఏకాంతం కలిగించాలనే నేనలా బయటికి వెళ్ళాను. ఎంజాయ్ యువర్ సెల్ఫ్....నేను మళ్ళీ వస్తాను అంటూ సోఫాలోనుంచి లేవబోయి మళ్ళీ కూలబడ్డాడు.

ఇందు నారాయణరావు నోటవిన్న ఆ మాటలకు సిగ్గుతో తల దించుకుంది. వీడినా తను తండ్రిలాంటి వాడని తోడుతెచ్చుకుంది? ఒక తార్పుడిగాడిలా ఓ బ్రోకర్‌లా తనను మనోహర్ దగ్గర వదలి వెళ్ళవస్తానవడంలో అతని ఉద్దేశ్యం ఏమిటి?" తన అంచనాలు తల్లక్రిందులు కావడంతో ఇందు కళ్ళవెంట జల జలా కన్నీరు కురిసింది....

సోఫాలో స్పృహతప్పి పడివున్న నారాయణరావు వైపు అసహ్యంగా చూసి...

"మిస్ ఇందూ' వదండి మిమ్మల్ని రూమ్‌దగ్గర విడిచివస్తాను" అంటున్న మనోహర్‌తోపాటు తలవంచుకొని కారిడార్ వైపు నడిచింది.

రూమ్‌వరకూ వెళ్ళిన మనోహర్

"గుడ్‌నైట్ మిస్ ఇందూ! సారీ ఫర్ ద ఇన్ కన్వీనియన్స్" అంటూ వెనుదిరిగి తన రూమ్‌వైపు సాగిపోతున్న సంస్కారవంతుడైన ఆ సుందర పురుషుడిని మనసులో మెచ్చుకోకుండా వుండలేకపోయింది ఇందు....అతను కనుమరుగు కాగానే తలుపుమూసి బెడ్‌పై పడిపోయింది.

(ఇంకావుంది)

## SRI RANGANATHA TEMPLE

Sri Ranganatha Seva Samithi
(Regd. Non-Profit, Tax Exempt Organization)
P.O.Box 120, Pomona, NY 10970
(914) 354-1687

Offering our whole-hearted prostrations at the lotus feet of Srimad Alagiya Singar, the 44th Jeer of Sri Ahobila Mutt of the Sri Ramanuja-Vedanta Desika Visistadvaita Satsampradaya, Sri Ranganatha Seva Samithi invites you for the following Satsangs:

Sri Kulasekhara Alwar's Janma Nakshatram on 3/10/90. 8 AM - 12 PM. Venkat Kanumalla's Place: (914) 354-1687.

Srimannarayana Kalyana Utsavam on 3/31/90 Dr. Narayana's Place (914) 591-6234.

Sri Rama Navami Celebrations on 4/7/90.

Sri Andal Kalyana Utsavam (Panguni Uttaram) on 4/8/90.

All Poojas are done in the Pancharatra Agama Way. All Abhishekams are done to the chantings of Pancha Suktas.

# "ప్రమోదూత" సంవత్సర గోచార ఫలములు, రాజపూజ్యావమానములు, రాహుగుళికకాలములు:

| రాహుకాలము | గుళికకాలము |
|---|---|
| ఆ సా 4-30-6-0 | ప॥ 1-30-3-0 |
| సో ఉ 7-30-9-0 | ప॥ 12-0-1-30 |
| మం మ 3-0-4-30 | ప॥ 10-30-12-0 |
| బు ప 12-0-1-30 | ప॥ 9-0-10-30 |
| గు మ 1-30-3-0 | ఉ॥ 7-30-9-0 |
| శు ప 10-30-12-0 | ఉ॥ 6-0-7-30 |
| శ ప 9-0-10-30 | ప॥ 3-0-4-30 |

## మేషాది ద్వాదశ జన్మ (నామ) రాశులకు గోచార ఫలితములు

### రాశి ఫలితములు

జన్మ నక్షత్రము, జన్మరాశిని, నామ నక్షత్రము, నామరాశినిగాని గ్రహించి ఫలితములు చూచుకొనవలెను. నామనక్షత్రమును గ్రహించుటకు నామాక్షరములు. నక్షత్ర పాదములకు ఇవ్వబడినవి. ఇవ్వబడని అక్షరములకు గుణింత అక్షరముల మూలమును గ్రహించి చూచుకొనవలెను. ఉదాహరణ-"ఇందిర" అనునది కృత్తికా నక్షత్ర 2-వ పాదము. దీనినే "ఈశ్వరి" అను పేరునకుకూడా గ్రహించవలెను.

యే రాశివారికైనను రవి, కుజ, శని, రాహు, కేతువులు 9, 6, 11 స్థానములలో వున్న శుభులు. చంద్రుడు 1, 3, 6, 7, 10, 11 స్థానములలో శుభుడు. బుధుడు 2, 6, 7, 8, 10, 11 స్థానములలో శుభుడు. గురువు 2, 5, 7, 9, 10, 11 స్థానములలో శుభుడు. శుక్రుడు 1 నుంచి 5, 8 నుంచి 10, 12 స్థానములలో శుభుడు. ఆయాయి గ్రహములకు ఈ చెప్పబడిన స్థానములుగాక మిగిలినవి అశుభ స్థానములుగా గ్రహించవలెను. శుభస్థానములో మంచి ఫలితము. అశుభస్థానములో చెడుఫలితము జరుగును.

యే రాశివారికైననూ శనిస్థానము రెండున్నర సంవత్సరములకు మార్పుచెందును. రాహుకేతువులు ఒకటిన్నర సం॥ల 25 రోజులకు గురువు 1 సంవత్సరమునకు, కుజుడు సుమారు 58 రోజులకు, రవి ప్రతినెల బుధుడు 29 రోజులకు, శుక్రుడు సుమారు 28 రోజులకు, చంద్రుడు రెండున్నర రోజులకు మారును.

రాశ్యధిపతికి జరుగుచున్న సంవత్సరాధిపతికి మిత్రత్వ శతృత్వ అధిమిత్ర అధిక తృత్వ సమత్వములనుబట్టి ఆ సంవత్సరము యేవిధముగా నుండునో ప్రతివారు చూచుకొనవలెను. సంవత్సరాధిపతి ప్రతి నక్షత్రమును నకు మార్పు కలిగియుండును. సంవత్సర ఫలిత, కందాయఫలిత ఆదాయ వ్యయములు, రాజ పూజ్యా-అవమానములు, రోగా-ఆరోగ్యములు, పుణ్య పాపములు, లాభా-అలాభములు గ్రహించుకొనవలెను.

### మేషరాశి వారికి

| | | | |
|---|---|---|---|
| చూ1, చె2, చో3, ల4 అశ్వని. | లీ1, లు2, లే3, లో4 భరణి | | అ1 కృత్తికా. |
| కందాయము | 1-1-1 | 4-2-4 | 7-0-2 |
| సంవత్సర ఫలము | యుద్ధం | భూషణం | రోగం |
| ఈ సంవత్సర అధిపతి | రవి | శుక్రః | బుధః |

మేషము చరము. రాశ్యధిపతి కుజుడు, పురుషుడు, క్రూరుడు.

పూజ్యం 4, అవమానం 8, ఆదాయం 8, వ్యయం 14.

ఈ రాశివారలకు ఈ సంవత్సరము గురుబలము తక్కువ. శని భాగ్యస్థానమున సువర్ణమూర్తి అయి జూన్ 20 నుంచి భాగ్యాభివృద్ధిని ఇచ్చును. కుజుడు జూలై 5 వరకు లాభమును, ఆరోగ్యమునిచ్చును. జూలైనుంచి ఈ సంవత్సరాంతము వరకు ఆరోగ్యభంగము, ధననష్టము చేయును. కుజ శాంతి తప్పక చేసుకొనవలెను. కందులు దానమివ్వవలెను. ఆరోగ్యము కలుగును. రాహుకేతువులు కూడా అశాంతినిచ్చును. వారికి కూడా శాంతి చేసుకొనుట మంచిది మినుములు దానమివ్వవలెను. రవి సెప్టెంబర్‌లో రజితమూర్తి అయి సౌఖ్యమునిచ్చును. డిశెంబర్‌లో రవి లోహమూర్తి అయినప్పటికి భాగ్యస్థానమున వుండుటచే శుభమునిచ్చును, బుధ, శుక్రులు శుభులగుటచే వ్యాపారలాభము. వినాసవస్తు సేకరణ వగైరా శుభ ఫలితములు కలుగును. కృత్తికా నక్షత్రమువారికి మనస్పర్థలు, ఆరోగ్య భంగము కలుగును.

### వృషభరాశి వారికి

| | | | |
|---|---|---|---|
| ఇ2, ఉ3, ఏ4, కృత్తికా. | ఓ1, వ2, వి3, వు 4. రోహిణి. | | వే1, వో2, మృగశిరా. |
| కందాయము | 7-0-2 | 2-1-0 | 5-2-3 |
| సంవత్సరఫలం | రోగము | ఆయుష్యం | అర్థలాభం |
| ఈ సంవత్సరాధిపతి | బుధుడు | చంద్రుడు | శని |

వృషభము స్థిరము. రాశ్యధిపతి శుక్రుడు, స్త్రీ గ్రహము సౌమ్యుడు

పూజ్యతా 0, అవమానం 6, ఆదాయం 2, వ్యయం 8.

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు సువర్ణమూర్తి అయి సౌఖ్యమును అభివృద్ధిని ఇచ్చును. గురుబలము బాగున్నను, శనిబలము బాగుండ లేదు. లోహ, తామ్ర మూర్తిత్వములు సంభవించినవి, జూన్ 20 నుంచి డిశెంబర్ 14 వరకు, శని శాంతి తప్పక చేసుకొనవలెను. వ్యవహారములలో చిక్కులు సంభవించును. రోహిణి నక్షత్ర జాతకులకు శత్రుభావము లేర్పడును. రాహు, కేతువులు సువర్ణమూర్తులగుటచే భాగ్యాభివృద్ధి కలుగును. కుజుడు లోహమూర్తి అయినప్పటికి భాగ్యస్థితిచే ధనలాభము కలుగును. జూలై 5 నుంచి కుజశాంతి చేసిన దుబారా ఖర్చు తగ్గి, ఆరోగ్యము చేకూరును. అక్టోబర్ 1 నుంచి వ్యాపారాదులలో లాభము కలుగును. కుటుంబ సౌఖ్యము కలుగును.

### మిథునరాశి వారికి

| | | | |
|---|---|---|---|
| క3, కృ, క4 మృగశిర. | కు1, ఖం2, జ. జ్ఞ 3, ఛ4 ఆరుద్రా. | | కే1, కో2, హ3 పునర్వసు. |
| కందాయము | 5-2-3 | 0-0-1 | 3-1-4 |
| సం॥ఫలం | అర్థలాభం | మనస్తాపం | రాజపూజ్యం |
| ఈ స॥అధిపతి | శని | గురుడు | కుజుడు |

మిథునం ద్విస్వభావము. రాశ్యధిపతి బుధుడు. సౌమ్యుడు నపుంసకుడు.

పూజ్యతా 3, అవమానం 6, ఆదాయం 5, వ్యయం 5.

ఈ రాశివారలకు జూలై 20 నుంచి గురువుకు సువర్ణ మూర్తిత్వము సంభవించి విశేష సౌఖ్యమును ధనలాభమునిచ్చును. కుజబలము బాగున్నది. ఈ సంవత్సరమంతయు సువర్ణరజితమూర్తిత్వములు మాత్రమే వచ్చినవి. భూలాభము, పరీక్షా విజయముకలుగును. జూన్ 20 వరకు శని బలము బాగుండలేదు. అందుచే కొన్ని సమస్యలు ఏర్పడి చిక్కులుగా తోచినను ఆ పిమ్మట సప్తమాష్టమ స్థానములలో సువర్ణమూర్తిత్వముచే శుభము చేకూరును. రాహుకేతుబలము తక్కువ తామ్రమూర్తిత్వము వచ్చినది. రాహువుకు శాంతిచే యే ఇబ్బంది కలుగదు. శుక్ర బుధులకు, సంవత్సరాంతములో సువర్ణమూర్తిత్వం యేర్పడి మిత్రుల సహకారముతో ముఖ్యమైన పనులు నెరవేరును. ఆరుద్రా నక్షత్ర జాతకులు తగాదాలు రాకుండగా జాగ్రత్తవహించవలెను.

### కర్కాటకరాశి వారికి

| | | | |
|---|---|---|---|
| హి4, పున. | హు1, హే2, హూ, 3 హో, డ4, పుష్య. | | డి1, డు2, డె3, డో4 ఆశ్రే |
| కందాయఫలం | 3-1-1 | 6-2-2 | 1-0-0 |
| సం॥ఫలము | రాజపూజ్యం | యుద్ధం | భూషణం |
| ఈ స॥రాధిపతి | కుజుడు | రవి | శుక్రుడు |

కర్కాటకము చరము. రాశ్యధిపతి చంద్రుడు. సౌమ్యుడు స్త్రీ గ్రహము.

పూజ్యతా 6, అవమానం 6, ఆదాయం 14, వ్యయం 2.

ఈ రాశివారలకు గురువుకు జూలై 20 నుంచి లోహమూర్తిత్వము సంభవించినది అనారోగ్యము కలుగును. శాంతి చేసుకొనవలెను. జూన్ 20 నుంచి శని తామ్రమూర్తి అయి 6 వ స్థానమున వుండుటచే కొంత శుభము నిచ్చును. రాహు, కేతువులు రజితమూర్తులగుట మంచిది అనారోగ్యము నుంచి కాపాడుదురు. ఆగష్టు 19 నుంచి కుజునికి లాభస్థానమున సువర్ణమూర్తిత్వము వచ్చి సంవత్సరాంతము వుండుటచే విశేషలాభమునిచ్చును. పరీక్షా విజయము విద్యాలాభము, భూప్రాప్తి కలుగును. మే నెలలో రవికి సువర్ణమూర్తిత్వము వచ్చి లాభస్థానము పొందుటచే విశేష లాభములు కలుగును. డిశెంబర్ 16 నుంచి సౌఖ్యము కలుగును. బుధ, శుక్రుల శుభస్థితిచే మనోనిర్మలత యేర్పడి మంచి పనులు చేయుదురు.

### సింహరాశి వారికి

| | | | |
|---|---|---|---|
| మ1, మి2, ము3, మే4, మఘ. | మొ1, ట2, టి3, టు4 పుబ్బ. | | టే ఉత్తర. |
| కందాయము | 4-1-3 | 7-2-1 | 2-0-4 |
| సంవత్సరఫలం | రోగం | ఆయుష్యం | అర్థలాభం |
| ఈ సంవత్సరాధిపతి | బుధుడు | చంద్రుడు | శని |

సింహం స్థిరం. రాశ్యధిపతి సూర్యుడు. క్రూరుడు. పురుషుడు.

పూజ్యతా 2, అవమానం 2, ఆదాయం 2, వ్యయం 14.

ఈ రాశివారలకు గురువు తామ్రమూర్తి అయిననూ లాభస్థానస్థితిచే శుభము నిచ్చును. జూలై 20 నుంచి ద్వాదశ స్థానగతుడైననూ సువర్ణమూర్తి అగుటచే చెడుచేయడు. సంవత్సరారంభ సంవత్సరాంతములలో శనికి 6 వ స్థానమున రజిత, లోహమూర్తిత్వము సంభవించుటచే శుభమునిచ్చును. కేతువుకు వ్యయస్థానమున లోహమూర్తిత్వం వచ్చుటచే కేతు శాంతి చేసుకొనవలెను. రాహువు ష్టమస్థానము లోహమూర్తి అయి ఉద్యోగాధిక్యత నిచ్చును. మే 22 నుంచి కుజునికి శాంతిచేసిన అన్ని పనులు అడ్డంకులు లేక జరుగును. ఆగష్టు 19 నుంచి రాజ్యస్థానమున కుజునికి లోహమూర్తిత్వం వచ్చినది శాంతిచే ఉద్యోగములో సౌఖ్యం జరుగును. సెప్టెంబర్ 2 నుంచి శుక్రునికి సువర్ణమూర్తిత్వం వచ్చుటచే శుభము జరుగును. మార్చి 13 నుంచి విశేష లాభము కలుగును. ఉత్తర నక్షత్ర జాతకులు శతృబాధలేకుండగా జాగ్రత్త వహించవలెను.

### కన్యారాశి వారికి

| | | | |
|---|---|---|---|
| టో2, పా3, పి4 ఉత్తర. | పూ1, షం2, ణా3, ఠ4, హస్త. | | పే1, పో2, చిత్ర. |
| కందాయము | 2-0-4 | 5-1-2 | 0-2-0 |
| సంవత్సరఫలం | అర్థలాభం | మనస్తాపం | రాజపూజ్యం |
| ఈ సంవత్సరాధిపతి | శని | గురువు | కుజుడు |

కన్యా ద్విస్వభావము. రాశ్యధిపతి బుధుడు. సౌమ్యుడు. నపుంసకుడు.

పూజ్యతా 5, అవమానం 2, ఆదాయం 5, వ్యయం 5

ఈ రాశివారలకు గురుబలము బాగున్నది రాజ్య, లాభస్థానములలో రజిత, తామ్రమూర్తిత్వము వచ్చినది. ఉద్యోగలాభము, ఆరోగ్యము, విద్యాలాభము కలుగును. ఆగష్టు 19 నుంచి కుజుడు భాగ్యమున సువర్ణమూర్తి అగుటచే భూలాభము మనోవికాస ఏర్పడును. శనికి లోహ తామ్రమూర్తిత్వములు వచ్చినవి. ప్రతి పనికి విఘ్నము సూచితమగును. శని శాంతి తప్పక చేసుకొనిన పైచెప్పబడిన ఫలితములు పొందు అవకాశ మేర్పడును. కేతువు లాభములో తామ్రమూర్తి అగుటచే దైవచింతన, అధికార ప్రాపకము కలుగును. అక్టోబర్ 17 నుంచి రవికి సువర్ణమూర్తిత్వము వచ్చి శుభము నిచ్చును. బుధ, శుక్రులు నవంబర్ నుంచి సువర్ణమూర్తులై విశేష . సౌఖ్యము నిచ్చెదరు.

## తులారాశి వారికి

ర3,రి4,త్రి, చిత్తా.రు1,హ్రూ రే2,రో3,త్రా,త4 స్వాతి. తి1,తు2, తే3 విశా

| | | | |
|---|---|---|---|
| కందాయము | 0-2-0 | 3-0-3 | 6-1-1 |
| సంవత్సరఫలము | రాజపూజ్యం | యుద్ధం | భూషణము |
| ఈ సం॥రాధిపతి | కుజుడు | రవి | శుక్రుడు |

**పూజ్యతా 1, అవమానం 5, ఆదాయం 2, వ్యయం 8.**

తులా, చరము. రాశ్యధిపతి శుక్రుడు. సౌమ్యుడు. స్త్రీగ్రహము.

ఈ రాశివారలకు, మార్చి, సెప్టెంబర్, నవంబర్ లలో రవికి సువర్ణమూర్తిత్వము వచ్చి లాభము నిచ్చును. గురువు భాగ్యమున లోహమూర్తి అయిననూ స్థితియొక్క శుభత్వముచే శుభము నిచ్చును. జూలైనుంచి రాజ్యమున రజితమూర్తి అధికార ప్రాపకము విద్యావిజయము ఆరోగ్యము కలుగును. శని సామాన్యుడు. రాహుకేతులు సువర్ణమూర్తు లగుటచే యేస్థానమైనను సుఖమునిచ్చెదరు. స్వాతీనక్షత్ర జాతకులు శత్రుభావములు రాకుండగా జాగ్రత్త వహించవలెను. మార్చి, జనవరి, జూలైలలో బుధునికి సువర్ణమూర్తిత్వము వచ్చి వ్యాపారము బాగుగా జరుగును. జూలై, అక్టోబర్, ఫిబ్రవరిలలో శుక్రునికి సువర్ణమూర్తిత్వము వచ్చి కుటుంబ సౌఖ్యము కలుగును.

## వృశ్చికరాశి వారికి

తో4 విశాఖ. న1,ని2,నూ3,నె4, అనూ నో1,య2,యి3,యు4, జ్యేష్ఠ

| | | | |
|---|---|---|---|
| కందాయము | 6-1-1 | 1-2-4 | 4-0-2 |
| సంవత్సరఫలము | భూషణం | రోగం | ఆయుష్యం |
| ఈ సం॥రాధిపతి | శుక్రుడు | బుధుడు | చంద్రుడు |

వృశ్చికము. స్థిరము. రాశ్యధిపతి కుజుడు. క్రూరుడు. పురుషుడు.

పూజ్యతా 4, అవమానం 5, ఆదాయం 8, వ్యయం 14.

ఈ రాశివారలకు శనికి ఈ సంవత్సరమంతయు రజత, సువర్ణమూర్తిత్వము వచ్చినది స్థానరీత్యా అంత శుభదాయకుడు కాకపోయిననూ మూర్తిత్వరీత్యా శుభమును సౌఖ్యమును శక్తిని ఇచ్చును. గురువు జూలై 20 నుంచి లోహమూర్తిత్వము పొందుటచే స్థానరీత్యా భాగ్యమున కొంత లాభము నిచ్చును. రాహుకేతువులు రజితమూర్తులైరి. భాగ్యాభివృద్ధి కీర్తిని ఇచ్చును. కుజుడు ఏప్రిల్ 17 నుంచి మే 22 వరకు లోహమూర్తి అయి ఉష్ణాధిక్యము, జ్వరాది బాధలు కలుగచేయును. శాంతి చేసుకొనుట మంచిది. రవికి ఏప్రిల్, జూలైలలో సువర్ణమూర్తిత్వము వచ్చుట శత్రునివారణ భాగ్యాభివృద్ధి, శుభకార్యముల నిచ్చును. జూన్, నవంబర్, జనవరిలలో బుధ శుక్రులు సువర్ణమూర్తులైరి. విలాస వస్తు సేకరణ వ్యాపారలాభము అనూరాధానక్షత్ర జాతకులకు రాశ్యధిపతి కుజుడు ఈ సంవత్సరాధిపతి బుధుడు, కుజ, బుధులకు శత్రుత్వము వుండుటచే శత్రుబాధలు కలుగవచ్చు బుధశాంతిచే నివారణ కలిగి సుఖపడును.

## ధనూరాశి వారికి

యే1, యో2, బా3, బి4, మూల. బు1, ధ2, ఫై,ఢ4 పూ-షా. బే1 ఉ-షా

| | | | |
|---|---|---|---|
| కందాయము | 7-1-0 | 2-2-3 | 3-0-1 |
| సంవత్సరఫలము | అర్థలాభము | మనస్తాపము | రాజపూజ్యం |
| ఈ సంవత్సరాధిపతి | శని | గురువు | కుజుడు |

ధనుస్సు. ద్విస్వభావము. రాశ్యధిపతి. గురువు. పురుషుడు. సౌమ్యుడు.

పూజ్యతా 0, అవమానం 1, ఆదాయం 11, వయ్యం 5.

ఈ రాశివారలకు రాశ్యధిపతి గురువుకు జూలై 20 వరకు సప్తమమున సువర్ణమూర్తిత్వము వచ్చినది. పట్టినదల్లా బంగారమనునట్లు యేపనిచేసినను కలిసివచ్చును. జూలైనుంచి సంవత్సరాంతము అష్టమమున తామ్రమూర్తి అగుటచే అసౌఖ్యము నిచ్చును. శాంతి చేసుకొనిన సౌఖ్యము కలుగును. డిశెంబర్ 14 వరకు శనికి సువర్ణ రజతమూర్తిత్వము సంభవించుటచే మంచి కలుగును. డిశెంబర్ 14 నుంచి ద్వితీయమున లోహమూర్తి అగుటచే ధననష్టము చేయును. శాంతి చేయుట మంచిది. రాహు, కేతువులు లోహమూర్తులగుటచే కొన్ని చిక్కు సమస్య లేర్పడును. రాహు కేతు శాంతి అవుసరము. జూలై 5 నుంచి కుజుడు లోహమూర్తి అగుటచే మనస్సు చికాకుగా వుండును. ఆగష్టు 19 నుంచి షష్ఠస్థాన స్థితిచే శత్రునాశనము కలిగి విజయము చేకూరును. మే 14 నుంచి రవి బలము బాగుండి ఆరోగ్యము, ఆనందములను ఇచ్చును. సెప్టెంబర్, అక్టోబర్ లలో బుధ, శుక్ర బలముతో విశేష సౌఖ్యము కలుగును.

## మకరరాశి వారికి

భో2,జ3,జి4 ఉ-షా. జూ1, జే2, జో3, ఖ4, ఖి1,ఖు,2 ఖే3,ఖో4 శ్రవ.గ1,గి2,ధని

| | | | | |
|---|---|---|---|---|
| కందాయము | 3-0-1 | అభిజిత్తు | 0-1-4 | 3-2-2 |
| సంవత్సరఫలము | రాజపూజ్యం | యుద్ధం | భూషణం | రోగం |
| ఈసం॥రాధిపతి | కుజుడు | రవి | శుక్రుడు | బుధుడు |

మకరము చరము. రాశ్యధిపతి శని, క్రూరుడు, నపుంసకుడు.

పూజ్యతా 3, అవమానం 1, ఆదాయం 14, వ్యయం 14.

ఈ రాశివారలకు జూలై 20 నుంచి సప్తమ గురునికి సువర్ణమూర్తిత్వము వచ్చినది. అప్పటివరకు సామాన్యముగా వుండి ఆపైన విశేష సౌఖ్యము కలుగును. అన్నిపనులు నెరవేరును. డిశెంబర్ 14 నుంచి శనికి సువర్ణమూర్తిత్వము వచ్చినది. డిశెంబర్ 14 వరకు లోహమూర్తి అగుటచే శని శాంతి చేయవలెను. ఆ పిమ్మట లాభమునిచ్చును. జూలై 5 కుజునికి సువర్ణమూర్తిత్వము వచ్చి ఆగష్టు 19 వరకు వుండును. ఈ కాలములో విశేష ద్రవ్యలాభము, స్థిరాస్తి సంపాదన జరుగును. రవి, ఏప్రిల్, ఆగష్టు, డిశెంబర్, ఫిబ్రవరి నెలలో సువర్ణమూర్తి అగుటచే శుభమునిచ్చును. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు రాశ్యధిపతి శని ఈ సంవత్సరాధిపతి కుజుడు శనికి కుజుడు శత్రువగుటచే కలహములు సంభవించును. కుజశాంతి లేక, రవిశాంతిచే కలహములు సమసిపోవును. జూలై 8 నుంచి బుధునికి యుక్త స్థానమున సువర్ణమూర్తిత్వం వచ్చినది వ్యాపారము బాగుగా జరుగును. సెప్టెంబర్ 2 నుంచి శుక్రునికి యుక్తస్థానమున సువర్ణమూర్తిత్వం వచ్చి శుభము కలుగును.

## కుంభరాశి వారికి

గు3, గే4, ధని గో1 గా స2, సి3, సు4 శత సే1, సో2, ద3, పూ-భా.

| | | | |
|---|---|---|---|
| కందాయము | 3-2-2 | 6-0-0 | 1-1-3 |
| సం॥ఫలం | రోగము | ఆయుష్యం | అర్థలాభం |
| ఈసం॥అధిపతి | బుధుడు | చంద్రుడు | శని |

కుంభము స్థిరము, రాశ్యధిపతి శని, క్రూరుడు, నపుంసకుడు.

పూజ్యతా 6, అవమానము 1, ఆదాయము 14, వ్యయము 14.

ఈ రాశివారలకు డిశెంబర్ 14 వరకు శని బలము బాగున్నది. డిశెంబర్ 14 నుంచి వ్యయస్థానమున తామ్రమూర్తి అగుటచే దుబారా ఖర్చులు జరుగును. ఆరోగ్యభంగము కలుగును శాంతిచే సౌఖ్యము కలుగును. గురుబలము తక్కువ మనస్సు చికాకుగా నుండును. ఆగష్టు 19 నుంచి కుజబలము బాగుండుటచే శుభము కలుగును. రాహు కేతువులు రజితమూర్తులై శుభమునిచ్చెదరు. జూలై 16 నుంని రవి తామ్రమూర్తి అయిననూ 6వ స్థానమున వుండుటచే శత్రునాశనమును ఇచ్చును. అక్టోబర్ 1 నుంచి బుధుడు, డిశెంబర్ 7 నుంచి శుక్రుడు సువర్ణమూర్తులై విశేష లాభమును, సౌఖ్యమును ఇచ్చెదరు. గౌరవము పెరుగును ధనలాభము.

## మీనరాశి వారికి

ది4 పూ-భా. దు1,శం2,ఝ3థ4 ఉ-భా. దే1,దో2,చ3,-చి4, రేవతి

| | | | |
|---|---|---|---|
| కందాయము | 1-1-3 | 4-2-1 | 7-0-4 |
| సం॥ఫలం | అర్థలాభం | మనస్తాపం | రాజపూజ్యం |
| ఈసం॥అధిపతి | శని | బుధుడు | కుజుడు |

మీనము ద్విస్వభావము. రాశ్యధిపతి గురువు, పురుషుడు సౌమ్యుడు

పూజ్యతా 2, అవమానం 4, ఆదాయం 11, వ్యయం 5.

ఈ రాశివారలకు గురుబలము తక్కువ, మనోవ్యాకులత కలుగును. ఆరోగ్యము సామాన్యముగా నుండును. డిశెంబర్ 14 నుంచి శనికి రజితమూర్తిత్వము వచ్చి లాభము చేకూర్చును. రాహు కేతువులు సువర్ణమూర్తులైరి. విశేష లాభము సౌఖ్యము కలుగును. కుజబలము తక్కువ కుజునికి శాంతిచేసిన ఆరోగ్యము, ధనలాభము, శత్రుజయము కలుగును. ఉత్తరాభాద్ర జాతకులకు రాశ్యధిపతి గురువు, ఈ సంవత్సరాధిపతి బుధుడు, గురు, బుధులకు శత్రుత్వముచే కలహములు సంభవించును. మనస్తాపము వృద్ధిచెందును. బుధుని శాంతివలన సౌఖ్యము కలుగును. జూలై 25 నుంచి బుధునికి సువర్ణమూర్తిత్వము వచ్చుటచే అధికార ప్రాపకము వ్యాపార లాభము కలుగును. జూలై 14 ఫిబ్రవరి 17 మార్చి 13 లలో శుక్రునికి సువర్ణమూర్తిత్వము వచ్చి శాంతి, సౌఖ్య సౌభాగ్యములను కుటుంబ క్షేమమును ఇచ్చును.

### ప్రాచీన ఆధునిక కాలములు.

1 క్షణ = 30 కళలు = 4 ని॥లు = 10 విఘడియలు,

1ముహూర్తము = 12 క్షణ = 48 నిమి = 2 ఘటియలు,

1 తృటి = పద్మపత్రభేదన కాలము = 1/3240000 సెకండ్స్.

1 రేణు = 60 తృ = 1/54000 సెకండ్స్.

1 లవము = 60 రేణులు = 1/900 సెకండ్స్.

1 లీక్షక = 60 లవములు = 1/15 సెకండ్స్.

1 ప్రాణము = 60 లీక్షకలు = 4 సెకండ్స్.

"నిమ్మగడ్డ" పంచాంగము నుండి కృతజ్ఞతలతో.

శేఖరం మనసంతా అలజడితో నిండిపోయింది.

"ఎవరు? ఎవరా యువకుడు? అమృతకలశం లాంటి తన సంసార జీవితాన్ని హాలాహలంగా చేస్తున్నాడే. అనవసరపు ఆశలకి పోయి సీతని పెళ్ళిచేసుకోవడం పొరపాటు లాగుంది.

శేఖరానికి తన పెళ్ళి ఉదంతం గుర్తుకొస్తోంది.

కాలేజీ రోజుల్నుంచీ శేఖరానికి 'ఆదర్శవాది' అని పేరు. వరకట్న సమస్య గురించీ, వితంతు వివాహాల గురించీ ఉద్రేకంతో మాట్లాడుతూండేవాడు. "మనం మనుష్యులం. మానవత్వం మన విధి. పశువుల్లా బతకటం కంటే మనుషుల్లా చావటం మంచిది. స్త్రీ కూడా తోటి ప్రాణే గదా. పురుషుడికొక నీతీ, స్త్రీకొక నీతీ వుండకూడదు. ఈ ఆటవిక న్యాయం, ఈ దుష్ట వ్యవస్థ ఇంకానా? ఇకపై చెల్లదు. చెల్లదు గాక చెల్లదు. నవ భారత యువకుల్లారా నడుం కట్టి దూకండి. నవ సమాజ స్థాపనకై పోరాడండి. ఆనాడు రావణాసురుడు సీతాదేవిని ఎత్తుకెళ్ళడంలో సీతాదేవి తప్పు ఏమన్నా వున్నదా? లంకలో అసహాయస్థితిలో రావణుడు సీతపైన ఏదన్నా అఘాయిత్యం చేసినా సరే. ఆమె అంతః పవిత్రత్వారేఖా వైశద్యానికి మెచ్చి రాముడు ఆమెను ఏలుకోవాల్సింది పోయి అగ్నిప్రవేశం చేయించడం ఘోరమైన అవమానం కదూ?" అని అనేక సభల్లో విరుచుకుపడేవాడు.

ఉత్తి శేఖర కాదు "ఉపన్యాసశేఖర" అంటూండేవాళ్ళు స్నేహితులతన్ని. కొన్నాళ్ళకి శేఖరం ఉపన్యాసాన్ని శ్రద్ధగా విన్నారు భానోజీరావుగారూ, ఆయన కూతురు సీతానూ - ఒకరోజు భానోజీరావుగారు శేఖరాన్ని కలిసి పెళ్ళి ప్రస్తావన తెచ్చారు. మధ్యతరగతి నిరుద్యోగి అయిన శేఖరానికి అమాంతం మూర్ఛే అని అరవాలన్పించింది. ఆ ప్రాంతాల్లోని కొద్దిమంది గొప్పవాళ్ళల్లో భానోజీరావుగారొకరు. ఆయన ఉదారులే గాక ఆస్తిపరులు కూడా. ఆయన ఏకైక పుత్రిక సీత. ఇదివరకెప్పుడో పెళ్ళైన మర్నాడే సీతభర్త యాక్సిడెంట్‌లో మరణించాడు. ఆదర్శభావాలు గల యువకుడి కోసం భానోజీరావుగారు కొన్నేళ్ళు వెతకాల్సివచ్చింది. ఎలాగైతేనేం సీతా శేఖరాలకు పెళ్ళి జరిగిపోయింది. "ఆహా పెళ్ళికొడుకు ఎంత ఉదారహృదయుడు" అని కొంతమంది పొగిడారు. "ఇప్పుడు కట్నం తీసుకోకపోతేనేం? మామగారి తదనంతరం ఆస్తి అంతా వచ్చిపడుతుందిగా అతగాడికి. మంచి ప్లానే వేశాడు" అని మరికొందరు అనుకున్నారు.

— x — x — x —

ఒకరోజు సాయంత్రం.

ఆఫీసు నుంచి వస్తున్నాడు శేఖరం. తన యింటి సందు మలుపు తిరుగుతూనే ఆశ్చర్యంగా, అనుమానంగా నిలబడిపోయినాడు. అతని భృకుటి ముడివడింది. మొహం జేవురించింది.

కారణం —

సీత గుమ్మంలో నిలబడి ఎవరో కొత్త యువకుడిని సాగనంపుతున్నది. తర్వాత వాళ్ళే చూసుకుంటూ యింటికి చేరాడు శేఖరం. అతన్ని గురించి సీత ఏమన్నా చెబుతుందేమోనని ఎదురుచూశాడు. కానీ ఆమె ఏమీ చెప్పలేదు. చూడబోతే ఇదేదో చాలా మాటు వ్యవహారంలా వుందే నని కటకట పడ్డాడు. సీత నిద్రపోయాక మెల్లిగా లేచి ప్రక్క గదిలో కెళ్ళి అలమారా వెతకటం మొదలెట్టాడు, ఉత్తరాలు, డైరీలు, ఫోటోలు లాంటి ఋజువులేం దొరకలేదు గానీ డబ్బు మాత్రం ఐదారు వందలు తక్కువగా వుంది.

పెళ్ళికి ముందు లోపాయికారీగా చాలా వివరాలు సేకరించాకగానీ వితంతువైన సీతని పెళ్ళాడలేదు శేఖరం - ఆమె శీలవంతురాలన్న దని రూఢీ చేసుకుని, ఆస్తిపరుడు కూడా కావడంవల్ల ఒక దెబ్బకు రెండు పిట్టలని సంబరపడిపోయాడు. అలాగే సంఘంలో అతని పరపతి పెరిగింది కూడా.

కానీ యిదేమిటీ వాళ్ళ? ఆ యువకుడెవరు? ఎన్నాళ్ళనుంచీ ఈ భాగోతం అని తనలో తనే మథనపడ్డాడు. తర్వాత ఇంకో నెల రోజులు గడిచినై. ఈలోపల యింటికెవరూ వచ్చినట్లు లేదు.

"అమ్మయ్య! సీత మంచిదే పాపం. అనవసరంగా భయపడ్డాను. ఆ అబ్బాయి ఎవరో తెలిసినవాడై వుంటాడు" అని కాస్త విశాల హృదయం ఎరువు తెచ్చుకుని వూరట చెందాడో లేదో మళ్ళీ ఉపద్రవం. . . .

ఆరోజు —

"సీతా, సీతా, ఏం చేస్తున్నావోయ్! త్వరగా రెడీ అవ్వాలి మరి పిక్చర్‌కెళ్దాం." అంటూ హడావిడిగా వచ్చాడు శేఖరం ఆఫీసు నుంచి ముందుగా బయల్దేరి —

సీతా, మరొక తనూ, మరొక తనే మిటి - అతనే, ఆరోజు కనబడిన యువకుడే గదిలోంచి బయటకొచ్చాడు గాభరాగా. క్షణం పాటు వాళ్ళిద్దరి మొహాలూ వెలవెలపోయినాయి. వెంటనే సీత తేరుకుంది.

"ఇతను మధు. ఈయన మావారు" అని పరిచయం చేసింది. విడవలేక నవ్వుతూ "హలో" అంటూ తల ఎగరేశాడు శేఖరం. మధు శేఖరానికి నమస్కారం చేసి చకచకా వెళ్ళిపోయినాడు. శేఖరం కళ్ళు అగ్నిసిప్పలై పోయినై.

"చెప్పవే! ఎవడువాడు? వాడితో నీకెప్పట్నుంచీ సంబంధం?" అని అరిచాడు.

"ఆ అబ్బాయి నాకు మరిదిగా నాకు మొదటి పెళ్ళైన రోజు నుంచీ సంబంధం." నిబ్బరంగా చెప్పింది సీత.

"ఆఁ"

"ఔను. నా మొదటి భర్తది చాలా బీదకుటుంబం. ఆయనొక్కడూ కష్టపడి చదువుకుని మంచి ఉద్యోగంలో చేరారుట. మిగిలిన తమ్ముళ్ళనీ, చెల్లెళ్ళనీ చదివించటానికి సహాయం చెయ్యమని పెళ్ళిచూపుల రోజునుంచే అడిగారు. సమాజ సర్వైన ఆ మనిషి అభ్యర్థనను ఎన్నటికీ తోసిపుచ్చలేను. ఆయనేమన్నా పట్టుబట్టలు కావాలన్నారా? వెండి పానకం బిందెలు కావాలన్నారా? కట్నకానుకల మాటైనా ఎత్తారా? లేదే! ఈ ఒక్క సహాయమూ, అదీ తప్పనిసరై అడిగారు. ఇంతకీ పెళ్ళైన వెంటనే యాక్సిడెంట్‌లో ఆయన మరణించిన సంగతి తెలుసు గదా! అంతే, ఆ కుటుంబానికున్న ఒక్క గట్టి ఆధారం కూలిపోయింది. ఆ షాక్‌తో తండ్రికి పక్షవాతం వచ్చింది. ఇతను "మధు" అంటే పెద్ద మరిది. మెడిసిన్ ఫైనలియర్‌కి వచ్చాడు. ఈ ఒక్క సంవత్సరం కూడా ఈ పిల్లాడి చదువుకు సహాయం చేశానంటే కొంతవరకైనా నా మాట నిలబెట్టుకున్నట్లూ అవుతుంది. కూలిపోతున్న ఆ కుటుంబానికి ఒక గట్టి స్తంభం పాతిపెట్టి నిలబెట్టినట్లూ అవుతుంది. శాస్త్రాలలో చెబుతారే - ఒక కొత్త దేవాలయాన్ని కట్టించేకన్నా పాడైపోతున్న పాత దేవాలయాన్ని బాగుచేయిస్తే ఎక్కువ పుణ్యం వస్తుంది అని. నేను పుణ్యం కోసం చేశానని మటుకు అనుకోకండి. నాకొక తమ్ముడుంటూ వుంటే ఈ మాత్రం ఉపకారం చేసుకోమూ? పోనీ మీ తమ్ముడికి చెయ్యమూ! మానవమాత్రులెవరికైనా ఒక తెలివైన విద్యార్థి చదువుకే వస్తుందా

# TELUGU FOUNDATION OF TANA

6 Partridge Hill Road • Dover, MA 02030

**ANNOUNCEMENT OF TWO SCHOLARSHIPS BY TANA FOUNDATION**

Deadline: May 15th, 1990.

The Board of Trustees of Telugu Foundation of TANA are pleased to announce the establishment of two annual merit scholarship awards of $1,000.00 each to eligible high school seniors. The 1990 scholarships shall be awarded at the TANA Youth Conference to be held at St.Louis, MO during the first week of July, 1990.

Eligibility criteria and guidelines to be followed are similar to those used for the National Merit Scholarship Awards.

Additional criteria of demonstrated service to the Telugu ethnic community or propagation of cultural heritage and financial need may also be considered if and when necessary.

Interested students or others may send nominations by contacting your local Telugu Organization's President or one of the following persons: Dr. Ram Nunna, (508) 785-2164 for those living east of Missisippi; Dr. Ramarao Kaza, (314) 822-4417 for those living west of Missisippi; Dr. Jagan Lingamaneni, (708) 747-3342, Chairperson of Scholarship Committee; Dr. K.V. Rao, (718) 886-4647.

Sd/- K.V.Rao
Secretary, TANA Foundation.

TELUGU FOUNDATION OF TANA · TELUGU ASSOCIATION OF NORTH AMERICA

హిమాలయం - పి. శైలజం — ముగింపు.

సహాయం చేస్తారని నా నమ్మకం. మీరు తరచుగా ఉపన్యాసాల్లో చెబుతుంటారే. ఇల్లా మనం మనుషులమైతిమి. రాక్షసులమో, దేవతలమో కాదు కదా. చిన్న నా పొట్టకు శ్రీరామ రక్ష అనుకుంటే ఎల్లా? మనం మదర్ థెరెసా లాంటి వాళ్ళం కాకపోయినా మనసున్న మనుషులమైనా కావాలి కదండీ.

ఇంకో విషయం —
భర్తగా మిమ్మల్ని మనస్సాక్షిగా గౌరవిస్తున్నాను. భాగ్యుడికి చెల్లెలా మధుని ఆదరిస్తున్నాను. పైగా యీ ఉద్యోగం మా నాన్నగారిచ్చిందే నాకు. సమయం వచ్చింది గనుక ఇంకో మాట కూడా చెప్తున్నాను. మీ తీపి తీపి ఉపన్యాసాలు విని మిమ్మల్ని మెచ్చి పెళ్ళి చేసుకున్నాను. ~~పెళ్ళయ్యాక మీ స్వభావం గమనించి~~
పెళ్ళయ్యాక మీ స్వభావం గమనించి కలత చెందినాను. మధు సంగతి మీకే తెలుసండీ — ఏమైనా యిప్పటి వరకైనా నేను నమ్మిన ధర్మం నిండు మనస్సుతో ఆచరించడానికి ముందుకు వెనుకాడను. సరే — మీ ఉద్దేశ్యమేమిటో చెప్పండి." ఉన్నది నిష్ఠురంగా, నిజాయితీగా, సూటిగా సీత.
తలెత్తుకోలేక ఇబ్బంది పడ్డాడు శేఖరం. సీత హిమాలయంలా ఎదురుగా తను ఆమె పాదాల దగ్గర పిపీలికంలా కృంగిపోయాడనిపించింది.
అతికష్టం మీద తన మనస్సులోని భావాలను అణచుకుంటూ పకపకా నవ్వేశాడు శేఖరం.
"బాప్రే! ఈ అమ్మాయి ఎవరు? ఇన్ని రోజులు ఎక్కడ దాగుందో — ఎంత చెప్పుకొచ్చావు సీతా! ఆహా నీ ఉపన్యాసం ముందు నా ఉపన్యాసం ఏపాటి? పోనీ గానీ కాస్త కాఫీ దానం చేసుకోలేవా నీ భర్తకి పాపం" అంటూ నవ్వుతూ కూర్చున్నాడు కూడా — వేరే దారి లేక —

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## తెలుగు కళాసమితి, న్యూజెర్సీ

సంయుక్త ఆధ్వర్యంలో

## చిన్న కథలు- వ్యంగ్య చిత్రాల పోటీ

## 5,400 రూపాయిల బహుమతులు

క్రిందటి సంవత్సరం నిర్వహించినట్లుగానే ఈ ఏడాది కూడా అమెరికాలోని తెలుగు వారు [illegible] సచిత్ర వార పత్రిక ద్వారా చిన్న కథ, కార్టూన్ విభాగాల్లో పోటీలు నిర్వహించ తలపెట్టారు.

### కథలు

ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన కథలకు వరుసగా రు. 1000, రు. 700, రు. 400 బహుమతులుగా వుంటాయి. ఇవి కాక ఒక్కొక్క కథకు రు. 300 బహుమతి చొప్పున ఆరు కథలను, రు. 150 బహుమతి చొప్పున ఆరు కథలను సాధారణ ప్రచురణకు ఎంపిక చేస్తాము.

### నిబంధనలు

తెలుగు వారి జీవిత చిత్రణ లక్ష్యంగా మీరువంపే కథలు అమెరికాలోని ఆంధ్రులకు అర్థమయ్యేలా మంచి శైలిలో, సరళమైన భాషలో వుండాలి.

* ప్రాతిలో కథ మూడున్నర అరఠావులు మించరాదు.
* అనువాద కథలు, అనుకరిస్తూ చేసిన రచనలు స్వీకరించడం జరుగదు కనుక — రచయితలు తమ రచన(లు) అనువాదం, అనుసరణ కాదని స్పష్టంగా పేర్కొంటూ ప్రత్యేకంగా జతపరచాలి.
* ఒకరు ఎన్ని రచనలైనా పంపవచ్చు.
* కలం పేరు అచ్చులో వినియోగించేందుకు మాత్రమే పరిమితం. రచనతో పాటు పూర్తి చిరునామా విధిగా వుండాలి.
* ప్రచురణకు అంగీకరించని రచనలను తిప్పి పంపడం సాధ్యపడదు కనుక, స్టాంపులు అంటించిన కవర్లు జత చెయ్యనవసరం లేదు.
* బహుమతి రచనల గురించి, సాధారణ ప్రచురణల గురించి తుది నిర్ణయం సంపాదక వర్గానిదే.
* బహుమతి పొందిన కథలు, సాధారణ ప్రచురణకు ఎంపిక కథలు ముందుగా ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో అచ్చయి, ఆ తరువాత న్యూజెర్సీ తెలుగు కళాసమితి వారి మాస పత్రిక 'తెలుగు జ్యోతి'లో పునర్ముద్రణ చొప్పున ప్రచురితమౌతాయి. కార్టూన్ల ప్రచురణను కూడా యిదే పద్ధతిని అనుసరిస్తాము.
* ఎంపికైన రచనలకు, బహుమతి కథలకు, బహుమతిపొందిన కార్టూన్లకు పారితోషికం అందజేస్తున్నది న్యూజెర్సీ తెలుగు కళాసమితి

### కార్టూన్ విభాగం

* 'క్యాప్షన్' లేని కార్టూన్లకు ప్రాధాన్యత వుంటుంది.
* ఒక్కొక్క కార్టూన్‌కు రు. 75 బహుమతి చొప్పున ఈ పోటీలో మొత్తం 8 కార్టూన్లను ఎంపిక చేస్తాము.

కథలు కార్టూన్లకు గడువు తేదీమార్చి 5

—ఎడిటర్

చిరునామా: తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారి కథల పోటీ
ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక, పోస్ట్ బాక్స్ నెం 712, లబ్బీపేట, విజయవాడ— 520 010.

సభ్యులకు విజ్ఞప్తి: ప్రతి సంవత్సరము లాగే ఈ యేడాది కూడా పైన పేర్కొన్న విధంగా చిన్న కథల పోటీ ఏర్పాటు చేస్తున్నాము. ఇందుకుగాను $450.00 ఖర్చవుతుంది. ఈ ద్రవ్య సేకరణకు మీ సహాయము కావాలి. మీ మీ చందాలను పంపించండి. ప్రతి పదార్థి ప్రత్యేకంగా ఏర్పడి కార్యక్రమాలను నిర్వహించవలసి ద్రవ్యము సమకూర్చే వారికి ఈ కథల పోటీకి sponsor చేస్తున్నట్టు చెప్పగలము. కృతజ్ఞతలతో

[illegible]

# ఎండుమాంసం

కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

"చెప్పరా! చెప్పు" అంటూ నాయరు పిల్లవాణ్ణి గొడ్డును బాదినట్టు బాదుతున్నాడు. ఆ పసివాడు నిస్సహాయంగా చేతులు అడ్డం పెట్టుకొని దెబ్బలు తగలకుండా వుండేందుకు విఫలయత్నం చేస్తున్నాడు. నామనస్సు వికలమయింది. ఆ దృశ్యం నా 'మూడ్'ను పూరిగా పాడు చేసింది. తెల్లవారు ఝామున నాయరు హోటల్‌కు వెళ్ళి టీ తాగితే తప్ప నాకు మూడ్ రాదు. ఆ సమయంలో అతని హోటల్ తప్పమరి ఎవరిదీ తెరచి వుండదు. రాత్రి ఆలశ్యంగా మూసేదీ, మర్నాడు పెందరాళే తెరిచేది ఆ సెంటర్‌లో నాయరు ఒక్కడే. నాయరు నిశాచరుడేమోనని అప్పుడప్పుడు అనుకుంటూంటాను. అలా అనుకోవటం ఇంత కాలం అన్యాయమేమో కానీ ఇప్పుడు ఈ దృశ్యం చూసిన మీదట నేను అలా తలంచటం సబబే అనిపిస్తోంది.

"ఎందుకు నాయరూ! వాణ్ణి అలా బాదుతావ్!" నాయరుతో నాకున్న పరిచయాన్ని పురస్కరించుకొని వాడి గొడవలో తల దూర్చాను.

ఆ మాత్రం స్వతంత్రం నాకుంది. నాయరు ఈ వూరొచ్చి ముప్పై సంవత్సరాలు పైగానే అయింది. ఒక్క పేరులో తప్ప మిగతా అన్ని విషయాల్లో నాయరు తెలుగు వాడే. తెలుగు మాట్లాడటమే కాదు, తెలుగు పేపరు చదవటం, తెలుగు రాజకీయాలు చర్చించటం, తెలుగు ఓటు వేయటం కద్దు. ఈ వూరు వచ్చిన కొత్తల్లో ఎక్కడా పనులు దొరకనప్పుడు నేను అంతో యింతో సాయపడ్డాను. అది అతడు ఎంత వరకు గుర్తుంచుకున్నాడో నాకు తెలియదు కాని నేను మాత్రం మర్చిపోలేదు. అందుకే అన్నట్టు అతని హోటల్‌కు క్రమం తప్పకుండా వెళుతూ వుంటాను.

నా హెచ్చరిక నాయర్ వినిపించుకున్నట్టు లేదు, వినపడక కాదు, అర్థం కాక అంతకన్నా కాదు—ఆ క్షణంలో నా మాటలు పట్టించుకోవటం కంటే తన కోపం చల్లార్చుకోవటమే ముఖ్యమని అతని భావన. నన్ను అలా అలక్ష్యం చేయటం వల్ల నా మనస్సు చివుక్కుమంది. కుర్చీలో నుంచి లేచి అడ్డుపడి ఆపుదామనుకున్నాను. కాని నా పెద్దరికానికి అది తగిన పనికాదు. అందుకే మరోసారి ప్రయత్నిద్దామనుకుని "ఎందుకయ్యా ప్రొద్దునే అంత కోపం, కాస్త నిదానించు" అంటూ బిగ్గరగా అన్నాను.

"మీకు తెలవదు పంతులుగారూ! వీడు తెగ బలిసి కొట్టుకుంటున్నాడు. దేహశుద్ధి జరిగితే కాని దారిలోకి రాడు" నాయర్ మాటల్లోని తెలుగు తనానికి మరో సందర్భంలో అయితే ముచ్చటపడేవాడ్నే. కాని ఇప్పుడు మాత్రం చిర్రెత్తుకొచ్చింది. ఎంత కోపంలో వుంటే మాత్రం చిన్నా పెద్దా తారతమ్యం తెలీకుండా నన్ను అలక్ష్యం చేస్తాడా అని మనస్సు మూలిగింది. ఇంతగా విర్రవీగుతున్న నాయర్ ఒకప్పటి పరిస్థితి నాకు తెలియనిది కాదు.

రోడ్డు ప్రక్క ఒక చిన్న పంచలో టీ కొట్టు పెట్టుకుని రోజు గడిస్తే చాలన్నట్టు బ్రతికే వాడు. ఒంట్లో బాగోనప్పుడు, అప్పులవాళ్ళు వేధిస్తున్నప్పుడు మా యింటికి వచ్చి నా ముందు నేల మీద కూర్చుని ఏడుస్తున్నట్టు తన కష్టాలు ఏకరవు పెట్టేవాడు. అప్పటికీ యిప్పటికీ నేను యిలానే వున్నా, నాయరు మాత్రం ఎంతో ఎదిగిపోయాడు. టీ అంగడి కాస్త హోటలుగా మారింది. కాలి నడకన వెళ్ళేవాడు స్కూటరు మీద తిరుగుతున్నాడు. ఎంగిలి గ్లాసులు కడిగేవాడు యజమాని అయి పెత్తనం చలాయిస్తున్నాడు. ఇవన్నీ నాలో అసూయ కలిగించలేదు. కాని నన్ను యిలా అలక్ష్యం చేస్తూ ఆ కుర్రాణ్ణి అలా కొడుతూండటం నాకు బాధని పించింది.

గతం మర్చిపోతే మనిషి మృగం కంటే హీనమవుతాడు. అప్పట్లో నాయరు ఒక షాపు ముందు వసారాలో టీ దుకాణం పెట్టుకున్నాడు. ఒక రోజు ఆ షాపులో లూటీ జరిగింది. ఆ లూటీలో నాయరుకు సంబంధం వుందన్న అనుమానం కొద్దీ పోలీసులు అతణ్ణి అరెస్టు చేశారు. ఇలాంటి కేసుల్లో తల దూర్చటం ఎందుకని ఎవరూ పట్టించుకోలేదు. కాని ఓ మళయాళీ వచ్చి "నాయరును లాకప్‌లో పెట్టారు. మీరు కలగజేసుకోకపోతే వాడు ప్రాణాలతో మిగలడు" అంటూ చెప్పేప్పటికి నాకు విడుదల చేయించాను. ఆ తర్వాత ఎలానో కేసు కొట్టేయించాను.

ఇన్ని విషయాలు నాయరుకు ఆ క్షణంలో ఎలా గుర్తు చేయగలను? పోనీలే అనుకొని ఎలా ఉపేక్షించగలను? కానీ ఏదో అతీతశక్తి అడ్డుకుంటే బాగుణ్ణు అని మాత్రం నేను ఆశించాను.

సరిగ్గా నేను ఆశించినట్టే జరిగింది. నాయర్ పైకి లేచిన చెయ్యి లేచినట్టే వుండి పోయింది. ఏదో యంత్రం పని చేస్తూ చేస్తూ పవర్ కట్ వల్ల పైకి లేచినది లేచినట్టు ఆగిపోయింది. నాకు ఆశ్చర్యం కలిగింది. ఎవరు ఆ చేతిని బలంగా పైకి ఎత్తి వుంచగలిగారు? ఏ శక్తి నాయర్ని క్రియాశూన్యుణ్ణి చేసింది?

తెలుగు కళాసమితి (న్యూ జెర్సీ) చిన్న కథల పోటీలో

రు. 200 గెలుపొందిన రచన

బలంగా పిల్లవాడి మీద ప్రయోగించాలనే సంకల్పంతో నాయరు చేయి పైకెత్తినప్పుడు అసంకల్పితంగా పిల్లవాడు




కెవ్వున కేక పెట్టాడు. "నాన్నా! నన్ను చంపకు" అంటూ. అదే! ఆ కేక నాయరులో వున్న మనిషిని తట్టి లేపింది. ఆ గావుకేక నాయరులో వున్న పిశాచాన్ని తరిమి కొట్టింది. ఆ ఆర్తనాదమే గుండె గుహలో నిద్రిస్తున్న మమకారానికి రూపం యిచ్చింది.

నాయరు ఈ ఊరు ఎలా వచ్చాడో నాకు తెలుసు. అతనికి చదువు సంధ్యలు లేవు. అతని తండ్రికి యిలాంటివి వుంటాయని, వాటి అవసరం మనిషికి వుంటుందని తెలియదు. మనిషి యంత్రమని, పనిచేస్తే డబ్బు ఉత్పత్తి చేస్తాడని బాగా తెలుసు. అందుకే ఊహ తెలియక ముందే నాయర్ని హోటల్లో పనికి కుదిరించాడు. నాయరు తిండి అక్కడే గడిచి పోయేది. రాత్రి బాగా అలసిపోయి ఇంటికి వస్తూ వస్తూ యజమాని యిచ్చిన రెండు రూపాయలు

సమయం ఐదు గంటలయింది. హుషారుగా విజిల్ వేసుకుంటూ ఆఫీస్ లోనుంచి బయటపడ్డాను. జీతాల రోజు. జేబు బరువుగా వుంది. జీతం పదిహేడు వందల ముప్పయి డ్రాచేసి, జేబులో పెట్టుకొనేప్పటికి . . . . అంతులేనంత ఆశావాదం, అంతకు మించిన ఆత్మవిశ్వాసం వచ్చేశాయి. అయినా ఒక ప్రక్క కొంచెం దిగులుగానే వుంది. సుమతి ఊళ్ళో

# కరెక్ట్ అడ్రస్




వుంటే నాకు కావాల్సిన డబ్బు వుంచుకొని, మిగతాది తన చేతిలో పడేస్తే తన తంటాలు తను పడ్తూ ఇల్లు జరుపుకొచ్చేది. సుమతి నా భార్య. ప్రస్తుతం పుట్టింటికి వెళ్ళింది.

అలవాటుగా కాళ్ళు బస్ స్టాప్ వైపు నడుస్తున్నాయి. అయినా, ఇప్పుడే ఇంటికి వెళ్ళి చేసేదేముంది? ఒక్కణ్నే ఇంట్లో ఏ పుస్తకాలో చదువుకుంటూ కూచోవాలి. నడుస్తూపోతే కాలక్షేపం, కాళ్ళకి పని, డబ్బు మిగులు అన్నీ కలిసి వస్తాయి. గుడ్ ఐడియా. నాలుగు అడుగులు వేశానో లేదో కళ్ళు జిగేల్మన్నాయి. నిగనిగలాడుతూ ఎదురుగా నల్లటి పర్సు. గబుక్కున జేబులో కుక్కాను. గుండెలు దడదడమంటున్నాయి. ఎవ్వెవరన్నా గమనించారేమోనని చుట్టుపక్కల చూశాను. ఎవరి గొడవలో వాళ్ళున్నారు. ఎవ్వరూ నన్ను చూడలేదు. అమ్మయ్య! దీర్ఘంగా ఊపిరి విడిచి అడుగు ముందు కేశాను. ఇంతమంది జనం తిరుగుతున్న ప్రదేశంలో దొరికిందంటే, బహుశా ఇప్పుడే ఆ పర్సు పడిపోయి వుంటుంది. ఆ పర్సు పోగొట్టుకున్న అతను మళ్ళీ వెనక్కి వస్తాడేమో? అతని పర్సు అతనికిచ్చేస్తే? ఒక్క క్షణం ఆలోచన. స్వార్థం ఆలోచనను అణచివేసింది. నాకు దొరికిందంటే ఇక అది నా పర్సు. వాడెవడి కోసమో చూసి, వాడికి ఇది ఇచ్చి, వాడితో భేష్ అనిపించుకోవాలా ఏమిటి? ఇంతలో ఉత్సుకత, అసలు పర్సులో ఏముందో? గబ, గబా పక్క వీధిలోకి నడిచాను. జనం లేనిచోట ఆగి పర్సు బయటకు తీశాను. చేతులు విపరీతంగా వణుకుతున్నాయి. ఎందుకు? పర్సులో ఏముందో అన్న టెన్షన్ కారణంగానా? లేక ఎవరి పర్సునో నేను స్వంతం చేసుకుంటున్నందుకా? అయినా నా కెందుకు భయం? నేనేమన్నా దొంగతనం చేశానా? కాకుంటే, నేను పర్సును దొరికిన చోటనే చూడకుండా, ఈ జనంలేని చోటికి ఎందుకు వచ్చాను? పర్సు తెరవడానికి కూడా ఎందుకు భయపడుతున్నాను? నేను గిల్టీగా ఫీలవుతున్నానా? ఆలోచనలు ఆపేసి పర్సు తెరచి చూశాను. ఐదు వంద రూపాయి నోట్లు, ఒక ఇన్‌లాండ్ కవర్ వున్నాయి. పర్సు రెండో వైపున అడ్రస్ వ్రాసిన కార్డు వుంది. ఐదు వందల రూపాయిలు. అంతవరకు మెదుల్తున్న అపరాధ భావం నాలోంచి జారుకుంది. ఐదు వందలంటే చిన్న మొత్తమా? వీటిని తీసుకుపోయి అతనికిచ్చేస్తే, ఏం వస్తుంది? అతను కృతజ్ఞతలు చెప్తాడు. మహా అయితే ఒక కాఫీ ఇస్తాడు. తర్వాత మామూలే. కథ కంచికి, తను ఇంటికి. అలా కాక పర్సు తన దగ్గర వుంచుకుంటే, ఐదు వందలు తన స్వంతమవుతాయి. తన ఫ్రెండ్స్ అందరూ మందు పార్టీ ఇమ్మని ఎప్పటి నుంచో గోల చేస్తున్నారు. వాళ్ళకి మంచి పార్టీ ఇవ్వచ్చు. లేదంటే సుమతికి, తనకి మంచి బట్టలు కొనుక్కోవచ్చు. అదీ కాకపోతే తామిద్దరూ రెండు రోజులు హాయిగా ఎక్కడన్నా తిరిగి రావచ్చు. సిరి తానంతట తాను వస్తుంటే మోకాలు ఎవరు అడ్డం పెడతారు? ఐదు వందల లాభాన్ని ఎందుకు వదులు

## ఎందు మాంసం - ముగింపు

తెచ్చేవాడు. ఒకరోజు మిత్రుల ప్రోత్సాహంతో నాయుడు రెండవ ఆట సినిమాకు వెళ్ళి మిత్రులతో జల్సా చేశాడు. రెండవ ఆట వదిలిన తర్వాత ఖాళీ చేతులతో యింటి వచ్చిన కొడుకుని చూసి నాయుడు తండ్రి శివమెత్తాడు. నడుముకు వున్న బెల్టు విప్పి వళ్ళు వాతలు తేలేట్టు కొట్టాడు. "నాన్నా నన్ను కొట్టకు, చంపకు" అని ఎంత మొత్తుకున్నా అతని కోపం చల్లారలేదు. కోపం, పగా రెండూ వేరయినప్పటికీ పగ వల్ల కోపం, కోపం వల్ల పగ ఏర్పడడం సహజం. నాయుడు తండ్రి విషయంలో కోపం పగగా మారింది. అందుకే నాయుడు తండ్రికి కొడుకు శత్రువులా కనపడ్డాడు. పగవున్న చోట మమకారానికి స్థానం లేదు. అందుకే ఆ నాటి నుండి తండ్రి కొడుకుల బంధం తెగిపోయింది. ఇంట్లో అందరూ నిద్ర పోతుండగా ఆ రాత్రికి రాత్రే నాయుడు చెక్కా వచ్చేశాడు. ఆ నాటి నుంచి మళ్ళీ ఆ యింటి గడప తొక్కింది లేదు.

"నాన్నా!" అన్న ఆ పిలుపుకు గడ్డ కట్టిన గుండె మళ్ళీ కొట్టుకుంది. గతం జాలు విదిల్చింది. ఒకనాటి తన దైన్యం పసివాని రూపంలో ఎదురుగా నిలబడి రోదించింది. అందుకే నాయుడు శిలా ప్రతిమలా ఎత్తిన చెయ్యి దింపలేక పోయాడు.

కృతజ్ఞత చేయలేని పని ప్రేమభావం చేయగలిగింది. ఇంతకీ నాయుడుకు ఆ పసివాడిపై ఎందుకంత కోపం? ఏముంది? పర్ల గింజలో బియ్యపు గింజ.

నాయుడు నా దగ్గరకు వచ్చి "అయ్యా! తమకు ఏం కావాలి?" అంటూ వినయంగా అడిగాడు.

"నాకు కావల్సింది నువ్వు ఎప్పుడో యిచ్చావు" అన్నాను తృప్తిగా.

నేను చిన్న బుచ్చుకుని అలా అన్నానేమో అనుకుని "అలాకాదు, మీరు ఏదైనా తీసుకోవాలి" అంటూ నాయుడు ప్రాధేయ పూర్వకంగా అడిగాడు. జరిగిన సంఘటనకు పశ్చాత్తాపం పడుతున్న ట్లుంది అతని అభ్యర్థన.

నాకు ఏమి అడగాలో తోచలేదు. చిన్నప్పుడు చదివిన ఓ కథ గుర్తుకు వచ్చి నాలో నేను నవ్వుకుంటూ అన్నాను "ఎండు మాంసం" అని.

షాక్ తగిలినట్టు నాయుడు నా వంక చూశాడు. నేను కుర్చీలోంచి లేచి తాపీగా బయటకు వచ్చాను.

ఆ కథ ఏమిటో నాయుడుకు నేను ఎప్పుడూ చెప్పలేదు. కానీ మీకు చెప్పక పోతే బాగుండదని చెబుతున్నాను. ఒక రోజు ఓ ముసల్ది ఓ అంగటికి వెళ్ళింది. షాహుకారు "ఏం కావాలి?" అని ముసల్దాన్ని అడిగాడు.

"నాకు పట్టె మంచం కావాలి, పల్లకి కావాలి, మంచి గంధం చెక్కలు కావాలి. కానీ అవన్నీ నీ దగ్గర లేవుగా. అందుకే రెండు పైసలకు కాస్త ఎండు మాంసం యివ్వు" అంది.

షాహుకారు ముసల్దానికి ఎండు మాంసం యివ్వలేదు కానీ అది చచ్చేంత వరకు తిండి గింజలు యిచ్చాడు.

అదో! ఆ కథ గుర్తు వచ్చే నాయుర్ని అలా అడిగాను.

కథ మొదటికి వస్తే నాయుడు కోపానికి కారణం ఏమిటని మీరు అడగనూ వచ్చు. నేను చెప్పనూ వచ్చు. కానీ ఏం లాభం? చివరకు నాయుడు ఎండు మాంసం కాదుగా! మమకారం వున్న గుండె ఎండు మాంసం ఎందుకవుతుంది?

(రెండవ ఆట సినిమా చూసి ఆ పసివాడు అప్పుడే పనిలోకి వచ్చాడు. అనిద్ర వల్ల నిలబడే నిద్రపోతున్నాడు.)

●

JOIN TFAS
ENJOY BENEFITS

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**



CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday
[illegible]

BRING YOUR OWN WINE

FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard
VISA
AMERICAN EXPRESS

539-7433

79 Washington Street, Morristown
(Route 24 West)

కోవాలి? అంతే, మళ్ళీ నడక ప్రారంభించాను. అయినా, ఈ పర్సులు ఎవ్వడు కనిపెట్టాడో? నా వరకు నాకు పర్సు పెట్టుకోవడం అలవాటు లేదు. ఇదిగో, ఇదే నా జీవితంలో మొట్టమొదటిసారి. మళ్ళీ ఆగి పై జేబులో వున్న పదిహేడు వందలు తీసి పర్సులో సర్ది, మళ్ళీ నడవడం ప్రారంభించాను. ఇప్పుడు ప్రాణానికి హాయిగా వుంది. విజిల్ వేస్తూ మెయిన్ రోడ్డు మీదకు వచ్చాను. ఇంత మంచిరోజు ఫస్ట్ షోకి మంచి సినిమాకి పోతే ఎలా వుంటుంది! కానీ, ఇంటికి వెళ్ళి స్నానం చేసి బయలుదేరాలి. "ఆటో!" ఆటోని పిల్చాను. కనీసం బేరమయినా ఆడక్కుండా అడ్రస్ చెప్తూ ఎక్కి కూర్చు న్నాను. మరి అయిదు వందలా, మజాకానా? ఆటో రయ్యిన దూసుకుపోయింది. స్టైల్‌గా ఆటో దిగి, జేబులోంచి పది రూపాయిలు తీసి ఇచ్చి లోపలకు నడిచాను. ఇంట్లోకి పోయావో, లేదో హార్ట్ ఓవర్ దిగిపోయాడు అద్దె అంటూ. నేనెప్పుడు వస్తానా అని ఎదురుచూస్తున్నాడేమో? పర్సు కోసం పాంట్ జేబులో చేయి పెట్టాను. లేదు. పర్సు లేదు. పర్సు పోయింది. గుండె ఆగిపోయింది. ఎక్కడ పడిపోయి వుంటుంది? గుండెలోంచి కళ్ళలోకి నీళ్ళు పొంగుకొచ్చాయి. ఈ నెలంతా ఏం చేయాలి? చీకట్లు కమ్ముకువస్తున్నాయి. ఏం చేయాలో తోచడం లేదు. ఇరవై రెండు వందల నష్టం. కాస్త, కూస్త. ఎవరికన్నా దొరికితే తెచ్చిస్తా రేమో? పోనీ నేను బయటకు వెళ్ళి వెదికితే?

బయలుదేరపోతుంటే ఎవరో సార్ అని పిల్చారు. లైట్ వేశాను. ఇందాకటి ఆటో డ్రైవర్. "మీ పర్సు ఆటోలో పడిపోయిందండీ, ఇద్దామని తీసుకొచ్చాను" అతను దేవుడిలా కన్పించాడు. పర్సు గబుక్కున తీసుకుని డబ్బు లెక్క పెట్టాను. ఇరవై రెండు వందలు. అక్షరాలా ఇరవై రెండు వందలు. అమ్మయ్య, జీవకళ వెనక్కి వచ్చేసింది. వెంటనే నేను మామూలు మనిషి నయ్యాను. వాస్తవం గుర్తుకొచ్చింది. ఇంతకు ముందు పర్సు దొరికితే తను చేసిన పని ఏమిటి? కేవలం అయిదు వందలకే కక్కుర్తి పడ్డాడు. మరి ఇతను? ఆఫ్ట్రాల్ ఆటో డ్రైవర్! ఎంత ఉన్నతంగా కన్పిస్తున్నాడు. మనస్సు ఒప్పుకోవడం లేదు. అతన్ని కిందకి దించేయాలి. చాలా మామూలుగా పర్సులోంచి ఓ రెండు వందలు తీసి అతని చేతిలో పెడుతూ "ఇదిగో నీ బహుమతి, ఆఫ్‌కోర్స్ నువ్వు ఇంత ఆశించివుండ వనుకో, నా సంతోషాన్ని ప్రకటించడం కోసం..." అతన్ని ఓ మెట్టు దించడానికి నేను ఓ మెట్టు ఎక్కడానికి చాలా తూచి తూచి మాట్లాడాను. అతను దెబ్బతిన్నట్టు మొహం పెట్టాడు. "నేను మీరేదో బహుమతి ఇస్తారని ఆ డబ్బు వాపసు చేయలేదు. అది మీకు సంబంధించి నది. మీకు చెందాల్సింది. అందుకే తెచ్చిచ్చాను. నాకు డబ్బే కావాలనుకుంటే ఆ మొత్తం నా సొంతమయ్యేది", అతను గిర్రున వెనుతిరిగి వెళ్ళిపోయాడు. నాకేం చెయ్యాలో అర్థం కాలేదు. నా ఓటమిని ఒప్పుకోదల్చు కున్నాను. "ఒక్క క్షణం ఆగు. నీ నిజాయితీ నాకు నచ్చింది. సామాన్యంగా చదువు మనిషిలో సంస్కారాన్ని తీసుకొస్తుంది. అటువంటిది నువ్వు చదువుకో కున్నా..." అతను నా మాటలను మధ్యలోనే ఆపు చేశాడు. "నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాను". నేను నిర్ఘాంతపోయాను. "ఇంత చదువుకుని ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నావా?" అతనేమీ మాట్లాడలేదు. చిన్నగా నవ్వి ఊరుకున్నాడు. నేను కావాలనుకుంటే మా కంపెనీలో అతనికి ఏదో ఒక ఉద్యోగం ఇప్పించగలను. ఒక్క క్షణం ఆలోచించి చెప్పాను "రేపు ఒకసారి మా ఆఫీస్‌కి రా. నీకు ఇంతకన్నా మంచి ఉద్యోగం ఇప్పిస్తాను"

అతను ఆనందంతో తబ్బిబ్బు అవుతాడనుకున్నాను. చాలా మామూలుగా వున్నాడు. "థాంక్యూ సార్! నేను అదే కావాలనుకుంటే రెండు సంవత్సరాల క్రితమే మంచి ఉద్యోగం మా నాన్నగారి సిఫార్సుతో సంపాదించే వాడిని. కానీ నీతినీ, నిజాయితీనీ నా సుఖం కోసం పణంగా పెట్టాలని నేను అనుకోవడం లేదు."

"కాని దాని కారణంగా మీరు జీవితాంతం కష్టాల్నీ, నష్టాల్నీ భరించాల్సి వస్తుందిగా."

చిన్నగా నవ్వి చెప్పాడు "నేనెప్పుడూ నా నీతినీ, నిజాయితీనీ వ్యాపారంలో పెట్టుబడిగా భావించలేదు, నష్టాన్ని గూర్చి ఆలోచించడానికి. నేను నిజాయితీగా వుండడం నిజాయితీ కోసమే. దాని కారణంగా నేను సుఖాన్ని కోల్పోవచ్చునేమో కాని, సంతృప్తిని సంపా దించుకున్నాను. మీ డబ్బు నాకు దొరికింది. దాన్ని నేను ఖర్చు పెడితే, ఈ నెలంతా సుఖంగా జీవించేవాడిని. కానీ దాని కారణంగా నేను సంతృప్తిని పొందగలనా? ప్రతిక్షణం నేరస్థుడిలా ఫీల్ అవుతూ, నేను హాయిగా వున్నానని నా మనస్సుని నేను మభ్యపుచ్చగలనా?" అతని మాటలు నా మనస్సుని సూటిగా తాకాయి. పర్సు తీసి ఈ సారి అడ్రస్ జాగ్రత్తగా చూశాను. బయటకు నడుస్తూ, అతనితో చెప్పాను. "మనం ఈ అడ్రస్‌కి వెళ్ళాలి."

మ్యాజెర్స్ కథల పోటీలో 150 రూపాయిలు బహుమతిగా అందుకున్న కథ

సికిందరాబాద్‌లో మేం నాటిక పోటీలలో ప్రదర్శించదలచుకున్న ఉషోదయం నాటిక తాలూకు ప్రాథమిక పరిశీలన ప్రదర్శన ముగిసేటప్పటికి సుమారుపద కొండు గంటలయింది.

అక్కణ్నుంచీ బయలుదేరి నేను బస చేసిన లాడ్జికి వచ్చాను. పదకొండున్నర అయింది. తాడేపల్లిగూడెం వెళ్ళడానికి 12.45 గంటలకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ వుంది. గబగబా ముఖం కడుక్కుని, బట్టలు సర్దుకుని, లాడ్జి బిల్ సెటిల్ చేసి బయటపడ్డాను.

ఇంకా ట్రైన్‌కు సరిగ్గా అయిదు నిమిషాల టైముంది. ప్రక్కనే వున్న హోటల్‌లో భోం చేసి, స్టేషన్‌కు వచ్చి టికెట్ తీసుకుని ప్లాట్ ఫారంపైకొచ్చి నిలబడ్డాను. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగింది.

రిజర్వేషన్ లేకపోయినా, 'టి.టి.ఇ. వచ్చాక సీటుకి రెండు రూపాయిలు కట్టేయచ్చులే' అని రిజర్వేషన్ బోగీలోనే ఎక్కి కూర్చున్నాను. ఆదరా బాదరగా భోం చేసి పరుగెత్తుకొచ్చానేమో, దాహం విపరీతంగా వేస్తోంది. ప్రక్కన కూర్చున్నాయన్ని, సూట్ కేస్ చూడమని చెప్పి క్రిందకు దిగి మంచినీళ్ళు తాగి, మళ్ళా బోగీలోకి ఎక్కాను. క్రితం రాత్రి రిహార్సల్స్ పేరుతో నిద్రపోనిచ్చాడు కాదు మా నాటికకు దర్శకుడు, నాకు ఆప్తుడు అయిన కిషోర్. నిద్ర ముంచుకొచ్చేస్తుంటే బెర్తులు ఏవైనా ఖాళీగా వున్నాయేమోనని పరికించాను. ఒక బెర్త్ ఖాళీగా కనిపించింది. వెంటనే సూట్ కేస్ పైన పెట్టి, చెప్పులు సీటు క్రిందకు తోసేసి, పైకెక్కి నడుం వాల్చాను. ఓ అయిదు నిమిషాలలో నిద్ర పట్టేసింది. ప్రయాణీకుల మాటలు, ట్రైన్ శబ్దం,



'మాలోనివాడివే' — శ్రీధర శ్రీరామకృష్ణ

వెండర్స్ అరుపులు లీలగా వినిపిస్తున్నా, నా నిద్రకు భంగం కలగ లేదు. ఓ అరగంట తర్వాత 'ఉఠో! ఉఠో' అని ఒక గొంతు గట్టిగా వినబడింది. ప్రక్కకు ఒత్తిగిల్లి చూశాను. మరో బెర్త్ పైన పడుకున్న కుర్రాణ్ణి ఓ పోలీసు లేపుతున్నాడు. 'అరే! ఉతరో భాయ్! ఏ బెర్త్ హమారా హై!' అంటున్న అతనివైపు నిశితంగా చూశాను. అతని షర్ట్ షోల్డర్‌కు 'మ.పో.' అన్న రెండు హిందీ అక్షరాలు కలిగిన బాడ్జీ వుంది. అతను హిందీ మాట్లాడుతున్న తీరుని బట్టి, అతని షోల్డర్‌కు వున్న బేడ్జీని బట్టి అతను 'మహారాష్ట్ర' పోలీసు అని అర్థమయింది. ఆ బెర్త్ మీద నుంచి ఆ కుర్రాడు దిగిపోయాక, అతనితో వున్న మరో పోలీసు బెర్త్ మీదకు ఎక్కి పడుకున్నాడు. ఆ కుర్రాణ్ణి లేపిన పోలీసు మాత్రం సీటుపై కూర్చున్నాడు. అతని ప్రక్క ఇంకో పోలీసు, వాళ్ళిద్దరి ప్రక్కన మరో వ్యక్తి కూర్చుని వున్నాడు. ఆ వ్యక్తి ఒకచేతికి బేడీ తగిలించి వుంది. ఇంకోళ్ళు పట్టుకోడానికి వీలుగా ఆ బేడీకి ఓ లావుపాటి తాడు కట్టబడి వుంది. బేడీ చూడగానే నాలో ఉత్సుకత పెరిగింది. బెర్త్ మీద నుంచి క్రిందకు దిగి సీటు మీద కూర్చు న్నాను. ఆ వ్యక్తి వైపు ఒకసారి దృష్టి సారించాను. ఎప్పుడో పాతకాలం ఫ్యాషనైన ఎక్కువ బెల్ వున్న ఫేంటు, పొడుగు చేతుల గళ్ళ చొక్కా, చిందర వందరగా వున్న జుట్టు, కొద్దిగా పెరిగిన గడ్డంతో బేడీ వున్న చేతిని కిటికీ ఊచకు ఆన్చి, మరో చేత్తో ఓ దిన పత్రికను సన్నగా మడచి పట్టుకుని చదువుతున్నాడు. అతనికి ఎదురుగా వున్న సీట్లో ఓ యువకుడు, ఇద్దరు యువతులు, ఒక చిన్న కుర్రాడు కూర్చుని వున్నారు. వాళ్ళ మాటల్ని బట్టి వాళ్ళురాజమండ్రి వెడుతున్నట్టు గ్రహించాను. ఆ బేడీతో వున్న వ్యక్తిని చూసి ఆ యువతులు గుస గుస లాడుకోవడం మొద లెట్టారు. అంతలో ఆ వ్యక్తి ఎదురు సీట్లో వున్న యువకునితో మాట్లాడడం మొదలెట్టాడు. 'రాజమండ్రిలో సెంట్రల్ జైలు స్టేషన్నుంచి ఎంత దూరం వుంటుంది బాబూ' అడిగాడా వ్యక్తి. 'దూరమే!' బదులిచ్చాడా యువకుడు. అయితే, 'ఏ టాక్సీలోనో వెళ్ళాలన్న మాట' అని స్వగతంలో అనుకుని 'హమే టాక్సీ మే జానా హోగా!' ప్రక్కన కూర్చున్న పోలీసు నుద్దేశించి అన్నాడా వ్యక్తి. వాళ్ళ సంభాషణను బట్టి ఆ వ్యక్తి పేరు 'సూరి' అని గ్రహించాను. సూరి బొంబాయిలో రెండు మర్డర్లు చేసాడట. అతన్ని కొన్నాళ్ళు బొంబే జైలులోనూ మరికొన్నాళ్ళు పూనా జైలులోనూ వుంచి, అతని కోరికపై ఇప్పుడు రాజమండ్రి జైలుకు ట్రాన్స్‌ఫర్ చేస్తు న్నారట. పిల్లలు చిన్న వాళ్ళుగా వున్నప్పుడే వాళ్ళకు దూరమై పోయాననీ, ఇప్పుడు తన చిన్న కొడుకు బి.ఇ. ఎంట్రన్స్ రాస్తున్నాడని, కళ్ళు నెత్తికెక్కి తనీ మర్డర్లు గనక చేసుండక పోతే, పెళ్ళాం, పిల్లలతో హాయిగా కాలం గడు పుతూ వుండే వాడిననీ, ఆ యువకుడితో చెప్పి, సూరి బాధపడడం గమనించాను నేను. ఇప్పటికే తను పదకొండు సంవత్సరాల కాలం జైలు శిక్ష అనుభవించాడనీ, ఇంకా ఎంతకాలం అనుభవిం చాల్సి వుంటుందో తనకు ఇతమిద్దంగా తెలియ దనీ ఆ యువకుడితో చెప్తుండగా విన్నాను. ఈలోపు అటూ, ఇటూ తిరిగే ప్యాసింజర్లూ, ఎదుటి సీట్లో కూర్చున్న యువతులూ అతనిని హేళనగా, అసహ్యంగా, భయంగా చూడడం నా కంట పడింది. కానీ, సూరి అలాంటి చూపులకు ఏనాడో అతీతుడైపోయాడన్నట్టు అతని ముఖ కవళికలే చెబుతున్నాయ్. అతను హిందీ చాలా అనర్గళంగా మాట్లాడుతూ, తనను రాజమండ్రి జైలుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి తనతో వస్తున్న మహారాష్ట్ర పోలీసులతో చాలా సరదాగా మాట్లా డుతున్నాడు.

ఓ నేరస్థుడు ఓ రక్షక భటుడంటే చూపించాల్సిన భయంగానీ, ఓ నేరస్థుడి పట్ల సాధారణంగా పోలీసులు కఠినంగా ప్రవర్తించే వైఖరిగానీ, వాళ్ళల్లో నాకేమాత్రం కనబళ్ళేదు. ఎదురుగా కూర్చున్న యువకునితో తెలుగు లోనూ, తనతో వస్తున్న పోలీసులతో హిందీలోనూ సంభాషిస్తున్నాడు సూరి. ఈ లోపు కాఫీవచ్చింది. పోలీసులు తమతో పాటుగా సూరికి కూడా కాఫీ ఇప్పించారు. కాఫీ తాగిన తర్వాత, వాళ్ళు జరదా వేసుకుని, ఆ జరదా డబ్బాని, సున్నం డబ్బాని సూరికి అందించారు. బేడీ ఉన్న చేతిలోనే కాస్త జరదా వేసుకుని, మరో చేత్తో కాస్త సున్నం తీసి, దాంట్లో వేలుతో బాగా కలిపి, పొట్టులాంటి దాన్ని చేత్తో తడుతూ వేరుచేసి, దాన్ని రెండు వేళ్ళతో తీసుకుని, బుగ్గకో ప్రక్క పెట్టు కున్నాడు సూరి. అతను ఆంధ్రప్రదేశ్ లోని ప్రదేశాల గురించి, పోలీసుల గురించి, రాజకీయాల గురించి, వివిధ విషయాల గురించి, తనతో ఉన్నత పోలీసులతో చెప్తూ, మధ్య మధ్యలో మంచి మంచి జోక్స్ వేసి వాళ్ళను నవ్విస్తున్నాడు. ఇంతలో వేరుశనగ పప్పు పొట్లాలు అమ్మే కుర్రాడు వచ్చాడు. రెండ్రూపాయలిచ్చి ఓ పొట్లం తీసుకుని, తను కాస్త తీసుకుని, ప్రక్కనున్న పోలీసుకి కాస్త ఇచ్చి, మిగిలింది సూరి కిచ్చాడు ఓ పోలీసు. సూరి వాగ్ధాటి కొనసాగుతూనే వుంది. ఇంతలో పైన బెర్త్ పైనున్న పోలీసు కూడా క్రిందకు దిగాడు. బండి —ఖమ్మం దాటాకా మీల్స్ టిక్కెట్లమ్మే కుర్రాడొచ్చాడు. సూరి మీల్స్ టికెట్స్ తీసుకోమనటం, తమ ముగ్గురికీ, సూరికీ కలిపి నాలుగు టికెట్స్ తీసుకుని, ఆ పోలీసు డబ్బు చెల్లించటం జరిగాయ్. సూరి పోలీసులతో కలిసి ప్రయాణించే ఓ మిత్రుడిలా, వాళ్ళకెంతో కావాల్సిన వాడిలా చూసుకో బడుతున్నాడు. ఓ నేరస్థుడ్ని తమ మిత్రుడిలా చూసు కునే వాళ్ళ ఔదార్యానికి నాకు అబ్బురమనిపించింది. 'ఔను మరి! సూరీ వాళ్ళలాంటి మనిషేగా! ఏదో ఆవేశంలో విచక్షణ కోల్పోయి, అతను మర్డర్లు చేసుం డచ్చు. దానికి తగిన శిక్ష అతననుభవించాడు. అనుభవి స్తూనే వున్నాడు. అంత మాత్రానికి అతను మనిషి కాడా! అతన్ని మనిషిలా చూడకూడదా!'' నాలో భావ సంఘర్షణ చెలరేగింది. విజయవాడలో మిగతా వాళ్ళతో పాటు సూరి, పోలీసులు భోజనాలు చేశారు. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ ''ఎలా కూర్చుని తిన్నాడో చూడవే మహారాజులాగా!'' అని ఓ యువతి నెమ్మదిగా అంటుంటే''వాడికి వినిపించేట్టు అనకే బాబూ! నిన్ను కూడా పొడిచేస్తాడు?'' అంటోంది మరో యువతి భయం, భయంగా. ఎక్కి దిగుతున్న ప్రయాణీకులు అందరూ సూరిని ఓ పురుగులా, ఓ జంతువులా వింతగా చూస్తూ బుగ్గలు నొక్కుకుని, కనుబొమ్మలెగ రేసి, గుసగుసలాడుకుని, ప్రక్కకెళ్ళి ఛీప్‌గా వ్యాఖ్యా నించుకుని, రక్షక వ్యవస్థలో భాగమైన పోలీసులపై ఛలో క్తులు విసురుకొని, కాలక్షేపం చేస్తుంటే సూరి అతనితో ఉన్న పోలీసులు మాత్రం వాళ్ళెవరినీ పట్టించుకోకుండా ''మా ప్రపంచమే వేరోయ్!'' అన్నట్టుగా ప్రవర్తిస్తుంటే నాకు చెరబండరాజు రాసిన ఓ మాస్టర్ పీస్ గుర్తు కొచ్చింది..

''మాలోని వాడివే
మా వాడివే నీవు
పొట్ట కూటికి నీవు
పోలీసువైనావు''

నేను దిగాల్సిన తాడేపల్లిగూడెం స్టేషన్ రావటంతో కళ్ళతోనే, సూరికి వీడ్కోలు చెప్పి దిగిపోయాను. ఓసారి వెనుక్కి తిరిగి సూరిని కిటికీలోంచి చూడాలన్న కోరి కను అతికష్టం మీద నిగ్రహించుకున్నాను. వెనక్కి తిరిగి గనక చూసుంటే, ఈ హిపోక్రటిక్ మనుష్యులపై తనకున్న జాలిని కళ్ళల్లో చూపిస్తున్న సూరి చూపులకు తట్టుకోగలనా నేను!

మీ సభ్యత్వం పునహ నమోదు చేయండి. కుసుమ ను పంపించండి

## అమ్మేరా ఆనందపు గోపురం



కనుపించే ఆ దైవం - ఆనందపు గోపురం
కని పెంచిన నీతల్లి 6 దైవసమానం

అమ్మ ఒడిలో ఆనందం - భాషకు బహు దూరం
అమ్మను మించినదేదీ - లేదండి నిజం నిజం

అమ్మలోని ఆనందం - అంతులేని మకరందం
అమ్మప్రేమ అనంతం - అమ్మ మాట సుమగంధం

అమ్మ మనకు సర్వస్వం - లేనినాడు అదె శూన్యం
అమ్మ ఉనికి ఆనందం - అదియేరా మన మాన్యం

అమ్మ ప్రేమ మనకు సిద్ధి - అదియేరా పెన్నిధి
అంతులేని అంబుధి - కన్నతల్లి సన్నిధి

కనుపించే ఆ దైవం - ఆనందపు గోపురం
కనిపెంచిన నీతల్లి - దైవసమానం

- కనకారావు సలాది
విశాఖపట్నం-ఆం.ప్ర

ఆదంతే — ముగ్గింల

ఆయన నా పట్ల అమర్యాదగా మాట్లాడుతున్నా ఏమీ అనిపించలేదుగానీ, పురోహితుడు చేస్తున్నది తప్పు అని తెలిపి అతణ్ణి వెనకేసుకురావడం బాధనిపించింది. అయితే అప్పుడు నాకు పెళ్ళికూతురి తరపు వాళ్ళ నుంచి ఎదురయిన అమర్యాదకు కారణం తెలిసింది.

ప్రక్కనే వున్న బావమరిది అందుకున్నాడు ''పిలి చిన పేటికల్లా ఇలాగే భార్యాబిడ్డలతో దిగి తిని కూర్చో లేక గొడవ చెయ్యడమేనా ఏ పని?''

ఇక తట్టుకోవడం నా వల్ల కాలేదు. ''ఏమిటి పెదనాన్నా మీ వియ్యంకుడూ, ఆయన కొడుకూ మాట్లాడే మాటలు'' అన్నాను, పెళ్లి వేదిక వైపు కాస్త అవతలగా కూర్చున్న మా పెదనాన్నగారితో.

అప్పటికే ఆయన లేచి వచ్చి మమ్మల్ని సమీపించి చెప్పారు ''అదేమిటండీ అలా అంటారు! వాడు మా తమ్ముడి కొడుకు. వాడికి ఫోటోలు తియ్యడం సరదా. అందుకే తియ్యమన్నాం. కాకపోతే వాడు రావడం ఆలస్యమై ఇందాకే రావడంతో మీకు పరిచయం చేసేంత సమయం చిక్కలేదు. వాడు బ్యాంక్ ఆఫీసర్! మీ నోటికొచ్చినట్టు మాట్లాడ్డం బాగోలేదు.''

దెబ్బతిన్నట్టు తల దించుకున్నారు మామగారు. ప్రక్కనే వుండి నోరు తెరుచుకు చూస్తున్న బావమరిది పరుగున వెళ్ళి ఓ కుర్చీ తెచ్చి వేస్తూ, ''అరే మరిందాక ట్నుండి చెప్పరేం బావగారూ. కూర్చోండి'' అంటూ కొత్త మర్యాదలు చేస్తూ ''అక్కయ్యగారు భోజనం చేశారా?'' అడిగాడు.

''ఆ చేశారు'' అన్నాన్నేను.

''ఏది ఏమైనా సమయానికి అడ్డుపడి పురోహితుణ్ణి బాగా దులిపేశారండీ, లేకపోతే వెధవలంటాడా మనంద రినీ'' అన్నాడు పురోహితుణ్ణి ఉరిమురిమి చూస్తూ.

''ఆ సమయంలో నువ్వూ ఇక్కడే వున్నావుగా అడ్డం పడలేకపోయావేం?'' నా ప్రశ్న సూటిగా తగిలింది అతడికి.

అయితే అతడి నుంచి జవాబు మాత్రం రాలేదు. ఎందుచేతనంటారు? ఎందుకేమిటండీ మీకు మాత్రం తెలీదూ? అదంతే!

ప్రమోద్యూతే మాశం ప్రమోదరం కష్టం గాక!



# INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERIES
FRESH VEGETABLES EVERY WEEK

AND

TELUGU, TAMIL, HINDI & MALAYALAM
VIDEO MOVIES

**Open Seven Days a Week**

Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun: 9.30 AM to 2.30 PM

**Green Hill Shopping Center**
**C/O Card & Gift Shop**
**160 Parsippany Road**
**Parsippany, NJ 07054**
**(201) 887-4777**

# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


TELUGU FINE ARTS SOCIETY

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___ (New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

CHILDREN/: DATE OF BIRTH ______________ ______________

______________ ______________

______________ ______________

ADDRESS: ______________ No. ______________ Street

______________ City ______________ State/Zip Code

PHONE: ______________ Home ______________ Office

OCCUPATION: ______________ Member's ______________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________ DATE:__________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:

Name:______________________________

Address:____________________________

City/State/Zip Code__________ __________

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it convert it and leave it at SAM & RAJ for you to pick up.


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS

$35 — 1/2 Hour (min. 3 Hrs.)

***SPECIAL OFFER***

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY



## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS

103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006

NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M. SUN. 12 - 5 P.M

(201) 227-3564



## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

[illegible] OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901
(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816
(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE



## KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

TANA
Our Youth Is Our Heritage

# Telugu Association of North America, Inc.

A NON PROFIT ORGANIZATION OF TELUGU ASSOCIATIONS ESTABLISHED: 1978
P.O. BOX 1827, Troy, Michigan, 48098 USA

## *THE FIRST MISS TELUGU AMERICA & MISTER TELUGU AMERICA PAGEANT*

Applications are invited from the eligible candidates for the First Miss Telugu America and Mister Telugu America Contest to be held during the Third TANA Youth Conference, Summer 1990, St. Louis, MO. The purpose of the Pageant-Contest is to recognize the all-around merit and talents of Telugu Youth of North America and to establish them as Model Telugu Youth for others to emulate and follow and also to inculcate Telugu Culture and Awareness among them.

**Rules & Regulations:**

**Eligibility:**

a. Contest is open to all never-married (and winners should remain so till the next contest) youth between 17 and 21 years on May 31, 1990.

b. Should have stayed for 10 years in USA & CANADA and continuously for one year (except for absences totalling 120 days) prior to May 31, 1990.

c. At least one of the ancestors should be of Telugu origin.

d. Should have at least a "B-" average for two years prior to May 31, 1990.

**Judging:**

**By Nine Judges in the following categories:**

1. Academic, Extra Curricular (School), Community & Social Activities, Telugu Speaking Skills only.
2. Indian and Western Dresses
3. Talent - Indian Fine Arts-Dance, Music, Instruments, Speaking, Acting etc.
4. Talent - American or Middle Eastern Fine Arts (No belly dancing).
5. IQ and Poise: Extemporary answers to questions. Poise & Social Behaviour.

PLEASE NOTE THIS CHANGE.
Sorry for the confusion.
KR

**How to Apply:** By sending $5.00 (will be deducted from the registration fee of $25.00 for the contest) and a request for application.

**Dates:**
Request for application: April 15, 1990.
Final Entry: May 31, 1990.
Contest: Summer 1990.

**Where to Apply:** Dr. Kidambi Raghunath, Chairperson, MTA Pageant, 1 Woodlake Drive, Piscataway, NJ 08854.

**For Information:** Dr. Raghunath (201) 463-0876, Dr. P.S. Rao Co-Chair, (914) 624-8393, Ms. Rupa Chary (419) 382-0566, Mr. Raja Karanam (215) 887-5363, Ms. Aruna Patibandla (619) 324-6350, Mr. Srinivas Polavarapu (201) 808-3323, Ms. Sai Rani (617) 862-4587, Ms. Srilata Rao (201) 755-7512, Mr. Krishna Vemuri (201) 249-8468, Dr. S.N. Nallamothu (313) 851-7037.

ANSWERS TO THIS MONTH'S QUESTIONS

1. Both ocean and sea are used for massive bodies of salt water with a large depth; although they are used interchangably, usually the huge ones are called oceans, while the relatively smaller ones are called as sea. Seas are part of oceans only. (For example : Arabian sea is a part of Indian Ocean). A sea extending into land (and naturally is shallower) is called gulf, and smaller ones are called bays. Lakes and ponds are used for fresh water "inside-land" bodies of water-the term lake is used for bigger bodies and ponds for smaller ones.
2. Oceanography is the study of the oceans of the world. It is one of the youngest sciences. There are 5 oceans : the Atlantic, Pacific, Indian Arctic and Antarctic. These are all connected to each other.
3. Oceanography is divided into 4 main branches. Physical oceanography is the study of temparature, currents, tides and ice formation etc. Geological oceanography is the study of coastlines, islands and floor of the oceans. Chemical oceanography deals with chemicals in the seas Biological oceanography is the study of plants and animals that live in the oceans. It is also called marine biology.
4. Yes ! (even without help of man-made Suez canal and Panama canals).
5. The longest possible great circle voyage is one of 19,860 miles from a point 150 miles west of Karachi, Pakistan to a point 200 miles north of Uka Kamchatka, USSR via Mozambique channel, Drake Passage and Bering Sea. The greatest circumferance of earth, at the Eqator, is 24,900 miles, but the African continent blocks this at the Eqator.
6. Largest Ocean is Pacific, representing 45.8% of all world's oceans. It is 63,800,000 sq mi in area. As for 'smallest ocean' - well, this is a tricky question. Smaller ones are called seas. Amongst the five oceans, technically Indian Ocean is the smallest, but no authoritative book has ever quoted as the 'smallest ocean'.
7. South China Sea is considered as the largest sea with 1,148,500 sq mi
8. The average depth of Pacific Ocean is 14,000', but echo sounders have shown the deepest to be 6.85 miles or 36,198'. A pound of steel ball will take about 63 mts to reach bottom at this point. Marianas Trench
9. The world's most remotest point from land is a spot in the South Pacific approximately 48°30's, 125°30W, about 1600 mi from nearest points of land, namely Pitcairn Is, Ducie Is and Cape Dart, Antarctica
10. The largest/ biggest gulf is Gulf of Mexico, stretching some 580,000 sq mi and 3,100 coastline. The largest bay is Hudson Bay in northern Canada with area of 317,500 sq mi and coastline of 7,623 miles
11. Currents are strong movements of water in one direction. Currents are caused by many things : Winds push water into currents, Temparature and salt contents, rotation of earth etc all control the currents.
12. Currents are inportant to plants and animals of the ocean. The movement of water brings food and nutrients, helps in migration etc. The currents also affect the climate of the land. Helps in sailing too.
13. The strongest currents occur at Nakwakto Rapids, Slingsby Channel, British Columbia, Canada, at about 18.4 mph.
13. Tides are periodical rise and fall of ocean due to attraction of sun and moon. Barometrics and winds can superimpose an added 'surge effect
14. The greatest tides occur in Bay of Fundy, between Maine and Nova Scotia, where it can go upto 50 feet between high and low tides.
15. As above.
16. Currents of seas effect the climate of the land and thus participate in human life. In olden days, it helped to discover new lands.
17. Waves are temporary movements of water for short distances. They are caused by winds, objects like ships passing thro' water and by movements under water, including earthquakes.
18. Tsunamis is a tidal wave caused by earthquake.
19. Ocean bed is like land with mountains, valleys, but not many plants.
20. It is between Somoa and New Zealand. 28,500' tall but 1200' abovesea

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam Srikonda, CTC**
**&**
**Shanthi Srikonda**

AMERICAN EXPRESS Travel Agency Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**